చైతన్యరథం

# Happy Birthday
# AMMA




ఆపదలో ఉన్నామని
తెలిస్తే చాలు
అడగకుండానే
చేయందిస్తావు...
అమ్మా అని
పిలిస్తే చాలు
అభిమానం
కురిపిస్తావు...
కష్టాల కడలిలో
ఉన్నప్పుడు మమ్మల్ని
కంటికి రెప్పలా
కాపాడతావు...
నిండు నూరేళ్ళు మీరు
ఆయురారోగ్యాలతో
ఆనందంగా
ఉండాలని కోరుతూ...

## తెలుగుదేశం కుటుంబం



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





3

# నేడు సుఖీభవ

- అన్నదాతల ఖాతాల్లోకి నిధుల జమ
- పీఎం కిసాన్ కలిపి జమ చేయనున్న ప్రభుత్వం
- తొలి విడతగా రూ.3,125 కోట్ల పంపిణీ
- 46.85 లక్షల రైతు కుటుంబాలకు చేకూరనున్న లబ్ధి
- లింగంగుంట్ల నుంచి నేడు సీఎం నిధుల విడుదల

## పెట్టుబడుల వేటలో లోకేష్

వన్‌డేలో 17 హై-పవర్డ్ భేటీలు




7

ఎక్కడికి వెళ్లినా, ఏ వేదికపై మాట్లాడినా ఏపీని పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మంత్రి లోకేష్ కార్యాచరణ కొనసాగుతోంది. అందులో భాగంగానే శుక్రవారం కోల్‌కతాలో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్లీనరీకి హాజరైన లోకేష్.. కార్యక్రమం అనంతరం ఐదు గంటల సమయంలో 17మంది పారిశ్రామికవేత్తలతో సమావేశాలు నిర్వహించి.. పెట్టుబడులతో ఏపీకి రావాలంటూ ఆహ్వానించారు.

# ఫైనాన్షియల్ ఫ్రాడ్స్‌కు చెక్

- జీరో డిజిటల్ ఫైనాన్షియల్ ఫ్రాడ్స్ దిశగా చర్యలు
- ఆర్థిక నేరాల అడ్డుకట్టకు బ్యాంకుల ప్రత్యేక ఎస్వోపీ
- రుణాల మంజూరులో ఎంఎస్ఎంఈలకు ప్రాధాన్యత
- విద్యా రుణాలకు అదనంగా 4శాతం వడ్డీ రాయితీ
- 235వ ఎస్ఎల్‌బీసీలో సీఎం చంద్రబాబు
- 2026-27 వార్షిక రుణ ప్రణాళిక విడుదల

2







## అమరావతిలో డిజిటల్ మౌలిక సదుపాయాలు

- రాజధానిలో వేగంగా బ్యాంక్ స్ట్రీట్ నిర్మాణ పనులు
- సీఆర్డీఏ అధార్టీ సమావేశంలో సీఎం చంద్రబాబు

3



సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని యోగా గురువు బాబా రామ్‌దేవ్, పతంజలి అధినేత ఆచార్య బాలకృష్ణన్ మర్యాదపూర్వకంగా కలిసిన దృశ్యం.



విజయవాడలోని కృష్ణలంకకు చెందిన గాది సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి శుక్రవారం సీఎం చంద్రబాబును కలిసి, కుమారుడి అదృశ్యంపై విచారణ జరిపించాలని కోరుతున్న దృశ్యం

## 'అంగన్వాడీ'లకు ఇండక్షన్ స్టవ్‌లు

- వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణంపై దృష్టి
- స్వచ్ఛాంధ్ర పనుల్లో జాప్యం వద్దు
- స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రపై సమీక్షలో సీఎం చంద్రబాబు

4



6

కోల్‌కతా పర్యటనలో భాగంగా విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ కాళీమాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తోన్న దృశ్యం



ఏపీ అటవీ, పర్యావరణ శాఖల పరిశోధన, శిక్షణ పర్యవేక్షణ భవనం అరణ్యారామానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. మంగళగిరిలోని ఎయిమ్స్ సమీపంలో బ్రహ్మానందపురం వద్ద సుమారు రూ. 24 కోట్ల అంచనా వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు.

10

# బలమైన రాష్ట్రాలతోనే బలమైన దేశం

- స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ ఏపీ ప్రత్యేకతలు
- దేశ మేధో, సాంస్కృతిక, ఆర్థిక కేంద్రంగా కోల్‌కతా
- బలమైన బెంగాల్ అంటే బలమైన భారతదేశం
- సంస్కరణల అమలులో ఏపీ ముందంజలో ఉంది
- ఏపీ అభివృద్ధి ప్రయాణంలో పెట్టుబడిదారులు భాగస్వాములవ్వాలి
- కోల్‌కతాలో నిర్వహించిన ఐసీసీ ప్లీనరీలో మంత్రి లోకేష్ పిలుపు

5






బలమైన రాష్ట్రాలే బలమైన దేశాన్ని నిర్మిస్తాయి. మనమంతా కలిసి పనిచేసి.. భారతదేశాన్ని మరింత గర్వపడే స్థాయికి తీసుకెళ్లాలని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. కోల్‌కతాలో శుక్రవారం నిర్వహించిన ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్లీనరీకి హాజరైన మంత్రి లోకేష్.. స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ ఏపీ ప్రత్యేకతలుగా వివరించారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో పెట్టుబడిదారులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 'ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు' అనే అంశంపై జరిగిన ప్లీనరీ సెషన్‌లో "ప్రముఖ పారిశ్రామికవేత్తలు, మేధావులు, సంపద సృష్టికర్తలు, దేశ నిర్మాణకర్తల సమక్షంలో ఉండడం గౌరవంగా ఉందని అంటూనే.. తరతరాలుగా మీరు అద్భుతమైన వ్యాపారాలను నిర్మించారు. ఒక బ్రాండ్‌ను నిర్మించడం ఎంత కష్టమో నాకు తెలుసు. పెద్ద ప్రాజెక్టులను విజయవంతంగా నిలబెట్టడం ఎంత సవాలుతో కూడుకున్నదో కూడా తెలుసు.
అందుకే మేం మీకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నాం. మీ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములవ్వాలని, కలిసి చరిత్ర సృష్టించాలని కోరుకుంటున్నాం" అంటూ పిలుపునిచ్చారు.

# జీరో డిజిటల్ ఫైనాన్షియల్ ఫ్రాడ్స్ దిశగా చర్యలు

- ఆర్థిక నేరాల అడ్డుకట్టకు బ్యాంకుల ప్రత్యేక ఎస్వోపీ
- రుణాల మంజూరులో ఎంఎస్ఎంఈ రంగానికి ప్రాధాన్యత
- విద్యా రుణాలకు అదనంగా 4శాతం వడ్డీ రాయితీకి నిర్ణయం
- 235వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో సీఎం చంద్రబాబు
- 2026-27 ఏపీ వార్షిక రుణ ప్రణాళిక విడుదల చేసిన ముఖ్యమంత్రి




అమరావతి (చైతన్య రథం): డిజిటల్ ఆర్థిక నేరాల నియంత్రణ దిశగా బ్యాంకులు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్యాంకర్లకు దిశానిర్దేశం చేశారు. డిజిటల్ అరెస్టులు, ఇతర సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక ఎస్వోపీని రూపొందించాలని సూచించారు. సచివాలయంలో 235 రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వివిధ రంగాలకు రూ.8.10 లక్షల కోట్ల మేర రుణాలను మంజూరు చేయాలని నిర్ణయించారు. వ్యవసాయం సహా ప్రాధాన్యతా రంగాలకు రూ.5.4 లక్షల కోట్లు, ఇతర రంగాలకు రూ.2.70 లక్షల కోట్లను ఇవ్వాలని ప్రణాళిక చేశారు. ప్రత్యేకించి వ్యవసాయ రంగానికి రూ.3.60 లక్షల కోట్లు, పంట రుణాల కింద రూ.2 లక్షల కోట్లు ఇవ్వాలని బ్యాంకులు నిర్ణయించాయి. వ్యవసాయ యాంత్రీకరణ రూ.10,693 కోట్ల మేర ఆర్థిక సహకారం అందించాలని రుణ ప్రణాళికలో పేర్కొన్నాయి. ఎంఎస్ఎంఈ రంగానికి రూ.1.55 లక్షల కోట్లు, మైక్రో ఎంటర్ ప్రైజెస్ కోసం రూ.70 వేల కోట్లు, గృహనిర్మాణానికి రూ.11,500 కోట్లు, విద్యా రుణాలకు రూ.2,500 కోట్లు కేటాయిస్తున్నట్టు రుణ ప్రణాళికలో వెల్లడించాయి. 2026-27 వార్షిక రుణ ప్రణాళికపై బ్యాంకర్లతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..

"ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఈ రంగానికి బ్యాంకులు విరివిగా రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించాలి. కేంద్రం కూడా ఆటోపైలట్ మోడ్‌లో రుణాలు ఇవ్వాలని చెబుతోంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లు, ఆవిష్కరణలు వస్తున్నాయి. అర్హులైన వారికి రుణాలు ఇవ్వటంలో బ్యాంకులు ముందుకు రావాలి. దేశానికి ప్రత్యేక యూనికార్న్ సంస్థలు అవసరం అవుతాయి. వయబిలిటీ- సస్టెయినబిలిటీ అనేది వ్యాపార సంస్థలకు అత్యంత కీలకం. బ్యాంకులకు పూర్తి సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రుణ వితరణ, ఎన్పీఏలపై బ్యాంకర్లు- అధికారులతో ఓ కమిటీ ఏర్పాటు చేయాలి. కేంద్ర ప్రాయోజిత పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటాం. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా పెద్దఎత్తున వ్యాపార వేత్తలను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆక్వా రంగానికి కూడా బ్యాంకులు ప్రోత్సాహకం ఇవ్వాలి. వీటి ద్వారా సంపద సృష్టించేందుకు అస్కారం ఉంటుంది. సబ్సీడీపై 200 మెకనైజ్డ్ బోట్ల కొనుగోలుకు సంబంధించి కూడా బ్యాంకులకు ప్రతిపాదనలు ఇచ్చాం. డిజిటల్ ఆర్థిక నేరాల్లో బాధితులు సొమ్ము కోల్పోకుండా బ్యాంకులు తక్షణం స్పందించాలి. నేరస్తులను పట్టుకోవటం ఆలస్యం అవుతోంది. బ్యాంకులు సెంట్రల్ ట్రాన్సాక్షన్ మోనిటరింగ్ సెల్స్‌ను ఏర్పాటు చేసి ఫైనాన్షియల్ ఫ్రాడ్స్‌ను నియంత్రించాలి. డిజిటల్ అరెస్టు పేరిట చదువుకున్నవారు కూడా పెద్ద మొత్తంలో నగదు కోల్పోతున్నారు. ఏపీలో గడచిన మూడు నెలల్లో పెద్ద ఎత్తున ప్రజలు ఈ డిజిటల్ ఫ్రాడ్‌లో నగదు కోల్పోయారు. ఈ నేరాలను విశ్లేషించి తగిన ఎస్వోపీని చేపట్టాలి. ఈ నేరాలపై ప్రజలను చైతన్య పరిచేలా పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టాలి" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## విద్యా రుణాల వడ్డీపై 4 శాతం అదనంగా రాయితీ

"విద్య రుణాలపై వడ్డీలో 4 శాతం రాయితీ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పీఎం విద్యానిధి స్కీమ్‌కు అనుబంధంగా కార్యక్రమం చేపట్టాలని ఆలోచన చేస్తున్నాం. దేశ, విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులకు వెసులుబాటు కల్పించేలా ఈ నిర్ణయం తీసుకున్నాం. పునరుత్పాదక ఇంధనానికి కూడా రుణ మంజూరీ బాగా పెంచాల్సిన అవసరం ఉంది. పీఎం సూర్యఘర్ కింద 10 లక్షల కుటుంబాలకు పథకాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పీఎం విశ్వకర్మలాంటి కేంద్ర పథకాలకు బ్యాంకులు పూర్తిగా సహకారాన్ని అందించాలి. బ్యాంకర్లు- ప్రభుత్వ విభాగాల మధ్య మెరుగైన సమన్వయం ఉండాలి. ప్రైవేటు బ్యాంకులు కూడా స్టాండప్ ఇండియాలాంటి పథకాలను అమలు చేసేలా లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయాలి. బ్యాంకులు సామాజిక బాధ్యతగా లబ్దిదారులను ఆదుకోవాల్సిందే. డైరీ, ఆక్వాకల్చర్, కోల్డ్ చైన్‌లాంటి వివిధ రంగాలు వృద్ధి చెందేలా రాష్ట్ర స్థూల ఉత్పత్తి సాధనలో బ్యాంకర్లు సహకారం అందించాలి. జిల్లా కలెక్టర్లు కూడా స్థానిక అవకాశాలను లబ్దిదారులు అందిపుచ్చుకునేలా బ్యాంకర్లతో మాట్లాడాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీలాంటి వెనుకబడిన వర్గాల లబ్దిదారులకు పూర్తి ఆర్థిక చేయూత ఇవ్వాలి. బ్యాంకులకు లాభాపేక్ష మాత్రమే కాదు సామాజిక బాధ్యత, సమాజం పట్ల కమిట్‌మెంట్ ఉండాలి. హౌసింగ్ లబ్దిదారులకు కూడా రుణాలు మంజూరులో జాప్యం చేయవద్దు" అని సీఎం స్పష్టం చేశారు.

## అమరావతి బ్యాంక్ స్ట్రీట్‌లో ఐకానిక్ బ్యాంకు భవనాలు

"అమరావతి రాజధానిలో భూములు తీసుకున్న బ్యాంకులు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న బ్యాంక్స్ స్ట్రీట్‌లో త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలి. ప్రతీ బ్యాంకూ తమకు ఓ ఐకానిక్ భవనం ఉండేలా చూసుకోవాలి. రిజర్వు బ్యాంక్ కూడా ఏపీలో తమ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాలి. ఎంఎస్ఎంఈలకు రుణ సహకారం అందిస్తే పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. మహిళలు, యువతకు డైరీ, ఆక్వా రంగాల్లో సంపదకు ఆస్కారం ఉంటుంది. ఈ ఏడాది 15శాతం వృద్ధిరేటు సాధించేలా ప్రయత్నాలు చేస్తున్నాం. దానికి అనుగుణంగా ఆయా రంగాలకు బ్యాంకులు ఆర్థిక ఊతం ఇవ్వాలి" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమావేశంలో యూనియన్ బ్యాంకు సీఎండీ, సీఈఓ ఆశీష్ పాండేతో కలిసి 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఏపీ వార్షిక రుణ ప్రణాళికలను ముఖ్యమంత్రి విడుదల చేశారు. ఈ సమావేశానికి సీఎస్ సాయిప్రసాద్, కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ డైరెక్టర్ నీలమ్ అగ్రవాల్, ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ ఏఓ బషీర్, నాబార్డు జీఎం కేవీఎస్ ప్రసాద్, నేషనల్ ఎస్టీ కమిషన్ సునీల్ కుమార్ బాబుతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.



# సీఎం చంద్రబాబును కలిసిన సాయికృష్ణ కుటుంబ సభ్యులు

అమరావతి (చైతన్య రథం): విజయవాడలోని కృష్ణలంకకు చెందిన గాదె సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి, కుటుంబసభ్యులు సీఎం చంద్రబాబును కలిశారు. తన కుమారుడి అదృశ్యంపై విచారణ జరిపి న్యాయం చేయాలని విజయలక్ష్మి కోరారు. ఈ సందర్భంగా ఆమెకు సీఎం ధైర్యం చెప్పారు. ఈ ఘటనపై నిష్పక్షపాతంగా ఉన్నతస్థాయి దర్యాప్తు చేయిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే సీఐని సస్పెండ్ చేసి దర్యాప్తును వేగవంతం చేశామన్నారు. సమగ్ర విచారణ జరిపి నిందితులకు శిక్ష పడేలా చేస్తామని చెప్పారు. తప్పుచేసింది ఎంతటివారైనా ఉపేక్షించబోమన్నారు. కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. న్యాయం చేస్తామని సీఎం హామీ ఇవ్వడంపై విజయలక్ష్మి సంతృప్తి వ్యక్తం చేశారు.



## నమ్మకం వచ్చింది: సాయికృష్ణ మేనమామ

తమకు జరిగిన అన్యాయాన్ని సీఎం చంద్రబాబుకు చెప్పామని సాయికృష్ణ మేనమామ ముళ్లపూడి నవరంగ్ తెలిపారు. కుటుంబసభ్యులతో సీఎంను కలిసిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. "సాయికృష్ణ తల్లి బాధను సీఎం చంద్రబాబు అర్థం చేసుకున్నారు. బాధ్యులైన అధికారులను శిక్షిస్తామని ఆయన చెప్పారు. మాలాంటి సామాన్యులకు న్యాయం జరగదని భావించాం. కానీ.. చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్ చొరవతో న్యాయం జరుగుతుందనే నమ్మకం వచ్చింది. రాజకీయంగా మాకు ఎవరిపైనా ద్వేషం లేదు. న్యాయం చేయాలని మాత్రమే సీఎంను కోరాం. ఇలాంటి అన్యాయం మరో మనిషికి జరగకూడదు" అని నవరంగ్ అన్నారు.

# అన్నదాతల ఖాతాల్లోకి 'సుఖీభవ'

- 2026-27 ఆర్థిక సంవత్సరంలో తొలివిడత నిధులు జమ చేయనున్న ప్రభుత్వం
- అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ ద్వారా తొలి విడతగా రూ.3,125 కోట్ల పంపిణీ
- 46.85 లక్షల రైతు కుటుంబాలకు చేకూరనున్న లబ్ధి
- చిలకలూరిపేట నియోజకవర్గం లింగంగుంట్ల నుంచి నేడు సీఎం నిధుల విడుదల





అమరావతి (చైతన్య రథం): అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద 2026-27 సంవత్సరానికి సంబంధించిన తొలివిడత సాయాన్ని ప్రభుత్వం శనివారం విడుదల చేయనుంది. రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. పల్నాడుజిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామంనుంచి సీఎం చంద్రబాబునాయుడు అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. వీరిలో 45,69,817మంది భూయజమాని రైతులు కాగా, 1,16,021 మంది అటవీ హక్కుల చట్టం కింద సాగుచేస్తోన్న ఆర్వోఎఫ్ఆర్ రైతు కుటుంబాలున్నాయి. రూ.3,125.47 కోట్లను నేడు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2,342.92 కోట్లు కాగా... కేంద్ర ప్రభుత్వ వాటా రూ.782.55 కోట్లుగా ఉంది. గతేడాది ఈ పథకానికి రూ.8,985.41 కోట్లు ప్రభుత్వం పంపిణీ చేసింది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.6,560.18 కోట్లు కాగా, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.2425.23కోట్లు. సూపర్ సిక్స్‌హామీల్లో భాగంగా అమలవుతోన్న ఈపథకంతో అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తోంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద రూ.6 వేలు సమకూరుస్తోంది.ంఈ మొత్తాన్ని మూడు విడతల్లో రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జమ చేస్తున్నారు. ఈ ఏడాది తొలి విడతలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, పీఎం కిసాన్ కింద కేంద్రం రూ.2 వేలు కలిపి ఒక్కో రైతు ఖాతాలో రూ.7వేలు జమ చేయనున్నాయి.

### సీఎం చంద్రబాబు పర్యటన ఇలా...

అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో పర్యటించనున్నారు. శనివారం ఉదయం 11.55 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12.15 గంటలకు చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 12.30 గంటలకు లింగంగుంట్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి సౌకర్యాలను పరిశీలిస్తారు. అనంతరం 12.50 గంటల నుంచి 1.20 గంటల వరకు రైతులతో ముఖాముఖి అవుతారు. 2.15గంటల నుంచి 3.45 గంటల వరకు పార్టీ కార్యకర్తలతో సమావేశమవుతారు. సాయంత్రం 3.50 గంటలకు ప్రజావేదిక సభలో ప్రసంగిస్తారు. సాయంత్రం 6 గంటలకు లింగంగుంట్ల నుంచి బయలుదేరి రాత్రి 6.20 గంటలకు క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు.





సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని యోగా గురువు బాబా రామ్‌దేవ్, పతంజలి అధినేత ఆచార్య బాలకృష్ణన్ మర్యాదపూర్వకంగా కలిశారు. యోగా డేలో పాల్గొనేందుకు రాష్ట్రానికి వచ్చిన బాబా రామ్‌దేవ్, బాలకృష్ణన్ సీఎం ఆహ్వానం మేరకు నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా వారితో యోగా డే కార్యక్రమం నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు.



# అమరావతిలో డిజిటల్ మౌలిక సదుపాయాలు



- రాజధానిలో వేగంగా బ్యాంక్ స్ట్రీట్ నిర్మాణ పనులు
- సీఆర్డీఏ అథార్టీ సమావేశంలో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): అమరావతి రాజధానిలో బ్యాంక్ స్ట్రీట్ నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలని సీఎం చంద్రబాబు నాయుడు సీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన అనుమతుల విషయంలో జాప్యం చేయవద్దని స్పష్టం చేశారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. రాజధాని ప్రాంతంలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో వివిధ బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణాల అంశంపై చర్చించారు. బ్యాంకు కార్యాలయాల నిర్మాణాలకు సీఆర్డీఏ వైపు నుంచి పూర్తి సహకారాన్ని అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. బ్యాంక్ స్ట్రీట్‌లో కార్యాలయాలు ఏర్పాటుకు ముందుకొచ్చిన 13 బ్యాంకుల్లో 11 సంస్థలు తమ కార్యాలయాల నిర్మాణ బాధ్యతలను సీపీడబ్ల్యూడీకు అప్పగించారని అధికారులు సీఎంకు వివరించారు. పూర్తి సమన్వయంతో త్వరితగతిన ఈ నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూడాలని సీఆర్డీఏ అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాజధానిలో డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఫోన్, కేబుల్, ఇంటర్నెట్ కనెక్టివిటీలకు సంబంధించి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రాజధాని అమరావతి నగరంలో పీపీపీ విధానంలో డిజిటల్ మౌలిక వసతులను ఏర్పాటు చేసేలా చూడాలని ఆదేశించారు. అమరావతిని నివాసయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా.. నివాస వ్యయం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. పైప్డ్ గ్యాస్ కనెక్షన్‌తోపాటు, ఇండక్షన్ స్టవ్‌ల వినియోగాన్ని ప్రోత్సహించాలని, డిస్ట్రిక్ట్ కూలింగ్ వంటి వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం చెప్పారు. రాజధాని ప్రాంతంలో సుందరీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. ప్రకాశం బ్యారేజీకి ఎగువన వైకుంఠపురం వరకు ఏడాది పొడవునా నీళ్లుండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పర్యాటక అభివృద్ధికి జల క్రీడలు, స్విమ్మింగ్ తదితర కార్యకలాపాలకు పెద్దఎత్తున అవకాశం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. అథారిటీ సమావేశంలో కృష్ణా కరకట్ట నిర్మాణ పనులు, ఉండవల్లి గ్రామంలో ఎల్పీఎస్ లే అవుట్ల అభివృద్ధి, పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, జ్యూడిషియల్ అకాడెమీ నిర్మాణం, పౌల్ట్రీ ఫారంల స్ట్రక్చర్లకు చెల్లించాల్సిన పరిహారంవంటి అంశాలపై చర్చించారు. సమావేశంలో మంత్రి నారాయణ వర్చువల్‌గా పాల్గొన్నారు. సమావేశంలో మున్సిపల్, సీఆర్డీఏకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు

- వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణంపై దృష్టి
- స్వచ్ఛాంధ్ర పనుల్లో జాప్యం వద్దు
- స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రపై సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): కాలుష్యం తగ్గించడం.. స్వచ్ఛతను పెంచడం... వ్యర్థాలను సద్వినియోగం చేసుకుని సర్కులర్ ఎకానమీ దిశగా అడుగులు వేయడమనే అంశాలు నిరంతర ప్రక్రియగా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో భాగంగా చేపట్టే వివిధ కార్యక్రమాలు.. పనులను సీఎం సమీక్షించారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాలుష్యాన్ని తగ్గించేందుకు.. స్వచ్ఛత పాటించేందుకు పెద్ద పీట వేశాం. ప్రతీ నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన పెంచుతున్నాం. నెట్ జీరో, సర్కులర్ ఎకానమీ వంటి అంశాలపై దృష్టి సారించాం. దీంట్లో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, హాస్టళ్లు, స్కూళ్లు, అంగన్‌వాడీ వంటి కేంద్రాల్లో ఈ అంశాలకు పెద్ద పీట వేస్తున్నా"మని సీఎం చెప్పారు. కాలుష్యం తగ్గించడంతోపాటు.. ఖర్చులను కూడా తగ్గించుకునేలా అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇండక్షన్ స్టవ్‌లు ఇస్తున్నామని... ఇప్పటికే మొదటి దశలో పట్టణ ప్రాంతాల్లో 11,400 ఇండక్షన్ స్టవ్‌లను పంపిణీ చేశామని సీఎం చెప్పారు. ఈ నెలాఖరులోగా మిగిలిన 44,346 అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఇండక్షన్ స్టవ్‌లవల్ల నెలకు రూ.247 మేర ఆదా అవుతోందని సీఎం చెప్పారు. వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణం విషయంలో త్వరితగతిన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్వహణలో ఉన్న విశాఖ, గుంటూరు ప్లాంట్ల పనితీరుపై సీఎం ఆరా తీశారు. కడప, కర్నూలు జిల్లాల్లో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు శనివారం శంకుస్థాపనకు ఏర్పాట్లు చేసినట్టు అధికారులు వెల్లడించారు. తిరుపతి, నెల్లూరు, కాకినాడ విజయవాడలలోని వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణ ప్రారంభ ప్రక్రియ వివిధ దశల్లో ఉందని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ఈ-ఆటోలు, కాంపాక్టర్స్, స్వీపింగ్ మిషన్లను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. వచ్చే నెలాఖరులోగా ఈ-ఆటోలను, అక్టోబర్ నెలాఖరులోగా కాంపాక్టర్లను, స్వీపింగ్ మిషన్లను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మిద్దె తోటల విధానాన్ని ప్రోత్సహించాలని సీఎం అధికారులకు సూచించారు. గోబర్ధన్ ప్లాంట్లు.. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్లవంటి వాటి నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని స్పష్టం చేశారు. లెగసీ వేస్ట్ తొలగింపులో లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని నిర్దేశించారు. రాష్ట్రంలో ఇప్పటికే 33 సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల పనులు ప్రారంభమయ్యాయని.. మరో 148 ఎస్టీపీల పనులు ప్రారంభించనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు, అక్టోబరు మాసాల్లో ఎస్టీపీ ప్లాంట్లను అందుబాటులోకి తేవాలని సీఎం నిర్దేశించారు. మేజిక్ డ్రెయిన్లను లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రవరం, కాకినాడ, విజయనగరం, అనంతపురం, పిడుగురాళ్ల, వినుకొండ, మచిలీపట్నంలలో పనులు ముమ్మరంగా జరిగాయని అధికారులు సీఎంకు తెలియచేశారు. సమావేశంలో మంత్రి నారాయణ వర్చువల్‌గా పాల్గొన్నారు. పురపాలక శాఖ, ఇతర శాఖల ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు.

# ఏపీలో వ్యూహాత్మక సంస్కరణలు

- 'ఉక్కు' సంకల్పంతో ముందడుగు వేస్తున్నాం..
- ఏపీ పారిశ్రామికాభివృద్ధికి మరింత సహకరించండి
- ప్రముఖ పారిశ్రామికవేత్తలతో మంత్రి నారా లోకేష్ భేటీ



కోల్‌కత్తా (చైతన్య రథం): వీసా స్టీల్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ విశాల్ అగర్వాల్, ఇమామీ గ్రూప్ డైరక్టర్ ఆదిత్య ఆగర్వాల్, శ్రీ సిమెంట్స్ వైస్ చైర్మన్ ప్రశాంత్ బంగూర్‌లతో విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ కోల్‌కతాలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలు, విధానాలను మంత్రి ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పనకు వ్యూహాత్మకంగా సంస్కరణలను అమలు చేస్తున్న తీరును వివరించారు. తూర్పుతీర ప్రాంతంలో కీలక ఆర్థిక భాగస్వామిగా ఆంధ్రప్రదేశ్ పోషిస్తున్న పాత్రను ప్రస్తావించారు. విస్తారమైన తీరప్రాంతం, ప్రపంచ స్థాయి ఓడరేవులు, మెరుగుపడుతున్న లాజిస్టిక్స్, భూమి, విద్యుత్ లభ్యత, ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ పాలసీలు ఏపీలో సానుకూల అంశాలుగా పేర్కొన్నారు.



భారతదేశంలో ఇండస్ట్రియల్, మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దాలన్నది తమ లక్ష్యంగా మంత్రి లోకేష్ చెప్పారు. దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక పెట్టుబడులలో ఒకటైన 'ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్' ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ పనులు ఇప్పటికే అనకాపల్లి సమీపంలో ప్రారంభమయ్యాయని వివరించారు. దీనిద్వారా రాష్ట్రం ఉక్కు పరిశ్రమకు ఒక ప్రధాన కేంద్రంగా వేగంగా ఎదుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలు జాతీయ ఆర్థిక ధోరణులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, తయారీరంగ పోటీతత్వం, పరిశ్రమ-ప్రభుత్వ సహకారాన్ని మరింతగా పెంపొందించే అవకాశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. పెట్టుబడులను సులభతరం చేయడం, పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించడంలోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న చురుకైన విధానాన్ని అభినందించారు. రాష్ట్రాభివృద్ధిలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు భాగం కావాలని విజ్ఞప్తి చేశారు.



ఆంధ్రప్రదేశ్ క్రాప్ వాల్యూ చైన్

# క్లస్టర్లలో పెట్టుబడులు పెట్టండి

ఐటీసీ చైర్మన్ సంజీవ్ పూరితో మంత్రి లోకేష్ భేటీ



కోల్‌కత్తా (చైతన్య రథం): ఐటీసీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ సంజీవ్ పూరితో విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ కోల్‌కతాలో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ హాస్పిటాలిటీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు ప్రముఖ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయన్నారు. విశాఖపట్నంలో సుమారు 220 జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చుకొని ఇప్పటికే పనులు ప్రారంభించాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలసి క్రాప్ వాల్యూ చైన్ క్లస్టర్లలో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించాలని, వాతావరణ మార్పులను తట్టుకుని నిలబడగలిగే వంగడాల సృష్టి, అగ్రి ఫారెస్ట్రీ, ఆదర్శ గ్రామాల నిర్మాణంలో ఏపీతో కలసి పనిచేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

ఐటీసీ చైర్మన్ సంజీవ్ పూరి మాట్లాడుతూ... సంస్థ ఇప్పటికే ఏపీలో స్పైసెస్ ప్రాసెసింగ్, గ్రీన్ లీఫ్ టుబాకో ప్రాసెసింగ్ ప్లాంట్లు (గుంటూరు), అగ్రి బిజినెస్ సెంటర్లు, నోట్ బుక్ మ్యానుఫ్యాక్చరింగ్(గొల్లపూడి), ఐటి సొల్యూషన్స్, స్టార్ హోటల్స్ నిర్వహిస్తోందని తెలిపారు. సిఎస్ఆర్ నిధులతో సుస్థిర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం ద్వారా 361 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నట్టు చెప్పారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు పెద్దఎత్తున ఆర్ఓ వాటర్ ప్లాంట్లను నిర్మించామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని సంజీవ్ పూరి ప్రామిస్ చేశారు.



# బలమైన రాష్ట్రాలే బలమైన దేశాన్ని నిర్మిస్తాయి

- స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ ఏపీ ప్రత్యేకతలు
- దేశ మేధో, సాంస్కృతిక, ఆర్థిక కేంద్రంగా కోల్‌కతా
- బలమైన బెంగాల్ అంటే బలమైన భారతదేశం
- సంస్కరణల అమలులో ఏపీ ముందంజలో ఉంది
- ఏపీ అభివృద్ధి ప్రయాణంలో పెట్టుబడిదారులు భాగస్వాములవ్వాలి
- కోల్‌కతాలో జరిగిన ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్లీనరీలో మంత్రి లోకేష్






కోల్‌కతా (చైతన్య రథం): బలమైన రాష్ట్రాలే బలమైన దేశాన్ని నిర్మిస్తాయని, స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ ఏపీ ప్రత్యేకతలని, ఏపీ అభివృద్ధి ప్రయాణంలో పెట్టుబడిదారులు భాగస్వాములు కావాలని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. కోల్‌కతాలోని ఐటీసీ సోనార్ హోటల్ జరిగిన ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్లీనరీలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు' అనే అంశంపై జరిగిన ప్లీనరీ సెషన్‌లో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. "ప్రముఖ పారిశ్రామికవేత్తలు, మేధావులు, సంపద సృష్టికర్తలు, దేశ నిర్మాణకర్తల సమక్షంలో ఉండడం గౌరవంగా ఉంది. నేను చిన్నప్పటి నుంచి వింటూ పెరిగిన ఒక మాట ఉంది. ఈరోజు బెంగాల్ ఏం ఆలోచిస్తుందో.. రేపు భారత్ అది ఆలోచిస్తుంది. అందుకే మళ్లీ కోల్‌కతాకు వచ్చి.. మీ అందరి మధ్య ఉండడం నాకు ఎంతో గౌరవంగా, ఆనందంగా అనిపిస్తోంది. భారతదేశ మేధో, సాంస్కృతిక, ఆర్థిక ప్రయాణానికి కోల్‌కతానే రాజధానిగా నేను భావిస్తాను. బలమైన బెంగాల్ అంటే బలమైన భారతదేశం అని నేను గట్టిగా నమ్ముతున్నాను" అన్నారు.

## రాష్ట్రాలమధ్య ఆరోగ్యకరమైన పోటీతోనే అభివృద్ధి సాధ్యం

"గురువారం సాయంత్రం పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిని కలిసే అవకాశం నాకు లభించింది. అభివృద్ధిపట్ల వారి అంకితభావం నాకు ఎంతో స్ఫూర్తినిచ్చింది. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉంటేనే భారతదేశం గెలుస్తుందని నేను విశ్వసిస్తాను. పోటీ ఉత్తమ ఫలితాలను తీసుకొస్తుంది. అదే సమయంలో రాష్ట్రాలు కలిసి పనిచేసి.. తమ బలాలను పెంచుకోవాలి. తద్వారా మరింత శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మించగలం. ఉద్యోగాల కల్పన విషయంలో పశ్చిమబెంగాల్ సీఎం సంకల్పం నన్ను ఆశ్చర్యపరిచింది. ఆంధ్రప్రదేశ్‌లో ల్యాండ్ పూలింగ్ ఎలా చేస్తున్నారని ఆయన నన్ను నేరుగా అడిగారు. మీరు అనుసరిస్తున్న విధానం ఏమిటని ప్రశ్నించారు. భూమి అనేది ప్రతి భారతీయుడికి భావోద్వేగంతో ముడిపడి ఉంటుంది. అయినప్పటికీ రైతులకు వారి భవిష్యత్తు, వారి పిల్లల భవిష్యత్తు ఉద్యోగాల కల్పనతో ముడిపడి ఉందని, మేం వారిని ఒప్పగించగలిగామని చెప్పాను. ప్రస్తుతం భారతదేశం కీలక మలుపులో ఉంది. పశ్చి మదేశాలు భారత్‌వైపు చూస్తున్నాయి. తూర్పు దేశాలు కూడా భారత్‌వైపు చూస్తున్నాయి. మన జనాభా ప్రయోజనాన్ని సద్వినియోగం చేసుకునే సమయమిది" అని లోకేష్ పేర్కొన్నారు.

## సంస్కరణల అమలులో ఏపీ ముందంజలో ఉంది

"మనకు అద్భుతమైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉండడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నా. మన పొరుగు దేశాల్లో అనిశ్చితి, తరచూ ప్రధాన మంత్రులు మారుతున్న పరిస్థితుల్లో.. మన దేశానికి స్థిరత్వాన్ని తీసుకొచ్చిన నాయకత్వం ఆయనది. జాతీయస్థాయిలో సంస్కరణలను అమలు చేస్తున్న ఆయన.. వాటిని కార్యరూపంలోకి తీసుకురావడానికి రాష్ట్రాలపై విశ్వాసం ఉంచుతున్నారు. ఆంధ్రప్రదేశ్ సంస్కరణల అమలులో ముందంజలో ఉంది. భారతదేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25శాతం ఏపీకి వస్తున్నాయి" అని వివరించారు.

## స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ ఏపీ ప్రత్యేకత

"పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ ప్రత్యేకతలు ఏంటని చాలామంది నన్ను అడుగుతారు. అందుకు మూడు 'ఎస్'లు కారణాలుగా చెబుతాను. మొదటి 'ఎస్'.. స్పీడ్. పెట్టుబడిదారులు ప్రభుత్వాలను హామీల ఆధారంగా కాదు.. నిర్ణయాలు ఎంతవేగంగా అమలవుతున్నాయనే దాని ఆధారంగా అంచనా వేస్తారు. మేం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దశను దాటి.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అమలుచేస్తున్నాం. ఎందుకంటే పోటీ ప్రపంచంలో వేగమే కొత్త ప్రోత్సాహకం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, వాటిని మరింత వేగంగా అమలు చేయడం అనే సంస్కృతిని మేం నిర్మించాం. 13 నెలల్లోనే భారతదేశ అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి గూగుల్‌ను ఏపీకి తీసుకువచ్చాం. ఒక్క జూమ్ కాల్ ద్వారా ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్ట్ సాధించగలిగాం. పుట్టిపర్తిలో ఏఎంసీఏ ప్రాజెక్ట్ కోసం 600 ఎకరాలు సేకరించి 37 రోజుల్లోనే శంకుస్థాపన చేయగలిగాం" అని మంత్రి లోకేష్ వెల్లడించారు.

## కస్టమర్ ఈజ్ గాడ్

"రెండో కారణం స్టెబిలిటీ. పరిశ్రమలకు అనువైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటాయని.. విధానాల్లో స్థిరత్వాన్ని కొనసాగిస్తాయని పెట్టుబడిదారులు నమ్మాలి. ఆంధ్రప్రదేశ్ అలాంటి నమ్మకాన్ని అందిస్తోంది. మూడో కారణం సర్వీస్. సాంప్రదాయంగా ప్రభుత్వాలు తమను నియంత్రణ సంస్థలుగా భావిస్తాయి. కానీ మేం మమ్మల్ని సేవలందించే సంస్థలుగా భావిస్తున్నాం. మార్వాడీ సమాజంలో నాకు ఎప్పటి నుంచో ఎంతో ఇష్టమైన ఒక భావన ఉంది. అదే 'కస్టమర్ ఈజ్ గాడ్'. మీరు మా కస్టమర్లు. మీకు సేవ చేయడానికే నేను ఇక్కడ ఉన్నాను" అన్నారు.

## ఏపీ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములవ్వాలి

"తరతరాలుగా మీరు అద్భుతమైన వ్యాపారాలను నిర్మించారు. ఒక బ్రాండ్‌ను నిర్మించడం ఎంత కష్టమో నాకు తెలుసు. పెద్ద ప్రాజెక్టులను విజయవంతంగా నిలబెట్టడం ఎంత సవాలుతో కూడుకున్నదో కూడా నాకు తెలుసు. అందుకే మేం మీకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నాం. మీ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని, కలిసి చరిత్ర సృష్టించాలని కోరుకుంటున్నాం. 2047నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడికి ఇప్పటికే మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. ఆయన నాలుగోసారి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారు. హైదరాబాద్‌లో 30 ఏళ్లలో జరిగిన అభివృద్ధి విశాఖ ఎకనామిక్ రీజియన్ 10ఏళ్లలో సాధిస్తుంది. ఏపీలో ఇప్పటికే 24లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాం. పెట్టుబడుల గ్రౌండింగ్‌కు కృషిచేస్తున్నాం. మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్‌ను నిర్మిస్తాం. ఆభరణాల తయారీకి సంబంధించి మొత్తం ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తాం. జులైలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించుకోబోతున్నాం" అని మంత్రి లోకేష్ వివరించారు.




## బలమైన రాష్ట్రాలే బలమైన దేశాన్ని నిర్మిస్తాయి

"జోన్లు, క్లస్టర్ల విధానంలో ముందుకు వెళ్తున్నాం. పరిశ్రమలకు అవసరమైన ఎకో సిస్టమ్‌ను నిర్మిస్తున్నాం. ఇప్పుడు మీరు నెలలు, సంవత్సరాలు ఎదురుచూడాల్సిన పనిలేదు. ఒక్కసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మా ప్రాజెక్ట్. ఏపీ శాసనసభ్యుల్లో 50శాతం మంది మొదటిసారి గెలిచిన వారు. 25మంది మంత్రుల్లో 17మంది కొత్తవారు. నేను చంద్రబాబు కేబినెట్‌లో సీనియర్ మంత్రిని. రాష్ట్ర అభివృద్ధికి మేం అంతా కసితో పనిచేస్తున్నాం. మామధ్య ఎలాంటి ఈగోలు లేవు. ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నాం. నేను మీకు కేవలం ఒక వాట్సాప్ దూరంలోనే ఉన్నాను. మనమంతా కలిసి పనిచేసి.. ఒక గొప్ప పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను నిర్మించాలి. బలమైన రాష్ట్రాలే బలమైన దేశాన్ని నిర్మిస్తాయి. మనమంతా కలిసి పనిచేసి.. భారతదేశాన్ని మరింత గర్వపడే స్థాయికి తీసుకెళ్లాలని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్, శ్యామ్ మెటాలిక్స్ అండ్ ఎనర్జీ లిమిటెడ్ సీఎండీ బ్రిజ్ భూషణ్ అగర్వాల్, ఐసీసీ వైస్ ప్రెసిడెంట్, సెంచరీ ప్లైబోర్డ్స్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేశవ్ భజంక, సత్య గ్రూప్ ఎండీ బిజయ్ అగర్వాల్, ఐసీసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, అంబుజా నియోటియా గ్రూప్ ఈడీ పార్థివ్ విక్రమ్ నియోటియాతోపాటు పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.



# ఏపీలో ఈవి గ్రేడ్ అల్యూమినియం తయారీ యూనిట్ నెలకొల్పండి

- **ఇంటిగ్రేటెడ్ స్టీల్, డక్టైల్ ఐరన్ పైపుల తయారీ ప్లాంట్ పెట్టండి**
- **శ్యామ్ మెటాలిక్స్, స్మెల్టర్స్ లిమిటెడ్, రష్మీ మెటాలిక్స్‌తో భేటీలో లోకేష్ ప్రతిపాదన**

కోల్‌కత్తా (చైతన్య రథం): శ్యామ్ మెటాలిక్స్ అండ్ ఎనర్జీ లిమిటెడ్ డైరక్టర్ షీతల్ అగర్వాల్, సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్ చీఫ్‌మెంటార్ గోపాలకృష్ణ చరణ్, రష్మీ మెటాలిక్స్ లిమిటెడ్ డైరక్టర్ సంజీవ్ కెఆర్ పట్వారీలతో విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ కోల్‌కతాలో శుక్రవారం భేటీ అయ్యారు. ఏపీలో కృష్ణపట్నం, గంగవరం, విశాఖపట్నం ఓడరేవుల్లో మౌలిక సదుపాయాలతోపాటు శ్రీసిటీ, కృష్ణపట్నం నోడ్‌వంటి పారిశ్రామిక కారిడార్లలో ల్యాండ్, లాజిస్టిక్స్ పెట్టుబడులకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని వివరించారు. ఎగుమతి ఆధారిత అల్యూమినియం ఉత్పత్తుల తయారీకి ఏపీలో మంచి అవకాశాలున్నాయని, అల్యూమినియం ఫాయిల్, ఫ్లాట్-రోల్డ్ ఉత్పత్తులు, ఈవీ-గ్రేడ్ అల్యూమినియం తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసిందిగా శ్యామ్ మెటాలిక్స్ డైరక్టర్ షీతల్‌ను కోరారు.



రాజధాని అమరావతి నిర్మాణ కార్యకలాపాలు, ప్రధాన ఓడరేవుల ఆధారిత పారిశ్రామిక క్లస్టర్లలో అభివృద్ధి పనులు (విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్) చురుగ్గా సాగుతున్న నేపథ్యంలో టిఎమ్‌టి బార్‌లు, స్ట్రక్చరల్ స్టీల్, నిర్మాణ సామగ్రికి విపరీతమైన డిమాండ్ నెలకొంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకొని విజయనగరం ఏర్పాటు చేయనున్న స్టీల్ ప్లాంట్ సామర్థ్యాన్ని 2 ఎంటిపిఎకు విస్తరించాల్సిందిగా సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్ చీఫ్ మెంటర్ గోపాల్‌కృష్ణ చరణ్‌కు మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. విజయనగరం పారిశ్రామిక కారిడార్లు, వాటి చుట్టుపక్కల టీఎంటీ ఫ్యాబ్రికేషన్ యూనిట్లు, స్టీల్ సర్వీస్ సెంటర్లు, పైపు/ అనుబంధ తయారీ క్లస్టర్లతో సహా, ఆంధ్రప్రదేశ్‌లో డౌన్‌స్ట్రీమ్ స్టీల్, ఎంఎస్ఎంఈ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కురంగ కార్మికుల ఉపాధి, నైపుణ్య శిక్షణ కోసం ప్రత్యేక స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిందిగా విన్నవించారు.

రష్మీ మెటాలిక్స్ లిమిటెడ్ డైరక్టర్ సంజయ్ కెఆర్ పట్వారీతో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఒక ఇంటిగ్రేటెడ్ స్టీల్, డక్టైల్ ఐరన్ పైపుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్‌కు సమీప ప్రాంతంలో రష్మీ మెటాలిక్స్ పరిశ్రమను ఏర్పాటుచేస్తే అతిపెద్ద సమీకృత ఉక్కు పర్యావరణ వ్యవస్థ ఏర్పాటవుతుందని, దీనిద్వారా రష్మీ మెటాలిక్స్ ఎగుమతి కార్యకలాపాలు సులభతరమవుతాయని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## కాళీమాతను దర్శించుకున్న లోకేష్

*విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ కోల్‌కతాలోని కాళీమాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. శక్తి స్వరూపిణి కోల్‌కతా కాళీమాతను దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని లోకేష్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ అన్నిరంగాల్లో అగ్రగామిగా ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఆనందమయ జీవితం ప్రసాదించాలని కాళీమాతను వేడుకున్నట్లు మంత్రి లోకేష్ వెల్లడించారు.*







### రాయలసీమలో ఇంటిగ్రేటెడ్

## సోలార్ హబ్ ఏర్పాటు చేయండి

**విక్రమ్ సోలార్ సిఈఓ అరుణ్ మిట్టల్, ఎండి జ్ఞానేష్ చౌదరికి మంత్రి లోకేష్ ప్రతిపాదన**

కోల్‌కత్తా (చైతన్య రథం): విక్రమ్ సోలార్ చైర్మన్ అండ్ ఎండి జ్ఞానేష్‌చౌదరి, సిఇఓ అరుణ్ మిట్టల్‌తో విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోల్‌కతాలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలన్న లక్ష్యంతో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని ప్రకటించాం. రాబోయే ఐదేళ్లలో పునరుత్పాదక ఇంధన (రెన్యువబుల్ ఎనర్జీ) రంగంలో దాదాపు 78.5 గిగావాట్ల భారీ సామర్థ్యాన్ని సాధించడానికి ప్రణాళికలు రూపొందించాం. పునరుత్పాదక ఇంధన రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం, 7.5 లక్షల ఉద్యోగాలను సృష్టించడం తమ ధ్యేయమని చెప్పారు. రిలయన్స్ ఏర్పాటు



చేయబోయే 5వేల మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్, ఎస్ఏఈఎల్ యొక్క 600 మెగావాట్ల ప్లాంట్‌వంటి ప్రాజెక్టులు ఈ ప్రాంతంలో సౌర విద్యుత్ సామర్థ్యానికి నిదర్శనం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన రంగానికి అందిస్తున్న ప్రోత్సాహకాలను ఉపయోగించుకొని విక్రమ్ సోలార్ లిమిటెడ్ పవర్‌హైవ్ స్టోరేజ్ విస్తరణతో పాటుగా ఇంటిగ్రేటెడ్ సోలార్ హబ్ ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## ఏపీలో సిలికాన్-కార్బన్ యానోడ్ యూనిట్ ఏర్పాటు చేయండి

**హిమాద్రి స్పెషాలిటీ కెమికల్స్ సిఎండి అనురాగ్ చౌదరిని కోరిన లోకేష్**

కోల్‌కతా (చైతన్య రథం): హిమాద్రి కెమికల్స్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ అనురాగ్ చౌదరితో విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ కోల్‌కతాలో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... "దక్షిణ భారతదేశంలోని ఈవీ తయారీ కారిడార్లకు ఆంధ్రప్రదేశ్‌ను కీలక సరఫరాదారుగా నిలబెట్టాలనేది మా సంకల్పం. నెల్లూరు లేదా చిత్తూరు ఎలక్ట్రానిక్ తయారీ క్లస్టర్లలో హిమాద్రి ఫేజ్ -2 క్లీన్-టెక్ లేదా సిలికాన్-కార్బన్ యానోడ్ యూనిట్ ఏర్పాటు చేయండి. హిమాద్రి అంతర్గత ఆర్ అండ్ డి కేంద్రం సాంకేతికత ఆధారంగా అమరావతిలో ఐఐటి తిరుపతి లేదా ఆంధ్రా యూనివర్సిటీ భాగస్వామ్యంతో ఒక అధునాతన మెటీరియల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయండి. రాష్ట్రంలోని దేశీయ పాలిమర్, రబ్బరు, పెయింట్ తయారీ రంగాలకు సరఫరా చేసేందుకు, ఇప్పటికే విశాఖపట్నంలో ప్రాంతీయ కేంద్రాన్ని నిర్వహిస్తున్న హిమాద్రి... స్థానికంగా తన స్పెషాలిటీ బ్లాక్ కార్బన్ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. హిమాద్రి స్పెషాలిటీ కెమికల్స్ సిఎండి అనురాగ్ చౌదరి మాట్లాడుతూ... తమ సంస్థ భారతదేశంలో అతిపెద్ద స్పెషాలిటీ కార్బన్ బ్లాక్ మేకర్‌గా ఉందన్నారు. తమకు ప్రస్తుతం దేశవ్యాప్తంగా విశాఖపట్నంతో సహా 7 మ్యానుఫాక్చరింగ్ యూనిట్లు ఉన్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపారు.



# కోల్‌కతాలో మంత్రి లోకేష్ పెట్టుబడుల వేట

## ఒకేరోజు 17మంది పారిశ్రామికవేత్తలతో భేటీలు

కోల్‌కతా (చైతన్య రథం): వెళ్ళేది ఏ కార్యక్రమమైనా ఏపీ బ్రాండ్‌ను ప్రమోట్ చేయడమే ఏకైక లక్ష్యంగా రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ పని చేస్తున్నారు. ఏ చిన్న అవకాశం దొరికినా ఏపీలో పెట్టుబడులు పెట్టండి. మా యువతకు ఉద్యోగాలివ్వండి అంటూ రాష్ట్రాన్ని ప్రమోట్ చేస్తారు. ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) ప్లీనరీ సెషన్‌లో పాల్గొనేందుకు మంత్రి లోకేష్ శుక్రవారం కోల్‌కతా వెళ్లారు. ఆ కార్యక్రమంలో ఆయన ప్రసంగం పూర్తైన వెంటనే పెట్టుబడుల వేట ప్రారంభించారు. మధ్యాహ్నం ప్లీనరీ సమావేశం తర్వాత కేవలం 5 గంటల వ్యవధిలో మంత్రి లోకేష్ 17మంది పారిశ్రామికవేత్తలను కలిసి తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడులకుగల అవకాశాలు, అనుకూలతలను గురించి చెబుతూ లోకేష్ చేస్తున్న అభ్యర్థన పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది.

# ఎస్సెస్సీ అడ్వాన్స్‌డ్ సప్లి ఫలితాలు వచ్చేశాయి..: మంత్రి లోకేష్ వెల్లడి

అమరావతి(చైతన్య రథం): ఎస్సెస్సీ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు (ఏఎస్ఈ) -మే 2026 ఫలితాలు విడుదలయ్యాయని విద్యా మంత్రి లోకేష్ నారా ప్రకటించారు. పరీక్షలకు హాజరైన 94,990మంది విద్యార్థుల్లో 78,261 మంది ఉత్తీర్ణుల య్యారన్నారు. ఉత్తీర్ణత శాతం 82.39 శాతంగా నమోదైంది. గత ఏడాది 76.14శాతంగా ఉన్న ఉత్తీర్ణత శాతం ఈసారి 6.25శాతం పాయింట్లు పెరగడం విశేషం. ఈ అద్భుత ఫలితాలకు ప్రభుత్వం అమలు చేసిన 20రోజుల యాక్షన్ ప్లాన్ దోహదపడిందని మంత్రి వివరించారు.

ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల అనంతరం విద్యార్థులకు కేంద్రీకృత విద్యా సహాయం, ఇంటెన్సివ్ కోచింగ్ మరియు వ్యక్తిగతీకరించిన మార్గదర్శకత్వం అందించడం ద్వారా ఈ మెరుగుదల సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులందరికీ, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు పాఠశాల యాజమాన్యాలకు మంత్రి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. విద్యార్థుల అకాడమిక్ ప్రయాణంలో మరింత విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# నందనవనానికి పవన్ శ్రీకారం



- పర్యావరణ పునరుద్ధరణ దిశగా ఉప ముఖ్యమంత్రి అడుగులు
- మైనింగ్‌తో క్షీణించిన అడవుల పెంపునకు చర్యలు

అమరావతి (చైతన్యరథం): అటవీ, పర్యావరణ శాఖల పరిపాలన, పర్యవేక్షణ కార్యాలయం అరణ్యారామానికి భూమి పూజ చేసిన అనంతరం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్‌కళ్యాణ్ శుక్రవారం మరో అద్భుత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నందనవనం పేరిట మంగళగిరి సమీపంలో మైనింగ్‌తో పర్యావరణ విధ్వంసం జరిగిన ప్రాంతంలో ప్రకృతికి పునరుజ్జీవం పోసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశ వాళీ మర్రి మొక్కను నాటి నందనవనానికి తిరిగి ప్రాణం పోశారు. 2013 నుంచి ఆ ప్రాంతంలో చేపట్టిన మైనింగ్ కార్యకలాపాలతో సహజ సిద్ధమైన కొండ భాగం, అటవీ భాగం తీవ్రంగా క్షీణించింది. విచ్చల విడిగా పర్యావరణ విధ్వంసం జరి గింది. ఆ ప్రాంతంలో ప్రకృతిని పునరుజ్జీవింప చేసే బృహత్తర కార్యక్రమాన్ని పవన్‌కళ్యాణ్ మొదలు పెట్టారు. మైనింగ్ కారణంగా క్షీణించిన అటవీ భాగంలో పచ్చదనాన్ని పునఃస్థాపన దిశగా చేపట్టిన మొట్టమొదటి కార్యక్రమంగా నందనవనం నిలువనుంది. అక్రమ మైనింగ్‌తో ధ్వంసం అయిన ఈప్రాంతం మొత్తం మొక్కలతో నిండి "నందనవనం"గా రూపాంతరం చెందాలన్న సంకల్పంతో మర్రిమొక్కను నాటారు. రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంపొందించడం, ప్రకృతి వనరుల పునరుద్ధరణద్వారా భావితరాలకు స్వచ్ఛమైన గాలి, వనరులతో కూడిన వాతావరణాన్ని అందించాలన్న లక్ష్యంతో నందనవనం కాన్సెప్ట్ ముందుకు తీసుకువెళు_న్నట్టు ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.




# రిజర్వేషన్లు తగ్గించిన బీసీ ద్రోహి జగన్

- మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం
- రూ 3 కోట్లతో అగ్నికుల క్షత్రియుల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన
- 10 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణం



పాలకొల్లు (చైతన్యరథం): బీసీలకు ద్రోహం చేసింది గొడ్డలి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డేనని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పశ్చిమ గోదావరిజిల్లా పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలంలోని కట్టుపాలెం గ్రామంలో రూ.3కోట్లతో కోపనాటి కృష్ణమ్మ అగ్నికుల క్షత్రియుల స్కిల్ డెవలప్మెంట్ భవన నిర్మాణానికి శుక్రవారం మంత్రి శంకుస్థాపన చేశారు. పాలకొల్లు లోని ఇంటి నుంచి కట్టుపాలెం వరకు పది కిలోమీటర్లు సైకిల్‌పై వెళ్లారు. మార్గ మధ్యలో ప్రజలనుపలకరిస్తూ.... సమస్యలు ఆలకిస్తూ అందరితో మమేకమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా బీసీలకు స్థానిక సంస్థల్లో 34శాతం రిజర్వేషన్ కల్పించింది టీడీపీ ప్రభుత్వమే అని అన్నారు. ఆ రిజర్వేషన్లను నాటి ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు వరకు ఏ ముఖ్యమంత్రి తగ్గించలేదని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో రిజర్వేషన్ 24 శాతానికి తగ్గించి బీసీలకు జగన్ ద్రోహం చేశాడన్నారు. రిజర్వేషన్ తగ్గించడం వల్ల 16 వేల రాజకీయ పదవులను బీసీలు కోల్పోయారన్నారు. వరదల సమయంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు గోదావరి ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అగ్నికుల క్షత్రియుల కష్టాల్లో భాగస్వామ్యం అయ్యారు. అగ్నికుల క్షత్రియుల జీవితాల్లో మార్పు తీసుకురావాలని అప్పట్లో ఇచ్చిన హామీని నేడు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ రూపంలో అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని ప్రధాన అజెండాగా తీసుకుని బీసీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన పార్టీ టీడీపీ అన్నారు. బీసీలు అంటేనే టీడీపీ.. టీడీపీ అంటేనే బీసీ అంటూ అనుబంధం విడదీయలేనిదని వ్యాఖ్యానించారు.



### ఎన్టీఆర్ బాటలోనే..


సామాన్యులు, బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించిన మహానేత ఎన్టీఆర్ వారసత్వాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గంలోనూ బీసీలకు పెద్దపీట వేస్తూ అటు అభివృద్ధి సంక్షేమాన్ని అందిస్తున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. అందులో భాగంగా పాలకొల్లులో గౌడ శెట్టిబలిజ కళ్యాణ మండపానికి గత టీడీపీ ప్రభుత్వంలో రూ.కోటి 50 లక్షలు, నేడు కూటమి ప్రభుత్వంలో మరో మూడు కోట్ల రూపాయల నిధులతో నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ప్రతి గ్రామంలోనూ గౌడ శెట్టిబలిజ సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు నిదులిచ్చినట్లు చెప్పారు . మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేలా అహర్నిశలు పనిచేస్తున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు.

## క్వాంటం టెక్నాలజీ ప్రస్థానంలో..

# ఏపీ సరికొత్త చరిత్ర!

- అమరావతి క్వాంటం వ్యాలీలో అద్భుత ఘట్టం
- -269 డిగ్రీల అత్యంత శీతల వాతావరణం సృష్టి
- స్వదేశీ పరిజ్ఞానంతో డైల్యూషన్ రిఫ్రిజిరేషన్ టెక్నాలజీ సాధన
- క్వాంటం హార్డ్‌వేర్ టెస్టింగ్‌లో దేశానికే తలమానికంగా అమరావతి ఫెసిలిటీ సెంటర్

అమరావతి (చైతన్యరథం): దేశ క్వాంటం టెక్నాలజీ ప్రస్థానంలో ఏపీ సరికొత్త చరిత్ర సృష్టించింది. అమరావతి క్వాంటం వ్యాలీలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమయింది. క్వాంటం టెక్నాలజీ రంగంలో అమరావతి క్వాంటం వ్యాలీ రికార్డులు సృష్టిస్తోంది. -269 డిగ్రీల అత్యంత శీతల వాతావరణాన్ని సృష్టించి... క్వాంటం అప్లికేషన్ల తయారీలో దేశంలోనే సరికొత్త మైలురాయిని అధిగమించింది. గన్నవరం మేధా టవర్స్‌లోని క్వాంటం టెస్టింగ్ ఫెసిలిటీ సెంటర్.. అత్యంత శీతల ఉష్ణోగ్రతలు 4 కెల్విన్ (-269 డిగ్రీలు)ను సాధించి చరిత్ర సృష్టించింది. స్వదేశీ పరిజ్ఞానంతో డైల్యూషన్ రిఫ్రిజిరేషన్ టెక్నాలజీని సాధించిన ఘనతను ఏపీ సొంతం చేసుకుంది. క్వాంటమ్ కంప్యూటర్లు పని చేయడానికి అవసరమైన అత్యంత చల్లటి వాతావరణాన్ని సృష్టించే ప్రత్యేక పరికరమే డైల్యూషన్ రిఫ్రిజిరేటర్. ఇకపై ఈ టెక్నాలజీ కోసం విదేశాలపై ఆధారపడే పరిస్థితికి అమరావతి క్వాంటం వ్యాలీ ఫుల్ స్టాప్ పెట్టింది. క్వాంటం హార్డ్‌వేర్ టెస్టింగ్‌లో భారత్‌కే తలమానికంగా అమరావతి ఫెసిలిటీ సెంటర్ నిలవనుంది. ఇక్కడ క్వాంటమ్ చిప్స్, సూపర్‌కండక్టింగ్ పరికరాలు, క్వాంటమ్ సెన్సార్లు, క్వాంటమ్ కమ్యూనికేషన్ పరికరాలు, క్రయోజెనిక్ ఎలక్ట్రానిక్స్ వంటి అత్యాధునిక పరికరాలను పరీక్షించే సదుపాయాలు ఏర్పడ్డాయి. గత ఏడాది సెప్టెంబర్‌లో మేథా టవర్స్, ఎస్ఆర్ఎం యూనివర్శిటీల్లో క్వాంటం టెస్టింగ్ ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటు చేశారు. Qbit Force, Qubitech సంస్థల ఆధ్వర్యంలో కేవలం ఏడాది కాలంలోనే క్రయోజెనిక్ సాంకేతికతలో అద్భుత ప్రగతి సాధించటం విశేషం. ఇకపై భారతదేశ క్వాంటం రంగంలో అమరావతి కీలకం కానుంది. 85శాతానికి పైగా క్వాంటం కంప్యూటింగ్ పరికరాలను స్థానికంగానే తయారు చేసేందుకు మార్గం సుగమమయింది. స్టార్టప్‌లు, జాతీయ ల్యాబ్‌లు, పరిశోధకులకు ఇకపై అమరావతి గమ్యస్థానంగా మారనుంది.



# సేవకు చిరునామా విలువలకు ప్రతిరూపం

## ఈ తరం యువతకు స్ఫూర్తి - నారా భువనేశ్వరి



ఈ రోజుల్లో సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వడం చాలా సులభం. ఒక వీడియో, ఒక పోస్ట్, ఒక ప్రచారం చాలు. కానీ ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించడం అంత సులభం కాదు. అందుకు సంవత్సరాల పాటు నిస్వార్ధ సేవ, విలువలు, వినయం, క్రమశిక్షణ అవసరం.

ఒక యువకుడిగా నేను గమనించిన విషయం ఏమిటంటే... ఈ దేశంలో చాలా మంది అధికారంతో గుర్తింపు తెచ్చుకున్నారు. కొందరు సంపదతో పేరు సంపాదించారు. కానీ పదవి లేకుండా, రాజకీయాల్లో ప్రత్యక్షంగా లేకుండా ప్రచారానికి దూరంగా ఉంటూనే లక్షలాది మంది గౌరవాన్ని పొందిన వ్యక్తులు చాలా అరుదు. అలాంటి అరుదైన వ్యక్తిత్వాల్లో నారా భువనేశ్వరి ముందువరుసలో ఉంటారు.

ఆమె గురించి మాట్లాడేటప్పుడు చాలా మంది "చంద్రబాబు నాయుడు సతీమణి", "ఎన్టీఆర్ కుమార్తె" అని చెబుతారు. కానీ నాకు మాత్రం ఆమె గుర్తొచ్చేది మరో కోణంలో. వేలాది మంది జీవితాల్లో వెలుగు నింపిన సేవామూర్తిగా, మహిళా సాధికారతకు ప్రతీకగా, సమాజానికి తిరిగి ఇవ్వడం అంటే ఏమిటో చూపించిన నాయకురాలిగా.

### సేవ అంటే మాటలు కాదు... జీవితాన్ని అంకితం చేయడం

చాలా మంది సేవ గురించి మాట్లాడతారు. కానీ కొందరే సేవను ఆచరిస్తారు. నారా భువనేశ్వరి నాయకత్వంలో నడుస్తున్న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు చూస్తే... ఒక సంస్థ ఎంత మంది జీవితాలను మార్చగలదో అర్ధమవుతుంది. ఇప్పటివరకు నిర్వహించిన 16,913 ఉచిత వైద్య శిబిరాల ద్వారా 23లక్షల మందికి పైగా ప్రజలకు వైద్య సేవలు అందాయి. దాదాపు రూ.24 కోట్ల విలువైన మందులు ఉచితంగా పంపిణీ చేయబడ్డాయి. కానీ నన్ను ఎక్కువగా ఆకట్టుకున్న కార్యక్రమం "సంజీవని ఆరోగ్య రథాలు". ఎందుకంటే గ్రామాల్లో చాలా మంది ఆసుపత్రికి వెళ్లలేరు. కొందరికి డబ్బు ఉండదు. మరికొందరికి రవాణా సౌకర్యం ఉండదు. అలాంటి వారి గడప వద్దకే వైద్య సేవలు తీసుకెళ్లాలనే ఆలోచన ఎంత గొప్పదో అర్థం చేసుకోవాలి. 2,535 మొబైల్ క్లినిక్ శిబిరాల ద్వారా 4.68 లక్షల మందికి పైగా ప్రజలకు వైద్యం అందించడం నిజంగా అభినందనీయం.

### తలసేమియా పిల్లలకు అండగా...

సమాజంలో చాలామందికి తెలియని బాధ తలసేమియా. ప్రతినెలా రక్తం ఎక్కించుకోవాల్సిన చిన్నారులు, వారి కుటుంబాలు ఎదుర్కొనే కష్టాలు చాలా పెద్దవి. అలాంటి పిల్లల కోసం ప్రత్యేక తలసేమియా కేర్ సెంటర్ ఏర్పాటు చేసి ఉచిత రక్త మార్పిడి, ఉచిత మందులు, ఉచిత ఫిల్టర్లు, ఉచిత ఆహారం అందించడం కేవలం సేవ కాదు... అది మానవత్వం. ప్రస్తుతం 273 మంది పిల్లలకు ఈ సేవలు అందుతున్నాయి. అంతేకాదు విశాఖపట్నం, హైదరాబాద్‌ల్లో తలసేమియా అవగాహన రన్స్ నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కూడా ఎంతో గొప్ప విషయం. ఒక చిన్నారి చిరునవ్వు కోసం చేసే ప్రతి ప్రయత్నం సమాజాన్ని మరింత మానవీయంగా మారుస్తుంది.



### విద్య ద్వారా జీవితాలను మార్చడం

ఒక పేద పిల్లవాడికి విద్య అందిస్తే అతని జీవితమే మారుతుంది. అదే వేలాది మంది పిల్లలకు విద్య అందిస్తే సమాజం మారుతుంది. నారా భువనేశ్వరి అదే చేస్తున్నారు. కృష్ణా జిల్లా చల్లపల్లిలోని ఎన్టీఆర్ స్కూల్ ద్వారా నాణ్యమైన ఉచిత విద్య అందిస్తున్నారు. 2,114 మంది అనాథ, అర్ధ అనాథ పిల్లలకు విద్య అందించడం, రూ.3.92 కోట్ల స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం, GEST స్కాలర్‌షిప్ ద్వారా 275 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.2.86 కోట్ల సహాయం చేయడం సాధారణ విషయం కాదు. ఇంకా వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం అందిస్తున్నారు. నేటి యువతలో ఎంతో మంది ఉద్యోగాల్లో, ఉన్నత స్థానాల్లో ఉండటానికి ఈ సహాయం కూడా ఒక కారణం.

### మహిళా సాధికారతకు నిజమైన అర్థం

మహిళా సాధికారత అంటే కేవలం ప్రసంగాలు కాదు. ఒక మహిళ తన కాళ్లపై తాను నిలబడేలా చేయడం. ఆమెకు ఆదాయం వచ్చే మార్గం చూపించడం. ఆమె కుటుంబాన్ని బలోపేతం చేయడం. అదే "స్త్రీ శక్తి" కార్యక్రమం ద్వారా జరుగుతోంది. టైలరింగ్, జూట్ బ్యాగ్ తయారీ, మగ్గం వర్క్, చికన్‌కారీ ఎంబ్రాయిడరీ, సిల్క్ థ్రెడ్ బ్యాంగిల్స్ వంటి రంగాల్లో వందలాది మంది మహిళలకు శిక్షణ ఇచ్చారు. వారు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేందుకు "హస్తకళా స్టోర్" ఏర్పాటు చేయడం ద్వారా మహిళలను ఉద్యోగార్థులుగా కాదు... ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నారు. పుష్ కార్ట్స్, ఫుడ్ ట్రక్కులు, కుట్టుమిషన్లు అందించడం ద్వారా వందలాది కుటుంబాలకు జీవనోపాధి కల్పించారు.

### రక్తదానం ద్వారా లక్షల ప్రాణాలకు భరోసా

రక్తం కోసం ఆసుపత్రుల చుట్టూ తిరిగే కుటుంబాల బాధ ఎంత ఉంటుందో చాలా మందికి తెలియదు. అందుకే ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వహిస్తున్న నాలుగు రక్త కేంద్రాలు లక్షలాది మందికి ఆశాకిరణంగా మారాయి. 5.13 లక్షల యూనిట్ల రక్త సేకరణ... 9.38 లక్షల మందికి రక్త సరఫరా... ఇవి కేవలం సంఖ్యలు కాదు. వేలాది కుటుంబాల కళ్లలో కనిపించిన ఆనందం.

### విపత్తుల సమయంలో ముందుండే సేవ

కొవిడ్ సమయంలో చాలా మంది భయపడ్డారు. కానీ కొందరు ముందుకు వచ్చి సేవ చేశారు. ఆ సమయంలో ఉచిత వైద్య సేవలు, ఆహార సహాయం, మాస్కులు, అవసరమైన వస్తువులు అందించడమే కాకుండా రూ.1.5 కోట్ల వ్యయంతో మూడు ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా దృక్పథానికి నిదర్శనం. 22 లక్షల మందికి పైగా విపత్తుల సమయంలో సహాయం అందించడం గొప్ప మానవతా సేవ.

### వ్యాపారంలో విజయం... సేవలో మరింత విజయం

నారా భువనేశ్వరి ప్రత్యేకత ఏమిటంటే.... ఆమె కేవలం సేవ మాత్రమే చేయలేదు. వ్యాపార రంగంలో కూడా తన సామర్థ్యాన్ని నిరూపించారు. Heritage Foods అభివృద్ధిలో ఆమె పాత్రకు గుర్తింపుగా: Fortune India Most Powerful Women జాబితాలో స్థానం

Golden Peacock Award for Excellence

IDA South Zone Outstanding Dairy Professional Award

IOD Distinguished Award for Service -- NTR Memorial Trust

వంటి ప్రతిష్ఠాత్మక గుర్తింపులు లభించాయి.

### ఈ తరం నేర్చుకోవాల్సిన పాఠం

ఈ రోజు యువతగా మనం ఒక విషయం నేర్చుకోవాలి. విజయం అంటే కేవలం డబ్బు సంపాదించడం కాదు. పదవులు పొందడం కాదు. మనవల్ల మరొకరి జీవితంలో మార్పు తీసుకురావడం. నారా భువనేశ్వరి జీవితం అదే సందేశం ఇస్తుంది. ప్రచారానికి దూరంగా ఉంటూ వేలాది మంది జీవితాల్లో వెలుగు నింపడం. అధికారానికి కాకుండా బాధ్యతకు విలువ ఇవ్వడం.సంపదను సమాజానికి తిరిగి ఇవ్వడం. ఇవే ఆమెను ప్రత్యేకంగా నిలబెట్టాయి.

జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ... ఇలాంటి వ్యక్తిత్వాలు మరెన్నో తరాలకు స్ఫూర్తిగా నిలవాలని, ఆమె సేవా ప్రస్థానం మరింత విస్తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

ఎందుకంటే...

కొంతమంది చరిత్రను చదువుతారు...

కొంతమంది చరిత్రను సృష్టిస్తారు...

మరికొందరు వేలాది మంది జీవితాలను మార్చి చరిత్రలో నిలిచిపోతారు.

నారా భువనేశ్వరి ఆ మూడో కోవకు చెందిన అరుదైన వ్యక్తిత్వం.





**శశికుమార్**
**తెలుగుదేశం సైనికుడు**

# టీడీపీతోనే మహిళలకు సముచిత స్థానం

- రాష్ట్ర సమగ్రాభివృద్ధే సీఎం చంద్రబాబు ధ్యేయం
- మంత్రి కొలుసు పార్థసారథి



బాపట్ల (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీతో మహిళలకు సమాజంలో సముచిత స్థానం లభించిందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శుక్రవారం బాపట్ల జిల్లా కేంద్రం తూర్పు సత్రం మైదానంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 2 ఏళ్ల పాలన- నమ్మకం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వాల హయాంలో మహిళలకు గౌరవం ఇనుమడించిందన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకి దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీతో మహిళలకు గౌరవం పెరిగిందన్నారు. విద్యార్థుల పాఠ్యాంశాల్లో పురుషుల తో పాటు మహిళలకు కూడా సమాన భాగస్వామ్యం ఉండేలా రూపొందించిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కే దక్కుతుందన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లును గత 25 సంవత్సరాలుగా పార్లమెంటులో తొక్కి పెట్టారు. మహిళా బిల్లు కు వ్యతిరేకంగా ఓటు వేసిన పార్టీలకు తమిళనాడు, పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. తెలుగుదేశం పార్టీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుంది. మీ పిల్లల భవిష్యత్ గురించి ఈ ప్రభుత్వం ఆలోచిస్తోంది. మన పిల్లలకు గౌరవమైన ఉద్యోగాలు కల్పించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం. మహిళలను వ్యాపార వేత్తలుగా తయ్యారు చేయాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం. మహిళలకు బ్యాంకుల్లో సులువుగా రుణాలు అందిస్తున్నారు. పురుషుల తో పాటు సమానంగా మహిళలు కూడా దూర ప్రాంతాలకు వెళ్ళి చదువుకోవాలన్న ఉద్దేశంతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. రాష్ట్రంలో కోట్ల మంది మహిళలు ఉచిత బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఎవ్వరైనా మహిళలను ఇబ్బంది పెట్టితే కఠినచర్యలు తీసుకునేలా చట్టం తీసుకొచ్చాం. తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాత మహిళలు, పంచాయతీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు మంత్రులు అయ్యారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అభివృద్ధి వేగంగా ముందుకు సాగుతోంది. ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా కల్పిస్తాం. ఎమ్మెల్యేలు, మంత్రులు ఎప్పటికప్పుడు పని తీరు మెరుగుపర్చుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ప్రజలకు మెరుగైన పాలన, అభివృద్ధి, సంక్షేమం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పార్థసారథి చెప్పారు.

## మలేషియాలో మంత్రి నారాయణ

# అత్యుత్తమ విధానాలపై అధ్యయనం



మలేషియా/అమరావతి (చైతన్యరథం): మలేషియాలో పర్యటిస్తున్న మంత్రి నారాయణ, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఆ దేశంలోని నగరాలను సందర్శించి అక్కడ అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలను అధ్యయనం చేశారు. బుకిత్ తగర్ ఎన్విరో పార్క్ ను శుక్రవారం మంత్రి నారాయణ సందర్శించారు. మలేషియాలో అతి పెద్ద శానిటరీ ల్యాండ్ ఫీలింగ్ ప్రాంతంగా బుకిత్ తగర్ పేరొందింది. ఘన వ్యర్థాలను పర్యావరణానికి హాని లేకుండా శాస్త్రీయ పద్ధతిలో పూడ్చిపెట్టే విధానాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం బెర్జయ గ్రూప్ నిర్మిస్తున్న హౌసింగ్ ప్రాజెక్టులను మంత్రి పరిశీలించారు. తక్కువ ధరలో అందరికీ అందుబాటులో ఉండేలా ఇళ్లను బెర్జయ గ్రూప్ నిర్మిస్తోంది. సాయంత్రం సన్ వే, గముడా ప్రాజెక్టుల ప్రతినిధులతో మంత్రి నారాయణ సమావేశమయ్యారు. మలేషియా పర్యటన ముగించుకుని శుక్రవారం రాత్రికి మంత్రి స్వదేశానికి బయలుదేరనున్నారు.

## సీఎం చంద్రబాబు నాయకత్వంలో

# అభివృద్ధిలో దూసుకెళుతున్న రాష్ట్రం

- 67 లక్షల మంది పెన్షన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు వ్యయం
- పల్లె పండుగ ద్వారా గ్రామ గ్రామాల్లో సిమెంట్ రోడ్లు నిర్మాణం
- సూర్యఘర్ కింద రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల సోలార్ కనెక్షన్లు
- నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం రూ.6 వేల కోట్లతో సబ్ స్టేషన్లు
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



భీమవరం (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిపథంలో దూసుకుపోతోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవ సభను పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరంలో శుక్రవారం నిర్వహించారు. పెదఅమిరంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో రాష్ట్రం ముందుకు వెళ్తోందన్నారు.దేశంలో ఎక్కడాలేని విధ గా 67లక్షల మంది లబ్ధిదారులకు ఏటా సుమారు రూ.33వేల కోట్ల వ్యయంతో పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం పథకం కింద రూ.10వేల కోట్లకు పైగా నిధులను అర్హులైన తల్లుల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణం చేప ట్టడంతో పాటు డీసీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పల్లెపండుగ కార్యక్రమంద్వారా గ్రామాల్లోనూ సిమెంట్ రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు. ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ ప్రాజెక్టు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రాజెక్టు అభివృద్ధి కోసం చర్యలు చేపట్టిం దని వెల్లడించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఇతర రాష్ట్రా లకు తరలించే పరిస్థితులను సీఎం చంద్రబాబు కేంద్రంతో చర్చించి అడ్డుకున్నారని, ప్లాంట్‌ను పరి రక్షించే చర్యలు చేపట్టారని వివరించారు. పశ్చిమ గోదావరిజిల్లాలోని ఉండిమండల ఆక్వా రైతుల విజ్ఞప్తి మేరకు 16 హెచ్‌పీ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఐయినవల్లిలో 400 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టి నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ అంతరాయా లు, లో వోల్టేజ్ సమస్యలు లేని నాణ్యమైన విద్యుత్ నిరంతరాయ సరఫరాకోసం సుమారురూ.6వేల కోట్ల తో రాష్ట్ర వ్యాప్తంగా సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 20లక్షల సబ్సిడీ సోలార్ విద్యుత్ కనెక్షన్లు మంజూరయ్యాయన్నారు. వాటిలో 6 లక్షల కనెక్షన్లను ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా అందిస్తున్నామ న్నారు. పశ్చిమ గోదావరిలో సూర్యఘర్ అమలుకు రూ.257 కోట్లకు పైగా వ్యయం చేసినట్లు వెల్లడించారు.

**సంక్షేమం, అభివృద్ధి రెండు చక్రాలుగా..**

కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి అనే రెండు చక్రాలపై రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తోందని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లోనూ గుంతల రహిత రహదారులు ఏర్పాటు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎక్కడ సమస్య వచ్చినా, పరిష్కారం చూపే విధంగా ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు. రహదారులు, రవాణా రంగాల అభివృద్ధికి భారీ నిధులు కేటాయించామన్నారు. గ్రామీణ రహదారులతో పాటు రాష్ట్ర, జాతీయ రహదారుల అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. అదే విధంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, మహిళలు., అన్ని వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఆక్వా సాగు విస్తృతంగా ఉన్న నేపథ్యంలో ఆక్వా రంగ అభివృద్ధికి, పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, రాయితీలు అందిస్తున్నామని మంత్రి వివరించారు. ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ అందిస్తూ., నష్టాల నుంచి రక్షిస్తున్నామన్నారు. రాష్ట్రంలో విద్యుత్ రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. అవసరమైన చోట కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణరాజు, రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.



# ‘అరణ్యారామం’ ప్రాంగణానికి పవన్ భూమి పూజ

- రూ. 24 కోట్లతో అటవీశాఖ పరిశోధన, శిక్షణ కార్యక్రమాల పర్యవేక్షణ భవనం నిర్మాణం
- కామన్ ఫెసిలిటీ సెంటర్‌గా సేవలు
- ఇక్కడినుంచే అటవీ శాఖ పరిశోధన, శిక్షణ కార్యకలాపాలు



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖల పరిశోధన, శిక్షణ కార్యక్రమాల పర్యవేక్షణ భవనం అరణ్యారామానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. మంగళగిరిలోని ఎయిమ్స్ సమీపంలో, బ్రహ్మానంద పురంవద్ద సూమారు రూ.24కోట్ల అంచనావ్యయంతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. ఉదయం 10గంటల 30 నిమిషాలకు రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్ గారు, కందుల దుర్గేష్, అటవీశాఖ ఉన్నతాధికారులతో కలసి పవన్‌కళ్యాణ్ నూతన భవన ప్రాంగణానికి భూమి పూజచేశారు. ఈఅరణ్యారామం అటవీ, పర్యావరణ శాఖలకు సంబంధించి పరిశోధనలు, శిక్షణా కార్యక్రలాపాలతోపాటు ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల న్నింటినీ ఒకే వేదిక నుంచి సమన్వయం చేసే కామన్ ఫెసిలిటీ సెంటర్‌గా సేవలు అందించనుంది. రాష్ట్ర అటవీ పరిశోధన, శిక్షణ కార్యక్రమాలకు అరణ్యారామం వేదిక కానుంది. ‘హనుమాన్’ కార్యకలాపాలకు కమాండ్ సెంటర్‌గా, ఆంధ్రప్రదేశ్ గ్రేట్ గ్రీన్‌వాల్ కార్యక్రమానికి పర్యవేక్షణ కేంద్రంగా, పులుల సంరక్షణ, అటవీ అగ్నిప్రమాదాల నివారణ, జీవావరణ పునరుద్ధరణ, వాతావరణ స్థిరత్వం, ఎకో-టూరిజం అభివృద్ధి, డిజిటల్ పర్యావరణ పరిపాలన తదితర విభాగాలకు సమన్వయకేంద్రంగా సేవలు అందించనుంది. అధునాతన సాంకేతికత సాయంతో ప్రకృతి పరిరక్షణ ధ్యేయంగా అరణ్యారామంలో శాస్త్రీయ పరిశోధనలు జరపనున్నారు. క్షేత్రస్థాయిలో అమలుచేసే కార్యకలాపాలన్నింటినీ ఒకే చోటు నుంచి పర్యవేక్షించే పరిపాలనా కేంద్రంగా నిలవనుంది.

### హనుమాన్ గ్యాలరీల పరిశీలన

శంకుస్థాపన అనంతరం అరణ్యారామం భవన నమూనా, నిర్మిస్తున్న ప్రదేశానికి సంబంధించిన వివరాలను పవన్‌కళ్యాణ్ పరిశీలించారు. మానవ, వన్యప్రాణి ఘర్షణలను నిలువరించేందుకు తీసుకు వచ్చిన ‘హనుమాన్’ ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్స్ వివరాలతో ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను తిలకించారు. ఒక్క 2024ఏడాదిలోనే ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ 185 వన్యప్రాణి రక్షణ చర్యలు చేపట్టినట్టు అధికారులు ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్‌కి తెలియజేశారు.మరో 36 మానవ,వన్యప్రాణి సంఘర్షణ నివారణ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేసినట్టు తెలిపారు. నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, అటవీ శాఖ పీసీసీఎఫ్ పి వి చలపతిరావు,రాష్ట్ర మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, పీసీబీ చైర్మన్ డాక్టర్ పి.కృష్ణయ్య, బయో డైవర్సిటీ బోర్డ్ చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్, రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ మెంబర్ సెక్రటరీ ప్రొ.కె శరత్ కుమార్, అటవీశాఖ ఐటీ సలహాదారు పి.నాగబాబు, అటవీశాఖ ఉన్నతాధికారులు రేవతి, రాహుల్ పాండే, గుంటూరు జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ, ఎస్పీ వకుళ్ జిందాల్, ఇతర అటవీశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తి సంతృప్తి

- ఆర్థిక ఇబ్బందులున్నా మరింత మెరుగ్గా సంక్షేమం
- భారీగా పెట్టుబడులు, అభివృద్ధిలో పరుగులు
- అమలాపురంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ఘనంగా కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవ సభ



అమలాపురం (చైతన్యరథం): రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి సంక్షేమం నినాదంతో ప్రజాపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తి సంతృప్తి ఉందని డా బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ సహకార, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు మత్స్య శాఖల మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం అమలాపురంలోని కాపు కళ్యాణ మండపంలో రెండేళ్ల నమ్మకం, సంక్షేమం, అభివృద్ధి నినాదంతో జిల్లాస్థాయి విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ మహిళల హక్కుల రక్షణ, పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. కూటమి ప్రభుత్వ అధికారం మన బాధ్యతను పెంచిందన్నారు. రెండేళ్ల నమ్మకాన్ని రాబోయే మూడేళ్లలో సర్వతోముఖాభివృద్ధిగా మారుద్దామని ప్రజల మన్ననలే మనకు శ్రీరామరక్షని ప్రజా మద్దతును మరింత కూడగట్టి కూటమిని బలోపేతం చేద్దామన్నారు. ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతిపై క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలన్నారు. కూటమి నాయకత్వంతో పారదర్శక పాలనకు రెండేళు నిండాయన్నారు. కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ విజయోత్సవ సభ ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో జరుగుతున్న విజయోత్సవాల్లో భాగంగా అమలాపురంలో కూడా నిర్వహించుకుంటున్నామన్నారు. కూటమి లోని ప్రభుత్వ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, ఎంపీలకు, ఎమ్మెల్సీలకు ఆహోరాత్రులు శ్రమించిన కార్యకర్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

### ఇబ్బందులున్నా మరిన్ని సంక్షేమ పథకాలు

దేశంలోనే అత్యంత సమర్థవంతమైన, దార్శనిక నేత, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పరిపాలనా దక్షత, పేదవాడి కళ్లల్లో ఆనందం చూడాలని, కూటమి ఏర్పాటుకు వెన్నెముకగా నిలిచిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్యాగం, రాష్ట్ర సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ అశీస్సులతో రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ప్రజా జీవితాల్లో వెలుగులు నింపుతోందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు, దీపం-2 పథకం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి విప్లవాత్మక కార్యక్రమాలతో మహిళల ముఖాల్లో చిరు నవ్వులు చూశామని, సూపర్ సిక్స్ పేరిట ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం సజావుగా అమలు చేయడంతో ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తి సంతృప్తి ఉందన్నారు.

### త్వరలో గోదావరి డెల్టా ఆధునీకరణ పనులు

గోదావరి డెల్టా ఆధునీకరణకు ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారని త్వరలో ఆ పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు. ఆక్వారంగానికి కూడా కేవలం రూపాయి 50 పైసలకే రాయితీపై విద్యుత్ సరఫరా అందించిన ఘనత తమ ప్రభుత్వానికి చెందుతుందన్నారు. మహిళల హక్కులను కాపాడటం కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. కూటమి విజయం వెనుక ఉన్నది కార్య కర్తల చెమట బిందువులని వారి శ్రమకు దక్కిన గౌరవమే ఈ రెండేళ్ల పండగని పేర్కొంటూ కూటమి ప్రభుత్వం సాధించిన రెండేళ్ల ప్రగతిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో వృద్ధులు, వితంతువులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాల్సి ఉందని, పేదలకు ఇళ్ల నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపడతామని తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో సాగుతున్న ఈ సహేతుకమైన పాలనకు ప్రజల మద్దతు మరింత కూడగట్టాలని దిశానిర్దేశం చేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు డీఎస్సీ ద్వారా 16,364 పోస్టులు పారదర్శకంగా నింపడం జరిగిందన్నారు.అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకు వెళుతున్నామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

### రైతు సంక్షేమమే ధ్యేయం: మంత్రి సుభాష్

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ ప్రసంగిస్తూ రాబోయే మూడేళ్ల కాలంలో రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి వైపు నడిపించేందుకు అందరూ ఐక్యంగా పనిచేసి, కూటమి ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ నాయకత్వంలో అంతర్జాతీయంగా దేశ ప్రతిష్ట మరింత పతాక స్థాయికి చేరిందన్నారు. అధికారం మన బాధ్యతను పెంచిందన్నారు. రెండేళ్ల నమ్మకాన్ని రాబోయే మూడేళ్లలో జిల్లాను సువర్ణ జిల్లాగా మారుద్దామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా సుస్థిర స్థానం సాధిస్తోందన్నారు. ప్రజా మద్దతును మరింత కూడగట్టి కూటమిని బలోపేతం చేద్దామని సభాముఖంగా నాయకులకు, కూటమి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు కుటుంబాల భద్రత విషయంలో కూటమి ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని స్పష్టం చేశారు.

ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు ప్రసంగిస్తూ రైతుల ఆర్థిక భద్రత కోసం అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా ప్రతీ అర్హత కలిగిన రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందుతోందన్నారు. మత్స్యకార సేవలో భాగంగా రూ 20 వేలు వేట విరామ సమయంలో భృతిగా అందిస్తున్నామన్నారు.

సభకు అధ్యక్షత వహించిన స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు ప్రసంగిస్తూ చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుస్తోందన్నారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన ధాన్యం కొనుగోలు మొత్తాన్ని కూటమి ప్రభుత్వం చెల్లించిదన్నారు. అన్నదాతలకు అండగా నిలవడంతో పాటుగా రైతు శ్రమ దోపిడీకి గురికాకూడదన్న ఉద్దేశంతో ధరల స్థిరీకరణ నిధి ద్వారా అదనపు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సాగుకు అవసరమైన ఎరువుల కొరత లేకుండా చూడటంతో పాటు, రైతులు మోసపోకుండా ఉండేందుకు ప్రత్యేక యాప్ ప్రవేశపెట్టామన్నారు. గత కొద్ది రోజుల్లోనే లక్షల సంఖ్యలో ఎరువుల బస్తాలను రైతులకు సకాలంలో అందజేశామన్నారు. అన్నదాత కష్టానికి విలువ ఇచ్చేలా తమ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారన్నారు.

అంతకుముందు విజయోత్సవ సభా ప్రాంగణానికి విచ్చేసిన ఇంచార్జ్ మంత్రివర్యులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కూటమి పాలనను వివరిస్తూ ఏర్పాటుచేసిన వివిధ ప్రభుత్వ శాఖల స్టాళ్లను సందర్శించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పరిధిలో శ్రీనిధి, బ్యాంకు లింకేజీ, ఉన్నతి స్కీముల కింద రూ. 5,301.4 కోట్ల రూపాయల చెక్కును మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోశీ నైదియాదేవి, శాసనసభ్యులు దేవ వరప్రసాద్, గిడ్డి సత్యనారాయణ, బండారు సత్యానందరావు, కూటమి నాయకులు ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు పాల్గొన్నారు

## గాదె సాయికృష్ణ ఉదంతంపై...

# రాజకీయ లబ్ధికి జగన్ ఆరాటం

- **కాపు వర్గాలను రెచ్చగొట్టి లాభపడాలన్నదే ఆయన లక్ష్యం**
- **ఈ ఘటనపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న ప్రభుత్వం**
- **తప్పు చేసిన పోలీసులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమన్న సీఎం చంద్రబాబు**
- **విచారణ కొనసాగుతుండగానే జగన్ అసత్య ప్రచారం**
- **శవాల వద్ద రాజకీయాలు చేయడం ఆయనకు అలవాటే**
- **టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య**

అమరావతి (చైతన్యరథం): మునిగిపోతున్న నావలాంటి వైసీపీని నిలబెట్టుకునేందుకు ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి రోజురోజుకూ దిగజారిపోయి ప్రవర్తిస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ నదిలో కొట్టుకుపోతున్న వాడు ఒడ్డుకు చేరడానికి ఏ గడ్డిపోచ దొరికినా పట్టుకోవాలని చూసే మాదిరిగానే ప్రస్తుతం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిస్థితి కూడా ఉందన్నారు. గత ఎన్నికల్లో ఘోర పరాజయంతో సర్వస్వం కోల్పోయి, రాజకీయంగా మునిగిపోతున్న జగన్ రెడ్డి.. ఏదో ఒక రకంగా తిరిగి నిలబడేందుకు ప్రతి విషయాన్ని రాజకీయం చేస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కుల రాజకీయాలు చేస్తూ సమాజంలో అలజడులు సృష్టించాలని చూస్తున్నారంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో కాపువర్గానికి చెందిన ప్రజలు,కాపు నాయకులందరూ కూటమికి స్పష్టమైన తీర్పు ఇచ్చారు. చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని, పవన్‌కళ్యాణ్ ఆశయాలను నమ్మి కూటమికి బ్రహ్మాండమైన మెజారిటీతో అధికారాన్ని కట్టబెట్టారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని జగన్మోహన్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే కావాలనే కాపు వర్గాలను రెచ్చగొట్టేందుకు సరికొత్త అబద్ధాల రాజకీయాన్ని తెరపైకి తెచ్చారు. ఒక దురదృష్టకర సంఘటనను పట్టుకుని జగన్ రెడ్డి ఆడుతున్న నాటకాలు అసహ్యం కలిగిస్తున్నాయని వర్ల రామయ్య పేర్కొన్నారు.

**కులాల మధ్య చిచ్చుకు కుట్ర**

గాదె సాయికృష్ణ అనే యువకుడిని పోలీసులు హింసించటంలో లాకప్ డెత్ జరిగిందని, ఆ మృతదేహాన్ని తీసుకెళ్లి దహనం చేసి బూడిద కూడా దొరక్కుండా మాయం చేశారని జగన్ రెడ్డి అడ్డగోలుగా అబద్ధాలు చెప్తున్నారు. జగన్‌మోహన్ రెడ్డీ... ఎందుకు ఈ కుల రాజకీయాలు? ఎందుకు కాపు వర్గాలను రెచ్చగొడుతున్నారు? మీ రాజకీయ లబ్ధి కోసం సమాజంలో కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే ప్రజలు ఊరుకోబోరని వర్ల రామయ్య హెచ్చరించారు. సాయికృష్ణ తల్లి హైకోర్టును ఆశ్రయించి హెబియస్ కార్పస్ పిటిషన్ వేసి, ఫిర్యాదు చేయడంతో కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించింది. ప్రాథమిక చర్యల్లో భాగంగా మొదట పోలీస్ సీనియర్ అధికారులు కృష్ణలంక సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ)ని వీఆర్‌కు పంపించారు. అయితే, సింగపూర్ పర్యటన ముగించుకుని వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. పోలీస్ కమిషనర్, ఇంటెలిజెన్స్ డీజీలతో అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. వీఆర్‌కు పంపడం సరిపోదని, బాధ్యుడైన కృష్ణలంక సీఐపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించడంతో ఆయన్ను వెంటనే సస్పెండ్ చేశారు.సస్పెన్షన్‌తోనే ఆగిపోకుండా, అసలు ఏం జరిగిందో నిష్పక్షపాతంగా తేల్చడం కోసం సీనియర్ ఐపీఎస్ అధికారి అయిన ఈస్ట్ గోదావరి జిల్లా ఎస్పీకి విచారణ బాధ్యతలు అప్పగించారు. సమగ్రమైన ఇన్వెస్టిగేషన్ జరిపి త్వరలోనే రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించిన వెంటనే విచారణ ముమ్మరమైంది. కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో బాధ్యులైన వారిపై గట్టి సెక్షన్లతో కేసు రిజిస్టర్ చేశారు. క్రైమ్ నెంబర్ 107/26, సెక్షన్ 127 (బీఎన్ఎస్): రాంగ్‌ఫుల్ కన్ఫైన్‌మెంట్ (అక్రమ నిర్బంధం) కింద కేసు పెట్టారు. సెక్షన్ 103 (బీఎన్ఎస్) పాత ఐపీసీ 302 తరహాలోనే.. అత్యంత తీవ్రమైన మర్డర్ (హత్య) కేసు నమోదు చేశారు. సెక్షన్ 238 (బీఎన్ఎస్) సాక్ష్యాలను రూపుమాపాలని చూసినందుకు (స్క్రీనింగ్ ఆఫ్ ఎవిడెన్స్) కింద కూడా కేసు పెట్టారు. ఏసీపీ (అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్) దైవ ప్రసాద్‌ని ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా నియమించి, విచారణను చాలా సీరియస్‌గా ముందుకు తీసుకెళ్తున్నారు. బాధ్యులైన ఏ ఒక్క పోలీస్ అధికారిని కూడా వదిలిపెట్టేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఖరాఖండిగా చెప్పారు. చట్టబద్ధంగా కఠినమైన చర్యలు తీసుకుంటుంటే.. జగన్ రెడ్డి మాత్రం శవాల దగ్గరకు వెళ్లి మొసలి కన్నీరు కారుస్తున్నారని రామయ్య మండిపడ్డారు.



**మీ హయాంలో దమనకాండ మరిచారా..**

పెద్ద బాధ్యత గల నాయకుడిలా ఆ ఇంటికి వెళ్లి, ఆ తల్లిని పలకరించి, కన్నీళ్లు పెడుతున్న జగన్ రెడ్డీ... ఇదంతా పచ్చి డ్రామా కాదా? మొసలి కన్నీరు కాదా? అని వర్ల రామయ్య నిలదీశారు. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. తన అక్కను వేధిస్తున్నారని ప్రశ్నించినందుకు, 14 ఏళ్ల గౌడ కులానికి చెందిన బాలుడు అమర్నాథ్ గౌడ్‌ను మీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నలుగురు కలిసి పెట్రోల్ పోసి నడిరోడ్డుపై తగలబెట్టి చంపేశారు. అప్పుడు మీరు ముఖ్యమంత్రి పదవిలో ఉన్నారు కదా.. ఆ బాలుడి శవం దగ్గరకు ఎందుకు వెళ్లలేదు జగన్ రెడ్డీ? ఆ ముద్దాయిలపై యాక్షన్ తీసుకోమని ఎందుకు మాట్లాడలేదు? అప్పుడు నీ గుండె ఎందుకు ద్రవించలేదు? ఆగస్టు 15న.. స్వాతంత్ర్య దినోత్సవం రోజే గుంటూరులో నడిరోడ్డు మీద రమ్య అనే చదువుకునే కాలేజీ అమ్మాయిని కత్తితో పొడిచి కిరాతకంగా చంపేశారు. కనీసం ఆ అమ్మాయి కుటుంబాన్ని పలకరించడానికి కూడా మీకు మనసు రాలేదు. అప్పుడు మీ బాధ్యత ఎటు పోయింది? అమర్నాథ్ గౌడ్ చనిపోతే వెళ్లారు.. రమ్య చనిపోతే పలకరించారు..ఎందుకంటే అక్కడ మీకు రాజకీయ లబ్ధి లేదు! కానీ నేడు ఇక్కడ కాపు వర్గానికి అన్యాయం జరిగిపోయిందని అబద్ధాలు చెప్పి, వాళ్ళను రెచ్చగొట్టి, రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారు. మీరొక కుల రాజకీయాల కుట్రదారులు. జగన్మోహన్ రెడ్డీ... కాపు వర్గాలను రెచ్చగొట్టడానికి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నావే, మరి మీ సొంత నియోజకవర్గం పులివెందులలో నాగమ్మ అనే ఒక దళిత మహిళపై అత్యాచారం చేసి, దారుణంగా హత్య చేస్తే ఆ రోజు మీరు ఎందుకు వెళ్ళలేదు? నీ సొంత ఊరిలోనే ఒక దళిత మహిళకు అంత అన్యాయం జరిగితే, ఆ శవాన్ని చూడటానికి గానీ, ఆ కుటుంబ సభ్యులను పలకరించడానికి గానీ మీకు సమయం దొరకలేదా? అక్కడ మీకు రాజకీయ లబ్ధి దొరకదని వెళ్ళలేదా అని వర్ల రామయ్య నిలదీశారు.

**న్యాయం చేస్తామని సీఎం చంద్రబాబు హామీ**

కరోనా కష్టకాలంలో కనీసం మాస్క్ కావాలని అడిగినందుకు దళిత డాక్టర్ సుధాకర్‌ని ఏ రకంగా వేధించారో, మానసికంగా కుంగదీసి ఏ రకంగా బలవంతంగా చంపేశారో రాష్ట్ర ప్రజలందరూ చూశారన్నారు. ఆ రోజు డాక్టర్ సుధాకర్ కుటుంబ సభ్యులను పలకరించి, న్యాయం చేయడానికి జగన్ రెడ్డికి చేతులు రాలేదని, ఎందుకంటే అక్కడ ఆయనకు రాజకీయ లబ్ధి లేదని మండిపడ్డారు. వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడే మాటలు వింటుంటే సిగ్గుచేటనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరో చనిపోతే.. ఆ మృతదేహాన్ని ముందొక పోలీసు, వెనకొక పోలీసు మధ్యలో మోటార్ సైకిల్‌పై కూర్చోబెట్టుకుని తీసుకెళ్లి కాల్చేశారని అడ్డగోలు కల్పిత కథలు చెప్తారా? కావాలని కాపు వర్గాలను రెచ్చగొట్టడం కోసం, రాజకీయం కోసం ఇంత దిగజారుతారా అని వర్ల రామయ్య ప్రశ్నించారు. కాపులందరూ కూటమికి అనుకూలంగా ఉన్నారనే ఏడుపుతోనే వైసీపీ నేతలు ఈ రకమైన అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. సాయికృష్ణ కుటుంబ సభ్యులు శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిశారు. సీఎం ఈ సందర్భంగా వారికి స్పష్టమైన, నమ్మకమైన హామీ ఇచ్చారు. తప్పు చేసిన ఏ ఒక్క పోలీస్ అధికారిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదు. సాయికృష్ణ చనిపోవడానికి పోలీస్ అధికారులే కారణమని తేలితే, వాళ్లందరిపై చట్టబద్ధంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటాం. మీ కుటుంబానికి పూర్తి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఇంత సీరియస్‌గా యాక్షన్ తీసుకుంటూ.. ఒకవైపు సీనియర్ ఐపీఎస్ అధికారి (ఈస్ట్ గోదావరి ఎస్పీ), మరోవైపు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఏసీపీ దైవ ప్రసాద్‌లతో నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపిస్తుంటే, జగన్ రెడ్డి మాత్రం అబద్ధాలు చెప్తూ సమాజంలో అలజడి సృష్టించాలని చూస్తున్నారు. నేర ప్రవృత్తితో ఉన్న ఏ పోలీస్ అధికారినీ మా ప్రభుత్వం వదలదు. కాబట్టి, ప్రజలందరూ సమన్వయం పాటించాలని, జగన్ రెడ్డి ఆడుతున్న కుల రాజకీయాల ఉచ్చులో పడవద్దని కోరుతున్నాం. ప్రభుత్వం కచ్చితంగా న్యాయం చేస్తుంది, తప్పు చేసిన వాళ్లను బోనులో నిలబెడుతుందని వర్ల రామయ్య స్పష్టం చేశారు.

# క్యాంటమ్‌తో భవిష్యత్తు భేష్

- **ఏపీలో తొలి క్యాంటమ్ ఇంక్యుబేటర్‌ను ప్రారంభించిన ఏపీ టీఎస్ ఛైర్మన్ మన్నవ**
- **చండీగఢ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుకు అవగాహన ఒప్పందం**



గన్నవరం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ క్వాంటమ్ డీప్‌టెక్ ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ఈ క్రమంలో రాష్ట్రంలోని తొలి క్వాంటమ్ డీప్‌టెక్ ఇంక్యుబేటర్‌ను గన్నవరంలోని మేధా టవర్స్‌లో శుక్రవారం ప్రారంభించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. చండీగఢ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఈ ఇంక్యుబేటర్ ద్వారా డీప్‌టెక్ రంగంలో పనిచేసే స్టార్టప్‌లకు సమగ్ర సహకారం అందించనున్నారు. ముఖ్యంగా క్వాంటమ్ టెక్నాలజీ, కృత్రిమ మేధ (ఏఐ), అడ్వాన్స్‌డ్ సెమికండక్టర్లు, రోబోటిక్స్, స్పేస్ టెక్నాలజీ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల్లో పనిచేసే స్టార్టప్‌ల అభివృద్ధికి ఇది వేదికగా నిలవనుంది. శుక్రవారం రాష్ట్రంలోనే తొలి క్వాంటం ఇంక్యుబేటర్‌ను మేధాటవర్స్‌లో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చండీగఢ్ యూనివర్సిటీ వీ.ఐ జై ఇందర్ సింగ్ సందు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం చండీగఢ్ యూనివర్సిటీ బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున మయూరి టెక్ పార్క్ వేదికగా మన్నవ మోహనకృష్ణ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా క్వాంటం టెక్నాలజీ, పరిశోధన, స్టార్టప్‌ల అభివృద్ధి, నైపుణ్య శిక్షణ, ఇంక్యుబేషన్ కార్యక్రమాల్లో పరస్పర సహకారానికి మార్గం సుగమం కానుంది. అనంతరం మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... ఆవిష్కరణలు, స్టార్టప్‌ల ప్రోత్సాహంలో దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన చండీఘర్ యూనివర్సిటీతో భాగస్వామ్యం రాష్ట్ర యువతకు సువర్ణావకాశాలను అందిస్తుందని తెలిపారు. క్వాంటం ఇంక్యుబేటర్ ద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లకు ప్రపంచ స్థాయి మెంటారింగ్, అత్యాధునిక క్వాంటం కంప్యూటింగ్ వనరులు, పరిశ్రమలతో అనుసంధానం, పెట్టుబడిదారులతో భాగస్వామ్య అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి, ఐటీ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను క్వాంటం, డీప్‌టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. క్వాంటం వ్యాలీ డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ... క్వాంటం టెక్నాలజీ భవిష్యత్ ప్రపంచాన్ని నిర్దేశించే విప్లవాత్మక రంగమని, ఈ అవకాశాలను రాష్ట్ర యువత సద్వినియోగం చేసుకుని ప్రపంచ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రిరెడ్డి, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# డీఎస్సీపై మంత్రి లోకేష్ సవాల్‌కు...

# సమాధానం చెప్పే దమ్ముందా జగన్?

- ఏ తప్పూ జరక్కపోయినా నిరుద్యోగుల్లో గందరగోళమే లక్ష్యంగా జగన్, ఆయన ముఠా యాగీ
- అవినీతిపై చర్చకు రమ్మని పదే పదే సవాల్ చేస్తున్నా పారిపోతున్న వైసీపీ నేతలు
- గతంలో మంత్రిగా ఉన్నప్పుడు టీచర్ల బదిలీల పేరిట రూ.50 కోట్లు వసూలు చేసిన బొత్స
- కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల్లో ఆత్మస్థైర్యం నింపుతుంటే.. 'డబ్బులిస్తేనే ఉద్యోగాలు' అంటూ వైసీపీ విషప్రచారం
- డీఎస్సీ ఉద్యోగాల్లో ఏ ఒక్కరైనా డబ్బులిచ్చినట్లు నిరూపించగలరా?
- మెరిట్ ఆధారంగా వైసీపీకి చెందిన వందలాది మందికి, చివరికి వైవీ సుబ్బారెడ్డి దగ్గర పనిచేసే వ్యక్తికీ టీచర్ ఉద్యోగం
- డీఎస్సీపై చర్చకు జగన్‌వస్తానంటే.. ఏపీలోనైనా, ఢిల్లీ, బొంబాయి.. ఎక్కడైనా మంత్రి లోకేష్ సిద్ధం
- మీడియాతో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



అమరావతి(చైతన్యరథం): ఉపాధ్యాయ నియామక పరీక్షలు (డీఎస్సీ) అత్యంత పారదర్శకంగా జరిగి, ఎలాంటి తప్పులు,పొరపాట్లు లేకుండా నియామకాలు పూర్తయి ఏడాదికాలం గడిచిన తరువాత..గత మూడు వారాలుగా నిరుద్యోగ యువతలో గందరగోళం సృష్టించడమే లక్ష్యంగా జగన్మోహన్‌రెడ్డి, ఆయన ముఠా నానా యాగీ చేస్తోందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. లేని సమస్యను ఉన్నట్లుచూపిస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డీఎస్సీ నియామకాల్లో ఎక్కడ అవినీతి జరిగిందో, ఎక్కడ పారదర్శకత లోపించిందో రండి.. చర్చిద్దాం అని మేము పదేపదే సవాల్ చేస్తున్నా వైసీపీ నేతలు పారిపోతున్నారని ధ్వజమెత్తారు. గురువారం గవర్నర్‌కు, శుక్రవారం ఢిల్లీలో ప్రధానికి, కేంద్ర మంత్రులకు ఫిర్యాదులు చేస్తూ డ్రామాలు ఆడుతున్నారు. బొత్స సత్యనారాయణ, వైవీ సుబ్బారెడ్డి, తదితరులకు ఇప్పటికీ విజ్ఞప్తి చేస్తున్నా, డిమాండ్ చేస్తున్నా.. వాళ్లకు ఏ అభ్యర్థి పైన అయినా అనుమానాలు ఉంటే లిస్ట్ పట్టుకుని వస్తే విద్యాశాఖ, క్రీడాశాఖ అధికారులను కూర్చోబెట్టి వాళ్ల ప్రతి సందేహానికి సమాధానం చెప్పిస్తాం. అక్కడికి వస్తే వాళ్ళ డొల్లతనం, ఆరోపణలన్నీ ఫేక్ అని తేలిపోతాయనే భయంతోనే రావడం లేదని రాంగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

## లంచాల సొమ్ము పోయిందనే బొత్స అక్కసు

బొత్స సత్యనారాయణ విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు దాదాపు రూ.50 కోట్ల రూపాయలు వసూలు చేసి, 2,000 మంది ఉపాధ్యాయుల బదిలీల్లో అక్రమాలకు తెరలేపారు. ఎన్నికల కోడ్ రావడంతో ఆ బదిలీలు ఆగిపోయాయి. లోకేష్ విద్యాశాఖ మంత్రి అయ్యాక ఆ అక్రమ బదిలీలపై విచారణ జరిపి పూర్తిగా నిలిపివేశారు. వసూలు చేసిన ఆ రూ.50 కోట్లను ఉపాధ్యాయులకు, దళారులకు వెనక్కి చెల్లించాల్సిన దుస్థితి రావడం వల్లే బొత్సకు మంత్రి లోకేష్‌పై ఇంత అక్కసు, కోపం అని ఎద్దేవా చేశారు. డీఎస్సీలో ప్రశ్నపత్రాల అప్‌లోడ్ నుంచి ఫలితాల వెల్లడి వరకు ప్రతిదీ అత్యంత పారదర్శకంగా జరిగిందని స్పష్టం చేశారు. ప్రతిష్టాత్మక టాటా కంపెనీ ఆధ్వర్యంలో, అత్యంత సురక్షితమైన వాతావరణంలో ఈ ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. నిరుద్యోగులకు ప్రభుత్వ రంగంలో, ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలుకల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ వారిలో ఆత్మస్థైర్యం నింపుతుంటే.. వైసీపీ మాత్రం 'డబ్బులు ఇస్తేనే ఉద్యోగాలు వస్తాయి' అనే విషప్రచారం చేస్తూ యువత ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నారని రాంగోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

## మంచి జరుగుతుంటే చూడలేకనే..

ఇప్పటికే ఏపీపీఎస్సీ ద్వారా అనేక ఉద్యోగ నోటిఫికేషన్లు వచ్చాయి, త్వరలోనే మరో డీఎస్సీ కూడా రాబోతోంది. ఇంత మంచి జరుగుతుంటే యువతలో భయాందోళనలు సృష్టించడం వైసీపీ దుర్మార్గపు బుద్ధికి నిదర్శనం. డీఎస్సీ ఉద్యోగాలను రూ.10 లక్షలకు, రూ.15 లక్షలకు అమ్ముకున్నారని ఆరోపిస్తున్నారు కదా.. డబ్బు ఇచ్చినోడిని కానీ, తీసుకున్నోడిని కానీ ఒక్కరినైనా చూపించగలరా? ఆ సవాల్‌ను ఎదుర్కొనే దమ్ము మీకు లేదు. మీలాగా, మీ నాయకుడి లాగా అవినీతి సొమ్ము, రక్తపు కూడు తినాల్సిన మాకు అవసరం లేదు. నిరుద్యోగుల పొట్టకొట్టి, అక్రమంగా డబ్బులు వసూలు చేసి ఉద్యోగాలు ఇవ్వాల్సిన దౌర్భాగ్య స్థితి లోకేష్‌కి కానీ, తెలుగుదేశం పార్టీకి కానీ లేదు. ఈ డీఎస్సీ ద్వారా ఎంపికైన 16 వేల మందికి పైగా ఉపాధ్యాయులతో ఒక సమావేశం ఏర్పాటు చేయండి. వారంతా పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాలకు చెందినవారే. అందులో మహిళలే ఎక్కువ మంది ఉన్నారు. కావాలంటే మీ 'సాక్షి' టీవీని పంపి వాళ్లతో మాట్లాడించండి.. వాళ్ల సంతోషం ఏంటో మీకే తెలుస్తుంది. ఉద్యోగాలు సాధించిన 16 వేల మందికి పైగా కుటుంబాలు సంతోషంగా ఉంటే, మీరు మాత్రం వారి జీవితాల్లో నిప్పులు పోస్తున్నారు. ఆయా కుటుంబాల్లో నిద్రలేని రాత్రులు మిగులుస్తూ వారి గుండెల్లో గొడ్డలిపోటు పొడుస్తున్నారు. నిరుద్యోగులకు నిజమైన అన్యాయం చేస్తోంది వైసీపీ నేతలే. ఉద్యోగాలు రాని అభ్యర్థులను కూడా రెచ్చగొట్టి, భవిష్యత్తులో వారికి ఉద్యోగాలు రాకుండా చెడగొట్టాలని చూస్తున్నారని రాంగోపాల్ రెడ్డి తప్పుబట్టారు.

## లిక్కర్ కుంభకోణంపై దృష్టి మళ్లించేందుకే..

డీఎస్సీలో టీడీపీ కార్యకర్తలకే ఉద్యోగాలు ఇచ్చారని వైసీపీ నాయకుడు వైవీ సుబ్బారెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు. ఈ 16 వేల మందిలో తెలుగుదేశం పార్టీలో యాక్టివ్‌గా ఉన్న ఒక్క యువకుడికైనా అక్రమంగా ఉద్యోగం వచ్చినట్లు నిరూపించగలరా అని సుబ్బారెడ్డికి సవాల్ విసురుతున్నాం. ఈ డీఎస్సీలో వైసీపీకి చెందిన వందలాది మంది యువతీ యువకులకు మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు వచ్చాయి. చివరికి వైవీ సుబ్బారెడ్డి దగ్గర పనిచేసే వ్యక్తికి కూడా ఉద్యోగం వచ్చింది. మరి వాళ్లందరినీ ఉద్యోగాల్లోంచి తీసేద్దామా? ఎవరైనా ఒక్క రూపాయి లంచం ఇచ్చారని గానీ, కనీసం ఒక కప్పు టీ తాగించారని గానీ నిరూపించే దమ్ముందా? 2019-2024 మధ్య మీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఏ రోజైనా రాష్ట్ర అభివృద్ధి కోసమో, విభజన సమస్యల కోసమో ఢిల్లీకి వెళ్లి వినతిపత్రాలు ఇచ్చి వచ్చారా? ఈరోజు ఏ తప్పూ జరక్కపోయినా, కేవలం రాష్ట్ర ప్రభుత్వ పరువు తీయడానికే ఢిల్లీ వీధుల్లో డ్రామాలు ఆడుతున్నారు. మీరు నిజంగా ఫిర్యాదు చేయాలనుకుంటే డీఎస్సీపై కాదు.. గత ఐదేళ్లలో తిరుమలలో హిందూ ధర్మాన్ని ఏ విధంగా భ్రష్టు పట్టించారో, చుక్క నెయ్యి లేకుండా లక్షలాది లడ్డూలు తయారు చేసి భక్తులను ఎలా మోసం చేశారో దానిపై విచారణ జరపమని ప్రధానికి ఫిర్యాదు చేయండి. విశాఖ ఏజెన్సీలో లాటరైట్ పేరుతో మీ జగన్ ముఠా చేసిన కోట్లాది రూపాయల బాక్సైట్ దోపిడీపై విచారణ కోరండి. ఈ గొడవకంతటికీ అసలు కారణం డీఎస్సీ కాదు, గత ప్రభుత్వ లిక్కర్ కుంభకోణం దారులన్నీ తాడేపల్లి ప్యాలెస్ వైపు వస్తున్నాయి. ఈడీ ఒక్కొక్కరిని అరెస్ట్ చేస్తూ అసలు లబ్ధిదారుడిని తేల్చబోతోంది. దానిపై ప్రజల్లో చర్చ జరగకుండా డైవర్ట్ చేయడానికే వైసీపీ ఈ డీఎస్సీ డ్రామాలు ఆడుతోంది. డీఎస్సీ పేపర్ లీక్ అయిందని మాట్లాడుతున్నారు.. లీక్ చేస్తే అది మీరే చేయాలి. 2006లో వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కడప డీఎస్సీలో పేపర్లు లీక్ చేసి, ఓఎంఆర్ షీట్లను మీ కంట్రోల్‌లో పెట్టుకుని మోసం చేసింది మీ పార్టీ కాదా? గత ప్రభుత్వంలో జరిగిన గ్రూప్-1 కుంభకోణాలు, కాపీయింగ్‌లపై ఎందుకు నోరు మెదపరు? డీఎస్సీలో మొదట సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం మాత్రమే ప్రిలిమినరీ సెలక్షన్ లిస్ట్ పెట్టారు. సర్టిఫికెట్లు అన్నీ కూలంకషంగా పరిశీలించిన తర్వాతే ఫైనల్ మెరిట్ లిస్ట్ ఇచ్చారు. ఇందులో తప్పు ఎక్కడ జరిగింది? ఈ 16 వేల మందికి పైగా సెలక్షన్ లిస్టును తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొని మీ ఇష్టానుసారంగా దిద్ది ఉంటే, ప్రశ్నపత్రాలను మీ 'సాక్షి' ప్రింటింగ్ ప్రెస్‌లో ప్రింట్ చేసి ఇచ్చుంటే మీకు అది చాలా పారదర్శకంగా అనిపించేదేమో! ప్రశ్నలు మీ ప్యాలెస్‌లో తయారు కాలేదనే కడుపుమంటతోనే బొత్స, సుబ్బారెడ్డి ఈరోజు ఏడుస్తున్నారు. పత్రికలు, టీవీలు ఏది వాస్తవమో, ఏది అవాస్తవమో స్పష్టంగా చూపిస్తున్నాయి. తప్పు జరిగితే తప్పు అని చెప్పే మీడియా.. మీరు చేస్తున్నవన్నీ అవాస్తవాలు, తప్పుడు ప్రచారాలు కాబట్టే మిమ్మల్ని తప్పుబడుతోంది. డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో 'బ్రిడ్జ్' ఆటను పెట్టడంపై రచ్చ చేస్తున్నారు. కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ గుర్తించిన 65 ఆటల్లో 'బ్రిడ్జ్' ఒకటి. ఇది జూదం ఆట అయితే, దీనివల్ల ప్రజల మనోభావాలు దెబ్బతింటుంటే.. ఈ ఆటను రద్దు చేయమని ప్రధానికి, కేంద్ర క్రీడామంత్రికి ఉత్తరం రాయండి. అంతేగానీ, 2020 నాటి కేంద్ర ప్రభుత్వ క్రీడా పాలసీ ప్రకారం మేము అమలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లుతారా అని రాంగోపాల్ రెడ్డి ప్రశ్నించారు.

## గోబెల్స్ వారసుల్లా వైసీపీ నేతలు..

హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్ల అమలుపై విద్యాశాఖ, క్రీడాశాఖ అధికారులు పాయింట్ టు పాయింట్ స్పష్టంగా సమాధానం చెప్పారు. కానీ మీరు మాత్రం చెవుల్లో పాదరసం పోసుకుని, ఏమీ వినపడని చెవిటివారిలా ప్రవర్తిస్తే ఎవరూ ఏమీ చేయలేరు. మొదట నవీన్ అన్నారు, తర్వాత ఐదారుగురు క్రీడాకారులు అన్నారు.. అవన్నీ ఫేక్ అని తేలిపోయాయి. గతంలో మీ వార్డు సచివాలయ ఉద్యోగాల్లో గ్రామీణ క్రీడల్లో పాల్గొన్న వాళ్లకు, సరైన బ్యాకప్ సర్టిఫికెట్లు లేని వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చారు. ఆ 2,300 మంది లిస్టును మీ మొఖాన కొట్టేసరికి ఆ ఆరోపణలను పక్కన పెట్టేశారు. చివరికి చేసేదేం లేక కులం కార్డు ఎత్తారు. పనికిమాలిన వాళ్లతో ఇంటర్వ్యూలు ఇప్పించారు. స్పోర్ట్స్ కోటాలో కేవలం 9 మంది కమ్మ సామాజికవర్గం వారికి ఉద్యోగాలు వస్తే.. విజయ్ కుమార్ లాంటి మాజీ ఐఏఎస్ అధికారులతో మొత్తం వాళ్లకే ఇచ్చేశారంటూ అడ్డగోలుగా దుష్ప్రచారం చేయించారు. ఆ అబద్ధం కూడా నిగ్గు తేలడంతో నోళ్లు మూతపడ్డాయి. గవర్నర్ దగ్గరికి, ఢిల్లీ వీధుల్లోకి వెళ్లి మీరు ఎన్ని రచ్చలు చేసినా నిరుద్యోగ యువత ఆత్మస్థైర్యం కోల్పోదు. మీకున్న అవలక్షణాలన్నీ మాకు అంటగట్టాలని చూస్తున్నారు. ఒక అబద్ధాన్ని పదే పదే చెప్తే నిజమవుతుందనే 'గోబెల్స్' సూత్రాన్ని వంటపట్టించుకున్న మీరు.. ఏపీలో గోబెల్స్ వారసులుగా మిగిలిపోయారు. నిజంగా అన్యాయం జరిగితే మీతో పాటు ఒక్క పదిమంది అభ్యర్థులైనా గవర్నర్ దగ్గరికో, రాష్ట్రపతి దగ్గరికో వచ్చేవారు కదా? ఎందుకు రావడం లేదు? మిమ్మల్ని నమ్మి వస్తే భవిష్యత్తులో ఉద్యోగాలు రాకుండా చేయడానికి, తమను తప్పుడు పనులకు వాడుకోవడానికే మీరు చూస్తున్నారని నిరుద్యోగ ఉపాధ్యాయులకు బాగా అర్థమైంది. అందుకే ఉద్యోగం రాని వాళ్లు కూడా మీ ఆలోచనలను గ్రహించి మీకు దూరంగా ఉంటున్నారని రాంగోపాల్ రెడ్డి చురకలు అంటించారు.

## ఎక్కడైనా.. ఎప్పుడైనా చర్చకు సిద్ధం..

రాష్ట్రంలో ఎన్నో సమస్యలున్నా వాటి గురించి మాట్లాడరు. పొద్దున లేస్తే ఓన్లీ డీఎస్సీ, డీఎస్సీ అంటూ మంత్రి లోకేష్‌ని టార్గెట్ చేయడమే లక్ష్యంగా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారు. చర్చకు సిద్ధంగా ఉన్నామని మంత్రి లోకేష్ ఎప్పుడో చెప్పారు. లోకేష్ సవాల్ విసిరితే బియ్యం దొంగ, గోడౌన్ దొంగ పేర్నినాని కాదు రావాల్సింది.. మీ జగన్మోహన్ రెడ్డి వస్తానంటే.. ఆంధ్రప్రదేశ్‌లో అయినా, ఏపీ బయట అయినా, ఢిల్లీ లేదా బొంబాయిలో ఒక పెద్ద అనలిస్ట్ సమక్షంలో చర్చ పెడదాం, రమ్మని జగన్‌ను ఒప్పించండి. మేము మా లోకేష్‌ని తీసుకొస్తాం. బొత్సకు, పేర్ని నానికి, రోజు అరిచే వాళ్లకు ఇదే మా సూటి సవాల్. మేము ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధంగా ఉన్నాం. మీరు ఏ స్థాయి వ్యక్తులను పంపిస్తారో ప్లేస్, టైమ్, పేర్లు చెప్పండి.. అదే స్థాయి వ్యక్తులను మేము పంపుతాం. మీ మాజీ మంత్రులు వస్తే.. మా మాజీ మంత్రులు వస్తారు. మీ జగన్ వస్తే.. మా లోకేష్ వస్తారు. మీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వస్తే.. మా వాళ్లు వస్తారు. చివరికి మీ గ్రామ, మండల అధ్యక్షులు వస్తే.. మా వాళ్లనూ పంపిస్తాం. ఈ సవాల్‌కు మేము ఎప్పుడూ సిద్ధమే, మీరు సిద్ధంగా ఉన్నారో లేదో చెప్పండి. తాడేపల్లిలోని మీ పార్టీ ఆఫీసులో కూర్చొని చర్చిద్దామన్నా మాకేమీ ఇబ్బంది లేదు. మీరెంత మంది వస్తారో ఆ లిస్ట్ ఇవ్వండి.. మా వాళ్లు అంతమంది వచ్చి మీ ఆఫీసులోనే కూర్చొని చర్చిస్తారు. అధికారులను ముందర పెట్టుకొని చర్చిద్దామంటే సచివాలయానికి పోదాం. మీరొక లేఖ పెట్టండి, మేమొక లేఖ పెడతాం. టైమ్ ఫిక్స్ చేస్తే విద్యాశాఖ, క్రీడాశాఖ అధికారుల ముందు మీ అనుమానాలన్నీ నివృత్తి చేస్తాం. లేదు మీడియా ముందు చర్చిద్దామంటే చర్చిద్దాం.. మేము మొన్న మీడియా సమక్షంలో చర్చ పెట్టి, తిరుపతి ప్రెస్ క్లబ్‌కు రమ్మని పిలిచాం. మీ వైసీపీ తరపున చర్చించడానికి భూమన కరుణాకర్ రెడ్డినో లేదా చిత్తూరు జిల్లాకు చెందిన మీ పార్టీ ఎమ్మెల్సీలనో పంపించాల్సింది కదా! మా వైపు నుంచి ఎమ్మెల్సీ శ్రీకాంత్, శాప్ చైర్మన్ రవినాయుడు ప్రెస్ క్లబ్‌కు వెళ్లారు. మరి మీకున్న చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాల వైసీపీ ఎమ్మెల్సీలను ఎందుకు పంపించలేదు? సమాధానం చెప్పలేకే కదా మీరు పారిపోయింది. ఇప్పటికైనా మించిపోయింది లేదు. రేపైనా, ఎల్లుండైనా, 10 రోజులకైనా సరే మీరు చర్చకు రెడీగా ఉంటే చెప్పండి.. మేం సిద్ధం. ప్రశాంతమైన వాతావరణంలో, ఎవరూ లేకుండా కేవలం మీడియాను మాత్రమే రిక్వెస్ట్ చేసి ఈ చర్చను లైవ్ టెలికాస్ట్ చేయిద్దాం.. వాస్తవాలు ఏంటో ప్రజల ముందే నిగ్గు తేలుద్దాం. అంతే తప్ప.. "మేము నిజాలు తేల్చడానికి సిద్ధంగా లేము, చర్చకు రాము, కేవలం అల్లరి చేస్తూ కూర్చుంటాం" అంటే మాత్రం కుదరదు. మీ నాటకాలు చూస్తూ ఊరుకోవడానికి నిరుద్యోగులు సిద్ధంగా లేరు. వైసీపీ తీరుపై యువత తిరగబడటం ఖాయం, జాగ్రత్త అని రాంగోపాల్ రెడ్డి హెచ్చరించారు.

## అసెంబ్లీకి రండి.. చర్చిద్దాం

జగన్మోహన్ రెడ్డికి నేను స్పష్టంగా చెప్తున్నా.. రానున్న వర్షాకాల సమావేశాల్లో మీరు అసెంబ్లీకి రండి. డీఎస్సీ లో ఎక్కడ తప్పు జరిగింది? ఎక్కడ అన్యాయం జరిగిందో లిస్ట్ పట్టుకొచ్చి సభలో ప్రశ్నించండి. మా ప్రభుత్వం దానికి దీటుగా సమాధానం చెబుతుంది. మీకు శాసనమండలి లో ఎమ్మెల్సీలు ఉన్నారని అక్కడ రచ్చ చేయడం కాదు, కేవలం 11 మంది ఉన్నా సరే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడండి. మిమ్మల్ని ప్రజలు ఎన్నుకున్నది ఇందుకే. డీఎస్సీ అనుమానాలపై విద్యాశాఖ మంత్రి లోకేష్ ఒక రోజు కాదు, రెండు రోజులైనా సరే పాయింట్ టు పాయింట్ మీకు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. కానీ ఆ సవాల్‌ను ఎదుర్కోవడానికి మీకు ధైర్యం లేదు. మేము ఎంత అరిచి చెప్తున్నా, అధికారులు అన్ని వివరాలు బయటపెడుతున్నా వైసీపీ నేతలకు ఏమీ వినపడటం లేదని మండిపడ్డారు. ఇది సరిగ్గా 'చెవిటోని ముందు శంఖం ఊదినట్లు' ఉందని ఎద్దేవా చేశారు. వినే ఓపిక, నిజాలను గ్రహించే శక్తి లేనట్లు నటిస్తూ, చెవుల్లో పాదరసం పోసుకుని కూర్చున్న వారిని ఆ భగవంతుడు కూడా రక్షించలేడన్నారు. వైసీపీ నాయకులు ఇప్పటికైనా బురదజల్లే రాజకీయం పక్కనబెట్టి, చర్చల సవాల్‌కు సిద్ధం కావాలని రాంగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.

# భూ హక్కుల పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా ఏపీ

- రెండేళ్లలో రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు
- భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం
- రిజిస్ట్రేషన్లకు డిజిటల్ భద్రత
- ప్రజల ఆస్తులకు సంపూర్ణ భద్రత కూటమి ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఉద్ఘాటన



అమరావతి (చైతన్యరథం): భూములపై ప్రజల హక్కులను పరిరక్షించడంలో దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖల మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. ప్రజల ఆస్తులకు సంపూర్ణ భద్రత కల్పించడమే లక్ష్యంగా రెండు సంవత్సరాల్లో రెవిన్యూ శాఖలో విప్లవాత్మక సంస్కరణలను అమలు పర్చామన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం ప్రచారం విభాగంలో పాత్రికేయులతో మంత్రి మాట్లాడుతూ గత రెండేళ్లలో రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖల పరంగా అమలు చేసిన పలు సంస్కరణలు, సాదించిన ప్రగతిని వివరించారు.

ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో భూ పరిపాలన వ్యవస్థను సమూలంగా ఆధునీకరించి, ప్రజల హక్కులకు సంపూర్ణ భద్రత, సేవల్లో పారదర్శకత, రికార్డులలో కచ్చితత్వం, పెట్టుబడులకు అనుకూలమైన భూ పరిపాలనను అందించే దిశగా కూటమి ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందన్నారు.

ప్రజల ఆస్తులను రక్షించడం, భూ హక్కులను శాశ్వతంగా భద్రపరచడం, సాంకేతికత ఆధారిత సేవలను అందుబాటులోకి తీసుకురావడం, భూ వివాదాలను తగ్గించడం, పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంపొందించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యుత్తమ, పారదర్శక, ప్రజా అనుకూల భూ పరిపాలన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

గత ప్రభుత్వ హయాంలో భూముల యాజమాన్య హక్కులపై ప్రజల్లో ఏర్పడిన అనిశ్చితి, ఆందోళనలు, సందేహాలను పూర్తిగా తొలగించి, భూమిపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తోందన్నారు. భూమి అనేది సామాన్యుడి జీవితకాల శ్రమకు ప్రతీకగా నిలిచే అమూల్యమైన ఆస్తి అని, ఆ ఆస్తికి చట్టపరమైన రక్షణ కల్పించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మంత్రి స్పష్టం చేశారు.

### రాష్ట్రవ్యాప్తంగా రీ-సర్వేకు నూతన దిశ...

రాష్ట్రంలో గతంలో చేపట్టిన రీ-సర్వే ప్రక్రియపై రైతులు, భూయజమానులు, ప్రజల నుంచి వచ్చిన వేలాది ఫిర్యాదులు, అభ్యంతరాలను ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణించిందన్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల వారీగా సమీక్షలు నిర్వహించి, ప్రజల అభిప్రాయాలు సేకరించి, ప్రతి గ్రామంలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి నెల 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరిస్తున్నామని చెప్పారు.

రీ-సర్వేలో భాగంగా భూయజమానుల సమక్షంలో సరిహద్దుల నిర్ధారణ, గ్రామస్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణ, అభ్యంతరాల పరిష్కారం, భూ రికార్డుల ధృవీకరణ, తుది ఆమోద ప్రక్రియ తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి వివరించారు.

### వివాదాల పరిష్కార దిశగా చర్యలు...

గతంలో పెండింగ్‌లో ఉన్న వేలాది భూ వివాదాల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2.04 లక్షల ఎకరాలకు సంబంధించిన భూ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి జిల్లా స్థాయి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశామని వెల్లడించారు.

24 లక్షల పైగా పట్టాదారు పాస్‌బుక్కుల జారీ...

భూ హక్కుల భద్రతకు అత్యంత కీలకమైన పట్టాదారు పాస్‌బుక్కుల జారీ ప్రక్రియను వేగవంతం చేశామని తెలిపారు. ఇప్పటివరకు 24 లక్షల పైగా కొత్త పట్టాదారు పాస్‌బుక్కులు జారీ చేశామని, త్వరలోనే అదనంగా 1.90 లక్షల పట్టాదారు పాస్‌బుక్కులు పంపిణీ చేయనున్నామన్నారు. క్యూ ఆర్ కోడ్ ఆధారిత ఆధునిక భద్రతా వ్యవస్థతో ఈ పాస్‌బుక్కులను రూపొందించడం వల్ల నకిలీలకు పూర్తిగా చెక్ పడుతుందని వివరించారు.

### డిజిటల్ భూ భద్రతలో దేశంలోనే అత్యాధునిక వ్యవస్థ...

భూములపై అక్రమ రిజిస్ట్రేషన్లు, నకిలీ లావాదేవీలు, రికార్డుల ట్యాంపరింగ్‌కు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయడంతో పాటు భూ యజమానుల హక్కులకు అత్యున్నత భద్రత కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక సాంకేతికత ఆధారిత పలు సంస్కరణలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా భూ యజమాని స్పష్టమైన అనుమతి లేకుండా ఎటువంటి ఆస్తి బదిలీ లేదా రిజిస్ట్రేషన్ జరగకుండా "డిజటల్ లాకింగ్" వ్యవస్థను ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఓటీపీ ఆధారిత ధృవీకరణను తప్పనిసరి చేయడం ద్వారా భద్రతను మరింత బలోపేతం చేశామని చెప్పారు. ప్రజలకు సేవలను మరింత సులభతరం చేసే దిశగా వాట్సాప్ ఆధారిత సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి, మ్యుటేషన్ దరఖాస్తులు, భూ వివరాల ధృవీకరణ, వివిధ సేవల స్థితి తెలుసుకునే సౌకర్యాలను కల్పిస్తున్నామని మంత్రి వెల్లడించారు.

### ఆటో మ్యుటేషన్ వ్యవస్థ అమలు...

రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే మ్యుటేషన్ కూడా స్వయంచాలకంగా జరిగేలా ఆటో మ్యుటేషన్ వ్యవస్థను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నామని తెలిపారు. దీంతో ప్రజలు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదన్నారు.

### రిజిస్ట్రేషన్ శాఖలో సమూల మార్పులు...

గత రెండేళ్లలో రిజిస్ట్రేషన్ శాఖను పూర్తిస్థాయిలో సాంకేతికత ఆధారిత, పారదర్శక మరియు ప్రజా అనుకూల సేవా వ్యవస్థగా తీర్చిదిద్దామని మంత్రి తెలిపారు. సేవల సరళీకరణతో పాటు భద్రత, వేగం, విశ్వసనీయతకు ప్రాధాన్యతనిస్తూ ఆన్‌లైన్ సేవలు, డిజిటల్ డాక్యుమెంట్ నిల్వ, ఆధార్ మరియు బయోమెట్రిక్ ధృవీకరణ, ఓటీపీ ఆధారిత భద్రతా వ్యవస్థలు, డిజిటల్ ఆర్కైవింగ్ వంటి సంస్కరణలను అమలు చేశామని పేర్కొన్నారు. అదేవిధంగా రికార్డుల భద్రతను మరింత పటిష్టం చేయడానికి బ్లాక్‌చెయిన్ సాంకేతికత ఆధారిత భద్రతా చర్యలను ప్రవేశపెట్టి, భూ, ఆస్తి లావాదేవీలను మరింత సురక్షితంగా, పారదర్శకంగా మార్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి వెల్లడించారు.

### భూ మాఫియాపై కఠిన చర్యలు...

రాష్ట్రంలో భూ ఆక్రమణలు, నకిలీ పత్రాల సృష్టి, ప్రభుత్వ భూముల దుర్వినియోగం, నకిలీ పట్టాలు, భూ మాఫియా కార్యకలాపాలపై ప్రభుత్వం ఏమాత్రం రాజీ పడకుండా కఠిన చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. భూ రికార్డుల అక్రమ మార్పులు, మోసపూరిత లావాదేవీలకు పాల్పడినవారిపై చట్టపర మైన చర్యలు వేగవంతం చేయడంతోపాటు ఇప్పటికే పలు కేసుల్లో సీఐడీ విచారణలు ప్రారంభించామని, పలువురు నిందితులను అరెస్టుచేశామని వెల్లడించారు. ఈ వ్యవహారాల్లో ప్రమేయం ఉన్న ఒక డిప్యూటీ కలెక్టర్ సహా పలువురు అధికారులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజల భూములు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం కఠిన వైఖరితో వ్యవహరిస్తోందని, ప్రస్తుతం మరిన్ని కేసులు విచారణలో ఉన్నాయని, తప్పు చేసిన వారెవరైనా చట్టం దృష్టి నుండి తప్పించుకోలేరని మంత్రి స్పష్టం చేశారు.

### పెట్టుబడులకు అనుకూల భూ పరిపాలన...

భూ రికార్డుల పారదర్శకత, సాంకేతికత ఆధారిత భూ పరిపాలన, వేగవంతమైన అనుమతుల వ్యవస్థ, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాల కారణంగా రాష్ట్రంపై దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారుల విశ్వాసం గణనీయంగా పెరిగిందని మంత్రి తెలిపారు. గత రెండేళ్లలో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ఇప్పటికే రూ.11.00 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు గ్రౌండ్ అవ్వగా, తద్వారా 10 లక్షలకుపైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ కంపెనీల ఏర్పాటు కోసం రెవిన్యూ శాఖ పరిశ్రమల శాఖకు 12,142 ఎకరాలు, రెన్యువబుల్ ఎనర్జీ కంపెనీలకు 40 వేల ఎకరాలు, పర్యాటక రంగానికి 470 ఎకరాలను కేటాయించినట్లు మంత్రి తెలిపారు. స్పష్టమైన భూ రికార్డులు, వివాదరహిత భూముల లభ్యత, పారదర్శక భూ పరిపాలన మరియు పెట్టుబడిదారులకు ప్రభుత్వం కల్పిస్తున్న భరోసా రాష్ట్రాన్ని పెట్టుబడులకు అత్యంత ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు.

### పర్యాటక, పారిశ్రామికాభివృద్ధికి భూసంస్కరణలు...

పర్యాటకం, పరిశ్రమలు, ఐటీ, మౌలిక వసతుల అభివృద్ధి కోసం భూ సంబంధిత అనుమతుల ప్రక్రియను సరళీకరించామని మంత్రి తెలిపారు. విశాఖపట్నం, తిరుపతి, అమరావతి, శ్రీకాకుళం, అనంతపురం తదితర ప్రాంతాల్లో భారీ పెట్టుబడులకు అనువైన భూ వనరుల మ్యాపింగ్ పూర్తయిందన్నారు.

### ప్రజల భూమి - ప్రజల హక్కు...

భూమిపై యాజమాన్య హక్కు సంపూర్ణంగా ప్రజలదేనని, ప్రభుత్వానికి ఎటువంటి యాజమాన్య హక్కు ఉండదని మంత్రి స్పష్టం చేశారు. గతంలో ప్రజల్లో భయాందోళనలు కలిగించిన భూ చట్టాలను కూటమి ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసి ప్రజల హక్కులను పరిరక్షించిందన్నారు.

### భవిష్యత్ కార్యాచరణపై ప్రత్యేక దృష్టి...

భవిష్యత్ కార్యాచరణలో భాగంగా రాష్ట్రంలో భూ పరిపాలనను మరింత పారదర్శకంగా, సాంకేతికత ఆధారితంగా, ప్రజా కేంద్రితంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వం అమలు చేయనుందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపించడం, రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో 100 శాతం పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ పూర్తి చేయడం, ప్రతి రిజిస్ట్రేషన్ లావాదేవీకి పూర్తి డిజిటల్ భద్రత కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అలాగే ఆటో మ్యుటేషన్ వ్యవస్థను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించడంతో పాటు, అన్ని భూ రికార్డులను డిజిటల్ లాకింగ్ వ్యవస్థ పరిధిలోకి తీసుకువచ్చి యాజమాన్య హక్కులకు మరింత భద్రత కల్పించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సేవలను పూర్తిగా పేపర్‌లెస్ విధానంలోకి తీసుకువచ్చి, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, అవినీతి రహిత సేవలను అందించడం ద్వారా దేశంలోనే అత్యుత్తమ భూపరిపాలన నమూనాగా ఆంధ్రప్రదేశ్‌ను నిలబెట్టడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు.

సీసీఎల్ఏ జి. జయలక్ష్మి, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ ఐజీ డా.బి.ఆర్. అంబేద్కర్, సర్వే అండ్ సెటిల్‌మెంట్స్ శాఖ సంచాలకులు ఆర్.కూర్మనాథ్, సీసీఎల్ఏ జాయింట్ సెక్రటరీ టి.ఎస్.చేతన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మను దర్శించుకున్న మంత్రి కందుల దుర్గేష్

విజయవాడ (చైతన్యరథం): ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారిని, దుర్గా మల్లేశ్వర స్వామిని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో, మంగళవాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి దుర్గేష్ అమ్మవారిని దర్శించుకుని, దేవేరి కృపాకటాక్షాల కోసం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు అమ్మవారి శేషవస్త్రం, చిత్రపటం, తీర్థప్రసాదాలను అందించి, వేదాశీర్వచనం పలికారు. జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా మంత్రి ప్రార్థించారు.

పూజా కార్యక్రమాల అనంతరం, ఇంద్రకీలాద్రిపై భక్తుల సౌకర్యార్థం జరుగుతున్న వివిధ ఆధ్యాత్మిక, మౌలిక వసతుల అభివృద్ధి పనుల గురించి ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.



# పవన్ మానవతా చర్యపైనా రాజకీయమా?

- వైసీపీ మానవత్వం లేని పార్టీ.. కక్షసాధింపు ధోరణే వారి నైజం
- అరుదైన వ్యాధితో బాధపడుతున్న అబ్బాయిని పరామర్శించడంపైనా నీచ విమర్శలా
- సమాజం చీదరించుకునేలా పేర్ని నాని తీరు
- గాదె సాయికృష్ణ కేసులో కఠిన చర్యలు
- పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



విజయవాడ (చైతన్యరథం): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మానవత్వాన్ని మరిచి రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న తెలంగాణలోని హనుమకొండకు చెందిన అబ్బాయి కోరిక మేరకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన పరామర్శను కూడా రాజకీయాలకు వాడుకోవడం అమానవీయ రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. విజయవాడలోని బెర్మ్ పార్క్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలను మంత్రి దుర్గేష్ తీవ్రంగా ఖండించారు.

చిన్నారి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని జనసేనాని పవన్ కల్యాణ్ స్వయంగా వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారని, వ్యక్తిగతంగా సహాయం చేయడానికి కూడా ముందుకొచ్చారని తెలిపారు. అలాంటి మానవతా చర్యను సైతం విమర్శించడం రాజకీయ సంస్కారం లేకపోవడాన్ని చూపుతోందన్నారు. రాజకీయంగా విమర్శలు చేయవచ్చుని, కానీ ఒక చిన్నారి ఆరోగ్య సమస్యను కూడా రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం దుర్మార్గమని వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలు ప్రతి ఒక్కరినీ బాధించేలా ఉన్నాయని, వైసీపీ మానవత్వం లేని పార్టీ అని, కక్షసాధింపు ధోరణే వారి నైజం అన్నారు. సంస్కార హీనత్వం ఉన్న వ్యక్తి పేర్నినాని అని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో పేర్ని నాని వ్యాఖ్యలను ప్రజలకు చీదరించుకునే పరిస్థితి వస్తుందని అన్నారు.

### గుడివాడ వ్యాఖ్యలు దారుణం

మరో మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మహిళా హోంమంత్రి అనితపై చేసిన వ్యాఖ్యలు కూడా తీవ్రంగా ఖండించాల్సినవేనని పేర్కొన్నారు.మహిళలకు పూర్తిస్థాయిలో స్వేచ్ఛ ఉందని, మహిళలకు సమాన హక్కులు, గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ నాయకుడిపైనా ఉందని మంత్రి అన్నారు. హోంమంత్రి అనిత సమర్థవంతంగా పనిచేస్తూ రాష్ట్రంలో జరిగే ప్రతి ఘటనపై వెంటనే స్పందిస్తున్నారని, తక్షణమే ఘటనాస్థలాలను సందర్శించి బాధితులను పరామర్శిస్తున్నారని, అయినప్పటికీ ఆమె వేష ధారణపై వ్యక్తిగత విమర్శలు చేయడం బాధాకరమన్నారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు సంయమనం పాటించాలని సూచించారు.

### సాయికృష్ణ అదృశ్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు

విజయవాడకు చెందిన సాయికృష్ణ అదృశ్యం కేసుపై ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఆరోపణలు వచ్చిన వెంటనే సంబంధిత సీఐ నాగరాజును సస్పెండ్ చేయడంతో పాటు విచారణ అధికారిని నియమించడం ద్వారా ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించిందన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని, ఎవరైనా తప్పు చేసినట్లు తేలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కేసును రాజకీయ లబ్ది కోసం ఉపయోగించుకోవడం, కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేయడం, అవసరం లేని విషయాలు రాద్ధాంతం చేయడం సమాజానికి మంచిది కాదన్నారు.దర్యాప్తు సంస్థలు అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నాయని, వాస్తవాలు త్వరలోనే వెలుగులోకి వస్తాయని మంత్రి తెలిపారు. ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వైసీపీకి ఎదుగుదల లేకుండా ప్రజలే చేస్తారని విమర్శించారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం

- సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం
- కూటమి పాలనలో రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు పయనిస్తోంది
- విశాఖకు ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థలను తీసుకువస్తున్నాం
- పోలవరం ఎడమ కాలువ ద్వారా ఈ ఏడాదిలోనే విశాఖకు తాగునీరు
- మహిళా మంత్రులపై వ్యక్తిగత విమర్శలు సరికాదు
- రాష్ట్ర అభివృద్ధి కోసం పరిపాలనా దక్షత కలిగిన సీఎం చంద్రబాబు నాయకత్వం సుదీర్ఘ కాలం ఉండాలి
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



విశాఖ (చైతన్యరథం): డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం విశాఖలోని ఏయూ కన్వెన్షన్ హాల్లో జరిగిన కూటమి రెండేళ్ల పాలన విజయోత్సవ సభలో విశాఖ జిల్లా ప్రజాప్రతినిధులతో కలసి జిల్లా ఇంచార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తున్నాం. సామాజిక భద్రతా పెన్షన్లను పెంచి లబ్ధిదారులకు అందిస్తున్నాం. తల్లికి వందనం' పథకం కింద అర్హులైన ప్రతి విద్యార్థికి ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నాం. 'స్త్రీ శక్తి', 'దివ్యాంగ శక్తి' వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం. డీఎస్సీ నియామకాలపై జరుగుతున్న దుష్ప్రచారం సరికాదు. రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు పయనిస్తోంది. జగన్ రుషికొండ భవనాల నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగం చేశారు. ఆ ఆస్తులను ప్రజలకు ఉపయోగపడే విధంగా వినియోగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. విశాఖ ప్రజలు అభివృద్ధిని ఆదరించే గొప్ప మనస్తత్వం కలిగిన వారు. విశాఖకు ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థలను తీసుకువస్తున్నాం. నగర ఆర్థిక ప్రగతికి బలమైన పునాదులు వేస్తున్నాం. పెట్టుబడులను ఆకర్షించేందుకు పార్టనర్‌షిప్ సమ్మిట్ నిర్వహించాం. యోగాంధ్ర వంటి భారీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాం. విశాఖ ఉక్కు కర్మాగార పరిరక్షణలో ప్రభుత్వం కీలక పాత్ర పోషించింది. రైల్వే జోన్ సాధన రాష్ట్రానికి మరో ప్రధాన విజయం. అభివృద్ధి లక్ష్యాల సాధనకు ప్రభుత్వం కంకణబద్ధంగా పనిచేస్తోంది. మహిళా మంత్రులపై వ్యక్తిగత విమర్శలు చేయడం, కించపరచడం సమంజసం కాదు. గత రెండేళ్లలో విశాఖలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలయ్యాయి. అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాల నిర్వహణతో విశాఖ ఖ్యాతి మరింత పెరిగింది. పోలవరం ఎడమ కాలువ ద్వారా ఈ ఏడాదిలోనే విశాఖకు తాగునీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. గూగుల్ మెగా డేటా సెంటర్ వంటి భారీ పెట్టుబడులు విశాఖకు రావడం గర్వకారణం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'గా మార్చే విధంగా సంస్కరణలు చేపడుతున్నాం. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం పరిపాలనా దక్షత కలిగిన సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వం కొనసాగాల్సిన అవసరం ఉంది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల విజయానికి ప్రజల సహకారం ఇదే విధంగా కొనసాగించాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కోరారు.

## ఐ అండ్ పీఆర్ జాయింట్ డైరెక్టర్‌గా ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్ బాధ్యతల స్వీకరణ



విజయవాడ (చైతన్యరథం): సమాచార పౌర సంబంధాల శాఖ (ఐ అండ్ పీఆర్) యింట్ డైరెక్టర్‌గా ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ కమిషనరేట్‌లో శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్.విశ్వనాథన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిపుష్పగుచ్ఛం అందజేశారు. ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్‌కు సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ శుభాకాంక్షలు తెలియజేసి, నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

ఈ సందర్భంగా ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ... రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ మార్గనిర్దేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా చేరవేసేందుకు వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా సమర్థవంతమైన ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్ 1987 జూన్ 2న సమాచార పౌర సంబంధాలశాఖలో చేరారు. గత 39 సంవత్సరాలుగా శాఖలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తూ కడప, చిత్తూరు, అనంతపురం, ఖమ్మం, ప్రకాశం, నెల్లూరు, విజయవాడ, దక్షిణ జిల్లాల్లో సేవలందించారు. ఆయా జిల్లా ల్లో విధులు నిర్వహించిన సమయంలో జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకొని సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొందారు.

## రాష్ట్రంలో భిన్న వాతావరణం

- నేడు కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు
- మరికొన్ని ప్రాంతాల్లో మండనున్న ఎండ

అమరావతి (చైతన్యరథం): తూర్పు విదర్భ నుండి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా తమిళనాడు వరకు ద్రోణి విస్తరించి కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో శనివారం అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు,మరోవైపు కొన్నిచోట్ల ఎండ ప్రభావం చూపేఅవకాశం ఉందన్నారు. శనివారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, శ్రీసత్యసాయి,వైఎస్సార్ కడప,అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరువర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. అలాగే మిగతా జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈదురు గాలులు,ఉరుములతో వర్షం పడే సమయంలో ప్రజలు చెట్లకింద,భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడొద్దని సూచించారు. వర్షపు గాలుల వల్ల ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగి పడి ఉంటే వాటిని గమనిస్తూ వీలైనంత దూరంగా ఉండాలన్నారు. ఆకాశం మేఘావృతమై ఉరుములు వినిపించిన వెంటనే పొలాల్లో పనిచేసే రైతులు, శ్రామికులు, పశుకాపరులు మరింత అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు.



# నాసిరకం మందుల చెలామణిపై ఉక్కుపాదం

- గత రెండేళ్లలో ఎంతో పురోగతి, అయినా అలసత్వం వద్దు
- ఉదాసీనంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవు
- ఏడాదికి 13వేల నమూనాల సేకరణ జరగాలి
- అధికారులకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ స్పష్టీకరణ
- విజయవాడలో ఘనంగా కొత్త స్టేట్ డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభోత్సవం



విజయవాడ (చైతన్యరథం): ప్రాణాధార మందుల్లో నాసిరకాలను సకాలంలో గుర్తించి, వాటి విక్రయాలను నిరోధించడంలో విజయవాడలోని రాష్ట్ర ఔషధ పరీక్ష ప్రయోగాశాల కీలక పాత్ర పోషించబోతుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. గడిచిన రెండేళ్లలో కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలవల్ల మార్కెట్ లోని మందుల దుకాణాలు, తయారీ సంస్థల నుంచి సేకరించే మందుల శాంపిళ్లు (నమూనాలు) బాగా పెరిగాయని, నిఘా వ్యవస్థను పటిష్టం చేస్తోన్నందున నాణ్యత లేని మందుల చెలామణి క్రమంగా తగ్గుముఖం పట్టిందని తెలిపారు. సౌకర్యాలు మెరుగుపరచినందున తనిఖీ యంత్రాంగాన్ని మరింత పటిష్టం చేసి నాసిరకం మందుల చెలామణిని పూర్తిస్థాయిలో సకాలంలో ఉక్కుపాదంతో అణగదొక్కాలని అధికారులకు పిలుపునిచ్చారు. ప్రజారోగ్య సంరక్షణ విషయంలో ప్రభుత్వం రాజీ పడదని, వారి జీవన ప్రమాణాల్ని మెరుగుపరచేందుకు అధిక ప్రాధాన్యమిస్తుందని చెప్పారు.

### రెండేళ్లలో పెరిగిన నమూనాల సేకరణ

విజయవాడలో నూతనంగా నిర్మించిన రాష్ట్ర ఔషధ పరీక్ష ప్రయోగశాల, ఔషధ నియంత్రణ ప్రధాన కార్యాలయాన్ని శుక్రవారం మంత్రి సత్యకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల డ్రగ్ ల్యాబ్‌లు అవసాన దశకు చేరుకున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక విశాఖపట్నం, కర్నూలులో కొత్త ల్యాబ్ లను అందుబాటులోకి తెచ్చామన్నారు. విజయవాడలోని ల్యాబ్‌ను రాష్ట్ర స్థాయి ల్యాబ్‌గా తీర్చిదిద్దామన్నారు. రెండేళ్లకు ముందు ఏడాదికి 4వేల శాంపిళ్లను పరీక్షించేవారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన అనంతరం అదనంగా 800 నమూనాలను పరీక్షించడం మొదలైందన్నారు. అన్ని సౌకర్యాలతో రాష్ట్ర స్థాయి ల్యాబ్ గా విజయవాడ ల్యాబ్‌ను అప్‌గ్రేడ్ చేసినందున ఏడాదికి 13వేల నమూనాలను పరీక్షించేందుకు అవకాశం ఏర్పడిందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా కొత్త పోస్టుల ఆవశ్యకతను గుర్తించామని, ఆర్థిక శాఖతో సంప్రదించి సాధ్యమైనంత త్వరగా నియామకాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

### అధికారులకు అభినందనలు...

నిఘా వ్యవస్థను పటిష్టం చేయడంవల్ల నాణ్యతలేని మందులు మార్కెట్లో గతంతో పోలిస్తే 2.13% నుంచి 1.02%కు తగ్గిందన్నారు. ఇందుకు కారకులైన అధికారులను అభినందిస్తున్నట్లు చెప్పారు అయితే ఈ శాతం ఇంకా తగ్గాల్సిన అవసరం ఉందని అధికారులకు స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘించే వారిని ఏమాత్రం ఉపేక్షించేదిలేదని వెల్లడించారు. రాష్ట్ర స్థాయి ల్యాబ్ కు ఎన్ఎబియల్ (నేషనల్ అక్రిడిటేషన్ బోర్డు ఫర్ టెస్టింగ్ అండ్ క్యాలిబ్రేషన్ ల్యాబరేటరీస్) గుర్తింపును దక్కించుకునేందుకు అధికారులు ఇప్పటి నుంచే అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.

### ప్రజారోగ్యాన్ని గాలికి వదలేసిన నాటి వైకాపా ప్రభుత్వం

గత వైకాపా ప్రభుత్వంలో ఈ కొత్త ల్యాబ్, ప్రధాన కార్యాలయ నిర్మాణాల విషయంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని మంత్రి సత్యకుమార్ ధ్వజమెత్తారు. ప్రజారోగ్యంతో ముడిపడిన ఈ నిర్మాణాలను పూర్తిగా గాలికి వదిలేసిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రయోజిత పథకం (సీఎస్ఆర్) కింద 60:40 నిష్పత్తిలో నిధులు (మొత్తం రూ.22.048 కోట్లు) సమకూర్చేందుకు అంగీకరించిందన్నారు. ఇందులో భాగంగా 2018-19లో రూ.4.5 కోట్లు వ్యయం చేయగా, ఆ తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా పట్టించుకోలేదన్నారు. ఐదేళ్ల వ్యవధిలో కేవలం రూ.4.4 కోట్లు మాత్రమే గత వైకాపా పాలన లో ఖర్చుపెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం గడిచిన రెండేళ్లలో రూ.11.3 కోట్లు ఖర్చు పెట్టి ల్యాబ్, ప్రధాన కార్యాలయాన్ని సిద్ధం చేసిందని వివరించారు. తమ ప్రభుత్వ హయాంలోనే జిల్లాల్లో నూతన కార్యాలయాల భవన నిర్మాణాలు, విశాఖపట్నం, కర్నూలులో కొత్త డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్‌లు సిద్ధమైనట్లు చెప్పారు.

### ఐపీఎంతో అనుసంధానం

కూటమి ప్రభుత్వం కల్తీ ఆహార పదార్థాల వినియోగాన్ని అరికట్టడంపై ప్రత్యేక దృష్టిని సారించామని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ కార్యకలాపాలను ఐపీఎం (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్) తో అనుసంధానంచేసి, నాసిరకం మందులు, కల్తీ ఆహార పదార్థాలు, ఉత్పత్తుల్ని గుర్తించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కల్తీ నెయ్యి ఘటనను దృష్టిలో ఉంచుకుని తిరుమలలో రాష్ట్ర స్థాయి ల్యాబ్‌ను ప్రారంభించామని తెలిపారు. ఐపీఎం ద్వారా మరో రెండు ల్యాబ్ లు సిద్ధం చేస్తున్నామన్నారు.

### ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అవసరం: సురేష్ కుమార్

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, సురేష్ కుమార్ (పూర్తి అదనపు బాధ్యతలు) ప్రజారోగ్య పరిరక్షణలో కొత్త ల్యాబ్ అనూహ్య మార్పులు తీసుకురాబోతుందన్నారు. కొత్త నిర్మాణాలను భవనంగా కాకుండా వ్యవస్థగా చూడాలన్నారు. పోలీసు, మున్సిపల్, ఇతర శాఖల సహకారంతో డ్రగ్ కంట్రోల్ అధికారులు ప్రజారోగ్య సంరక్షణకు అవసరమైన చర్యల్ని తీసుకోవాలన్నారు. అలాగే... విధుల నిర్వహణలో వాస్తవాలకు తగ్గట్లు మాత్రమే వ్యవహరించాలని, అనవసరంగా ఎవరిని కూడా వేధింపులకు గురిచేయొద్దని స్పష్టం చేశారు. ముఖ్యంగా మందుల వినియోగంలో అత్యధికంగా ఉపయోగించే మందుల నమూనాల సేకరణ విధానం పటిష్టంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే.. రొటీన్ గా కాకుండా.. ఇతర మందుల నాణ్యత తనిఖీల విషయంలోనూ సమతుల్యత విధానాన్ని అవలంబించాలన్నారు. అవసరాలకు తగ్గట్లు డిజిటలైజేషన్ ద్వారా కార్యకలాపాల్ని పారదర్శకంగా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమ వేదికను అలంకరించిన వారిలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్ బాబు, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ విష్ణువర్ధన్, డైరెక్టర్ ఆఫ్ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ పాండురంగ ప్రసాద్ (ఎఫ్ఏసీ), విశ్రాంత డైరెక్టర్ ఎంబీఆర్ ప్రసాద్, జాయింట్ డైరెక్టర్ విజయశేఖర్, ఏపీఎంఎస్ఐడీసీ చీఫ్ ఇంజినీర్ నెహ్రూ ఉన్నారు.

## లక్ష్యాన్ని మించి అదనంగా 1,56,555 యోగాంధ్ర రిజిస్ట్రేషన్లు

**- 23 జిల్లాల్లో వంద శాతం దాటిన రిజిస్ట్రేషన్లు**

**- మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడి**

అమరావతి (చైతన్యరథం): యోగాంధ్ర-2026 రిజిస్ట్రేషన్లు లక్ష్యానికి మించి నమోదు అయ్యాయి. 1,04,93,947 లక్ష్యం కాగా శుక్రవారం సాయంత్రం నాటికి 1,06,50,502 రిజిస్ట్రేషన్లు జరిగాయి. 28 జిల్లాలకు గాను 23 జిల్లాల్లో నూరు శాతానికి మించి రిజిస్ట్రేషన్లు జరిగినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. తూర్పుగోదావరి, ఎన్టీఆర్, పల్నాడు, నెల్లూరు, కడప జిల్లాలు పౌరుల రిజిస్ట్రేషన్ లో 100% నమోదుకు చేరువలో ఉన్నాయని ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ వెల్లడించారు. ఈ నెల 21న రాష్ట్రంలోని 28 జిల్లాల్లో జరిగే యోగాసన కార్యక్రమాల్లో 1,04,93,947 మందిని భాగస్వాములను చేసేలా ఆయా జిల్లాల్లోని జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం జిల్లాల అధికారులకు లక్ష్యాలను నిర్దేశించింది. దీనికి అనుగుణంగా యోగాంధ్ర పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ఆదివారంతో రిజిస్ట్రేషన్ల నమోదు పూర్తి కానున్న నేపథ్యంలో ముందుగానే లక్ష్యానికి మించి జరిగాయి. మార్కాపురం జిల్లాలో అత్యధికంగా 112.96% రిజిస్ట్రేషన్లు జరిగాయి.

# ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా ఏపీ

- అదే మా ప్రభుత్వ లక్ష్యం
- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ స్పష్టీకరణ
- రెండేళ్ల సుపరిపాలనలో పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల పురోగతిపై వివరాలు వెల్లడించిన మంత్రి
- దేశీయ పర్యాటకంలో 17 శాతం వృద్ధి, 13వ స్థానానికి రాష్ట్రం
- సాంస్కృతిక రంగానికి పూర్వవైభవం, 'ఆరెంజ్ ఎకానమీ'తో ఏపీ బ్రాండింగ్
- చలనచిత్ర రంగానికి ఊతం, గతంలో ప్రకటించిన వాటితో పాటు 2025 నుండి మళ్లీ 'నంది అవార్డులు' ప్రదానం



విజయవాడ (చైతన్యరథం): పర్యాటక రంగాన్ని రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రధాన చోదకశక్తిగా మార్చి భారీ ఎత్తున ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. విజయవాడ భవానీపురంలోని బెర్మ్ పార్క్‌లో ఉన్న ధరణి కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రెండేళ్ల సుపరిపాలనలో పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల పురోగతిపై ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలిసి వివరాలు వెల్లడించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం, నూతన పర్యాటక పాలసీ 2024-29 విడుదల నుంచి 117 ప్రముఖ సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకొని దాదాపు రూ.20,000 కోట్ల భారీ పెట్టుబడుల ఆకర్షణ వరకు, జాతీయ స్థాయి అవార్డుల నుంచి ప్రపంచ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో అమలైతే 1,22,637 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న 4,390 హోటల్ గదులకు అదనంగా మరో 9,042 గదులు అందుబాటులోకి వచ్చేలా 50 కొత్త హోటళ్లకు అనుమతులు ఇచ్చామని తెలిపారు. అందులో భాగంగా నిర్మాణ దశలో ఉన్న 42 హోటళ్ల ద్వారా 48,168 ఉద్యోగాలు లభిస్తాయన్నారు. పీపీపీ విధానంలో పర్యాటకాభివృద్ధి చేస్తున్నామని, అధికారుల సమష్టి కృషితో ఐదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 50వేల గదులు ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ లక్ష్యం నెరవేరితే దేశంలో టాప్-5 పర్యాటక రాష్ట్రాల్లో ఏపీ నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

బీచ్ శాక్స్‌లో భాగంగా పర్యాటకుల భద్రతకు పెద్దపీట వేస్తూ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఫోర్స్‌ను ఉపయోగించి వైన్, బీర్ సప్లై చేయాలని భావిస్తున్నామని తద్వారాటూరిజం మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. పైలట్ ప్రాజెక్టుగా విశాఖ, సూర్యలంక బీచ్ లలో ప్రారంభిస్తామన్నారు. అమరావతిలో సీఆర్డీఏ ల్యాండ్స్ ను పర్యాటకాభివృద్ధికి కేటాయిస్తామన్నారు. ఇప్పటికే 8 హోటల్స్ కు అనుమతులు మంజూరు చేశామన్నారు.

## ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి

2019-24 మధ్య పర్యాటక రంగం వెనుకబడిపోయినప్పటికీ, దానిని ప్రత్యేక రంగంగా భావించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితిని పూర్తిగా మార్చామన్నారు. గత రెండేళ్లలో దేశీయ పర్యాటకుల రాక 17 శాతం పెరిగి 37 కోట్లుగా నమోదైందని, విదేశీ పర్యాటకుల సంఖ్య 2.62 లక్షలకు చేరిందని వెల్లడించారు. ఫలితంగా దేశంలో 16వ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం 13వ స్థానానికి చేరుకుందని తెలిపారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా విశాఖపట్నం, అరకు, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతిని యాంకర్ హబ్‌లుగా అభివృద్ధి చేస్తున్నామని, 25 ప్రత్యేక పర్యాటక సర్క్యూట్ల రూపకల్పన జరుగుతోందని వెల్లడించారు. క్రూయిజ్ టూరిజం, క్యారవాన్ టూరిజం, హోమ్‌స్టేలు, అడ్వెంచర్ టూరిజం, వెల్‌నెస్ టూరిజం వంటి రంగాల్లో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా ఏపీటీడీసీ బ్యాంక్ లోన్ ద్వారా 17 ప్రాంతాలలో ఉన్న రిసార్ట్‌లు/హోటళ్లలో ఆధునీకరణ పనులు చేపట్టామని, రూ.125.53 కోట్లతో 600 గదులు, 11 రెస్టారెంట్లు, 8 బార్‌లు, 7 కాన్ఫరెన్స్ హాళ్లలో ఎక్స్‌టర్నల్ ఇల్యూమినేషన్ (బాహ్య విద్యుద్దీకరణ), పాత్ వేస్ (నడకదారులు), ల్యాండ్‌స్కేపింగ్, సీసీ రోడ్లు, వాచ్ టవర్లు, కిచెన్ స్టోర్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. నాడు విశాఖ రుషికొండలో 58 గదులతో ఉన్న హరిత రిసార్ట్ ద్వారా పర్యాటక శాఖకు ఏటా 7.5 కోట్ల ఆదాయం వచ్చేదని, కానీ గత ప్రభుత్వం దాని స్థానంలో రుషికొండ ప్యాలెస్ నిర్మించడం వల్ల తీవ్రంగా నష్టపోయామన్నారు. ఇటీవలే కేబినెట్ సబ్ కమిటీ రుషికొండను గతంలో మాదిరి రిసార్ట్ గా, ప్రజల సందర్శనార్థం వినియోగించాలని ప్రాథమికంగా నిర్ణయించిందన్నారు. ప్రస్తుతం హోటల్స్ అన్నీ ఆపరేషన్ లోకి వస్తే పర్యాటక శాఖకు మరింత ఆదాయం వస్తుందని, ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది ఉద్యోగాలు వస్తాయన్నారు. టూరిజం సెక్టార్ 12 శాతం జీడీపీ గ్రోత్ సాధించిందన్నారు. టూరిజం హోటల్స్ లో ఆక్యుపెన్సీ పెరిగిందన్నారు. బీచ్‌ల్లో, పర్యాటక ప్రాంతాల్లో కనీస సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## పర్యాటకుల భద్రతకు ప్రాధాన్యత

పర్యాటకుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ ప్రత్యేక బీచ్ ప్రొటెక్షన్‌ఫోర్స్ ఏర్పాటుచేశామని మంత్రి దుర్గేష్ తెలిపారు. తీర ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలు పెంచి పర్యాటకులకు మరింత రక్షణ కల్పిస్తున్నామని చెప్పారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 1,855హోమ్‌స్టేలను అనుసంధానం చేస్తూ ప్రత్యేక హోమ్‌స్టేపోర్టల్‌ను సిద్ధం చేశామని వివరించారు. ఆధ్యాత్మిక పర్యాటకాన్ని ప్రోత్సహించే క్రమంలో రాష్ట్రంలోని 21ప్రధాన ఆల యాల వద్ద టెంట్ సిటీల ఏర్పాటు ప్రతిపాదనను అమలు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. దేశంలో తొలిసారిగా టూరిజం ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ 2025ను ప్రవేశపెట్టి పారదర్శక పద్ధతిలో భూ కేటా యింపులు చేస్తున్నామన్నారు. ఇన్వెస్టర్లకు రాయితీలు కల్పించడంతో పాటు రాష్ట్రంలో క్యారవాన్ టూరిజం పాలసీ, హోమ్ స్టే,బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ తదితర అను బంధ పాలసీలు ప్రవేశపెట్టి ఆకర్షిస్తున్నామన్నారు.

## ఏడాదంతా ఉత్సవాలు

ఏడాదంతా పర్యాటక శోభ ఉండేలా పర్యాటక ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. తద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోందని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఇటీవల కేరళలో జరిగిన జాతీయ సదస్సులో ఆంధ్రప్రదేశ్‌కు 'బెస్ట్ టూరిజం ప్రమోషన్ స్టేట్' అవార్డు దక్కిందని తెలిపారు. అరకు వ్యాలీకి 'ఇన్‌స్టాగ్రామబుల్ ల్యాండ్ స్కేప్' అవార్డు రావడం మరో గర్వకారణమన్నారు. టెంపుల్ టూరిజంతో పాటు ఎకో, బ్యాక్ వాటర్, బీచ్, కల్చరల్, అడ్వెంచర్, హెరిటేజ్, బుద్ధిస్ట్, కల్నరీ, క్రూయిజ్ తదితర టూరిజంలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రైవేట్ ఆపరేటర్ల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 70 ప్రాంతా లను కవర్ చేస్తూ సాహస పర్యాటక కార్యకలాపాల అభివృద్ధి చేస్తున్నామన్నారు.

## ప్రతిష్టాత్మకంగా పుష్కరాలు

ఆల్ ఇండియా టూర్ ఆపరేటర్స్ అసోసియేషన్ అంతర్జాతీయస్థాయి సమావేశాన్ని ఈఏడాది సెప్టెం బర్ 11, 12తేదీల్లో విశాఖలో నిర్వహించనున్నారని, ఇప్పటికే వారితో ఎంఓయూ కుదుర్చుకున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. 2027లో గోదావరి, 2028లో కృష్ణా పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. గోదావరి పుష్కరాలకు ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైందని, జులైలో కర్టెన్ రైజర్ ప్రోగ్రాం నిర్వహిస్తామన్నారు. గోదావరి పుష్కరాలు భద్రతా పరంగా పకడ్బందీగా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం కూడా ఇందుకు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సాంస్కృతిక రంగానికి పూర్వ వైభవం

సాంస్కృతిక రంగానికి కూటమి ప్రభుత్వం పునర్వైభవం తీసుకొచ్చిందని మంత్రి పేర్కొన్నారు. రెండేళ్లలో రెండు విడతలుగా కళారత్న, ఉగాది పురస్కారాలు ప్రదానం చేశామని అందులో భాగంగా తొలి ఏడాది 86 మందికి కళారత్న, 116 మందికి ఉగాది పురస్కారాలు..రెండో ఏడాది 38 మందికి కళారత్న, 123 మందికి ఉగాది పురస్కారాలు ప్రదానం చేశామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు, గురజాడ అప్పారావు, ఘంటసాల, గుర్రం జాషువా, టంగుటూరి ప్రకాశం పంతులు, బళ్లారి రాఘవ తదితర తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుల జయంతులు, వర్ధంతులను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. బుద్ధ జయంతి, ఎన్టీఆర్ జయంతి, స్వాతంత్ర్య సమరయోధుడు మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించామన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవం రోజున ప్రముఖ భాషా కోవిదులు, కళాకారులకు ఘన సత్కారం చేశామన్నారు. కళాకారుల పెన్షన్ల పునరుద్ధరణ, కూచిపూడి నృత్య ఉపాధ్యాయుల పథకం పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. తిరుపతిలో ఇందిరాగాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ 10వ ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. 550 మంది కళాకారులతో రాజమండ్రిలో అమరావతి చిత్రకళా వీధి ప్రదర్శన చేసి రికార్డు సృష్టించామన్నారు. బోయి భీమన్న, గుర్రం జాషువా జయంతులలో ప్రముఖులకు విశిష్ట పురస్కారాలు అందించామన్నారు. కొండపల్లి టాయ్స్ ఫెస్టివల్ తో పాటు పిఠాపురం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించామన్నారు. వియత్నాంలో బుద్ధుడి పవిత్ర అవశేషాల ప్రదర్శనలో కేంద్ర మంత్రి కిరణ్ రిజుజుతో కలిసి తాను భాగస్వామిని కావడం గౌరవంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్ర పండుగగా కోనసీమ జగ్గన్నతోట ప్రభల తీర్థం ప్రకటించి అద్భుతంగా నిర్వహించామన్నారు. ఇటీవల 51 మంది కవులతో కృష్ణమ్మ అలలపై కదులుతున్న పడవలో కవి సమ్మేళనం చేయడం గొప్పగా అనిపించిందన్నారు. సాంస్కృతిక, పర్యాటక రంగాలను సమన్వయం చేస్తూ ఆరెంజ్ ఎకానమీ అభివృద్ధి చేస్తామన్నారు..తద్వారా రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ ను పెంచుతామన్నారు. 2027 జూన్ లో క్రియేటివ్ ఎకానమీపై ప్రత్యేక వర్క్ షాపు నిర్వహించాలని యోచిస్తున్నామని స్పష్టం చేశారు.

## త్వరలోనే నూతన ఫిల్మ్ పాలసీ

సినిమా రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, ఎఫ్‌డీసీ కమిటీ నేతృత్వంలో కొత్త ఫిల్మ్ పాలసీ కి రూపకల్పన జరుగుతుందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. గతంలో ప్రకటించి ప్రదానం చేయని నంది అవార్డులతో పాటు 2025 సంవత్సరం నుంచి మళ్లీ నంది అవార్డులను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ ఏడాది నవంబర్-డిసెంబర్ నెలల్లో నంది నాటకోత్సవాలను తప్పనిసరిగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అలాగే టీవీ, థియేటర్ అవార్డులు కూడా అందిస్తామన్నారు. తెలుగు సినిమా పరిశ్రమకు అవసరమైన స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్ థియేటర్లు, రీరికార్డింగ్ థియేటర్ల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. సింగిల్ విండో విధానంలో భూములు కేటాయించి సినీ పరిశ్రమను ఆంధ్రప్రదేశ్‌లో విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే 100 కోట్ల పైబడి బడ్జెట్ తో నిర్మించే చిత్రాలకు రిలీజ్ అయిన మొదటి 10 రోజుల పాటు టికెట్ రేట్ పెంచుకునే సౌకర్యం కల్పించామని, రాష్ట్రంలో ఫిల్మ్ షూటింగ్స్ కు ఉచితంగా అనుమతులు ఇవ్వడంతో పాటు లో బడ్జెట్ చిత్రాలకు ముందుకు వచ్చేవారికి రిజిస్ట్రేషన్ చేసి త్వరితగతిన ఫ్రీగా షూటింగ్ అనుమతులు ఇస్తున్నామని స్పష్టం చేశారు. పదే పదే ప్రతి సినిమాకు టికెట్ పెంచుకునేలా ప్రత్యేక జీవోలు ఇవ్వకుండా త్వరలోనే సమగ్ర జీవో ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్న మంత్రి దుర్గేష్ 100 శాతం ఏపీలో షూటింగ్‌లు జరుపుకునే చిత్రాలను గుర్తించి సంవత్సరానికి 15 చిత్రాలకు 10 లక్షల చొప్పున నగదు సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో చిత్రాలను నిర్మించేందుకు అవసరమైన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామన్నారు.. ఇప్పటికే 9 యూనిట్స్‌కు ఆమోదం తెలిపామని పేర్కొన్నారు. 24 క్రాఫ్ట్సలలో పనిచేసే ఆర్టిస్ట్‌ల డేటా బ్యాంక్ సిద్ధం చేస్తున్నామని తద్వారా స్థానిక ప్రతిభకు పెద్దపీట వేస్తామన్నారు. పర్యాటకం, సంస్కృతి, సినిమా రంగాల సమన్వయంతో రాష్ట్రానికి ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్ తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పినట్లుగా "అన్ని ఇజాలు చూశాం.. ఇక మిగిలింది టూరిజమే" అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పర్యాటక పటంలో అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

ఈ సమావేశంలో పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, టూరిజం ఇంచార్జ్ ఎండీ పద్మావతి, ఈడీ శేషగిరి రావు, శిల్పారామం సీఈవో స్వామినాయుడు, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగుళ్ల మల్లిఖార్జున రావు, ఎఫ్‌డీసీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చెప్పిన గృహ నిర్మాణాలు ఆపమనడమేంటి

### ●గ్రీవెన్స్ కొచ్చిన అర్జీ మేరకు కొయ్యూరు తహసిల్దార్ నిలదీసిన గిడ్డి ఈశ్వరి



పాడేరు (చైతన్యరథం): గ్రామకంఠంలో గృహ నిర్మాణాలకు ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఎందుకు నిర్మాణాలు నిలుపుదల చేస్తున్నారని కొయ్యూరు తహసీల్దార్‌ను టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గడ్డి ఈశ్వరి నిలదీశారు. కొయ్యూరు మండలం రత్నంపేట గ్రామానికి చెందిన కొందరు తెలుగుదేశంపార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గిడ్డిఈశ్వరి గ్రీవెన్స్‌ను ఆశ్రయించారు. గ్రామకంఠంలో తమ ఇంటి నిర్మాణాలను అధికారులు నిలుపుదల చేస్తున్నారనే విషయంపై ఫిర్యాదు చేశారు. దీనిపై తహసిల్దారిని ఫోన్లో మాట్లాడి వివరణ కోరారు. వైసీపీ మాజీ సర్పంచ్ గ్రామ కంఠం భూమిని అమ్మేస్తే దానిపై కూటమి నేతల ఫిర్యాదు చేశారన్న కక్షతో గ్రామ కంఠంలో ప్రజలు ఎవరిని ఇంటి నిర్మాణాలు చేయకూడదని ఆయన పెట్టిన నిబంధనను మీరు ఎలా అంగీకరిస్తారని ఆమె నిలదీశారు. నేరుగా కలెక్టరే ఇంటి నిర్మాణాలను కొనసాగించాలని ఆదేశాలు జారీచేసిన కొత్తగా వచ్చిన మీరు మళ్లీ ఎందుకు అడ్డంకి చెబుతున్నారని ప్రశ్నించారు. రత్నంపేట గ్రామాన్ని వెంటనే సందర్శించి నిర్మాణాల జరుగుతున్న ఇంటి పనులను కొనసాగించేలా ఆదేశాలు జారీ చేయాలని ఈశ్వరి తెలిపారు. పాడేరులోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం ప్రజాదర్బార్ గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ గ్రీవెన్స్ లో ప్రజలు వ్యక్తిగత, సామాజిక సమస్యలపై తమ అర్జీలను అందజేశారు. ఐటిడిఎ ఉద్యోగి ఒకరు తన జీతం సమస్యను పరిష్కరించాలని విన్నవించిన వెంటనే సంబంధిత అధికారులతో దానిపై మాట్లాడి పరిష్కారానికి చొరవ చూపారు. మరికొందరు గ్రామాలలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని వినతులు అందజేశారు.

## కారుణ్య నియామకాల్లో ఉద్యోగం ఇవ్వండి

### ●ఆర్టీసీ యాజమాన్యాన్ని ఆదేశించిన ఆ సంస్థ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర



విజయనగరం (చైతన్యరథం) : విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి కుటుంబానికి కారుణ్య నియామకాల్లో ఉద్యోగం ఇవ్వాలని ఏపీఎస్ఆర్టీసీ అధికారులను ఆ సంస్థ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సియ్యారి దొన్ను దొర ఆదేశించారు. అరకు వ్యాలీలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. సింహాచలం డిపో పరిధిలో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా పనిచేసే వణుగు రామచంద్రనాయుడు కుటుంబ సభ్యులు గ్రీవెన్స్‌ని ఆశ్రయించారు. తమ కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకాలు ఇప్పించాలని దొన్నుదొరని అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ యాజమాన్యంతో అక్కడికక్కడే ఫోన్లో మాట్లాడిన వణుకు రామచంద్రనాయుడు కొడుకుకి ఉద్యోగం ఇవ్వాలని ఆదేశించారు. దానికి ఆర్టీసీ యాజమాన్యం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటితోపాటు కోనాపురం పంచాయతీ పివిటిజీ గ్రామంలోనూ, కొత్తూరు పంచాయతీ బూసిపాడు దంకిపుట్టు గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించి సమస్య అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి దిశగా రాష్ట్రం పరుగులు : ఎమ్మెల్యే కిమిడికళా



చీపురుపల్లి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని చీపురుపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా గరివిడిలోని కేఏఆర్ కల్యాణ మండపంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని ఆరోపించారు. ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్లు పంపిణీ చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని వివరించారు. విశాఖలో ఐటీ, డేటా సెంటర్ రంగాల్లో పెట్టుబడులు పెరుగుతున్నాయని, అనకాపల్లిలో భారీ పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు స్థానికంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం : ఎమ్మెల్యే మిరియాల

రంపచోడవరం (చైతన్యరథం): నియోజక వర్గంలో సమస్య అంటే మీది కాదు నాది అని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం వట్టిగెడ్డ ఆమె క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్, డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పలు గ్రామాల నుండి కొన్ని వ్యక్తి గత సమస్యల కోసం, పలు మౌలిక సదుపాయాలు కల్పన కోసం వినతులు వచ్చాయి. దీంతో స్పందించిన ఆమె సంబశీధిత అధికారులకు వెంటనే చరవాణిలో మాట్లాడి సత్వర పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆయా సమస్యలు ఎప్పటికి పూర్తి చేస్తారో లబ్ధిదారులకు తెలియ జేయాలని ఆదేశించారు. ఒకసారి మీ దృష్టిలో పెట్టిన సమస్య మరలా నావద్దకు రాకూడదని పేర్కొన్నారు. సామాజిక పింఛన్లు కొరకు అభ్యర్థన చేయగా త్వరలో అర్హులైన వారికి అందేలా చర్యలు చేపడతామన్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టిలో పెట్టాలని తద్వారా పరిష్కార మార్గాన్ని చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అడ్డతీగల మండలం దొరమామిడి గ్రామస్తులు ఆమెకు శాలువ కప్పి సన్మానం చేశారు. సమస్య ఉన్నప్పుడే కాదు సమస్య లేనప్పుడూ కూడా నేను మీ కుటుంబ సభ్యురాలినే అంటూ ఆప్యాయంగా అందరినీ పలకరిస్తూ వారి యొక్క సమస్యలు విన్నారు. ప్రాధాన్యత ప్రకారం పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో సమస్యల నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## విశాఖ నావికుడు పట్నాల సురేష్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే గణబాబు



విశాఖపట్నం (చైతన్యరథం): ఓమాన్ తీరంలో భారతీయ నౌకపై జరిగిన దాడిలో మృతి చెందిన విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం, శ్రీహరిపురం (శ్రీనివాస్ నగర్)కు చెందిన నావికుడు పట్నాల సురేష్ పార్థివ దేహం శనివారం విశాఖపట్నం చేరుకుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు స్థానిక ఎమ్మెల్యే గణబాబు సురేష్ నివాసానికి స్వయంగా వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సురేష్ అకాల మరణంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆయన భార్య, పిల్లలు, తల్లిదండ్రులను ఎమ్మెల్యే ఓదార్చారు. అంతకుముందు ఇచ్చిన హామీ మేరకు అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, సురేష్ పార్థివ దేహాన్ని త్వరితగతిన స్వగ్రామానికి తీసుకువచ్చేలా గణబాబు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ కష్టసమయంలో ప్రభుత్వం మరియు తాము సురేష్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, బాధిత కుటుంబానికి రావాల్సిన సహాయం త్వరగా అందేలా చూస్తామని ఆయన భరోసా ఇచ్చారు. సురేష్ భౌతిక కాయం ఇంటికి చేరుకోవడంతో శ్రీనివాస్‌నగర్ ప్రాంతంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానికులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సురేష్‌కు అశ్రు నయనాలతో వీడ్కోలు పలికారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం : కురుపాం ఎమ్మెల్యే తోయక



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా కొమరాడ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం నాడు పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని మన్యం జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ప్రజా ఫిర్యాదుల్లో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలోని ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ కావడం, వారి సమస్యలకు వెంటనే స్పందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ●ప్రజాదర్బార్లో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): ప్రజా సమస్యలు పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, సమస్య విన్నవించిన వెంటనే పరిష్కరించడమే మా లక్ష్యం అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజాదరార్లో ఆయన ప్రజల సమస్యలను వినతుల రూపంలో స్వీకరించారు. ఈ మేరకు పింఛన్లు, గృహాలు, భూ సమస్యలతోపాటు పలు రకాల వినతులను ప్రజల ద్వారా ఆయన స్వీకరించారు. వీటిపై ఆయన స్పందిస్తూ ఆయా సమస్యలకు సంబంధిత అధికారులతో తక్షణమే మాట్లాడుతూ కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే సూచించారు. వీటితోపాటుగా 3 కుటుంబాలకు చెందిన అనారోగ్య పరిస్థితిలను ఎదుర్కొన్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అందించుటకు వినతి పత్రాలు స్వీకరించారు.

## పాలకొండలో పడలా భూదేవి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్



పాలకొండ (చైతన్యరథం): పాలకొండ టీడీపీ నియోజకవర్గ కేంద్రంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ పడలా భూదేవి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ గ్రీవెన్స్‌లో ముఖ్యంగా త్రాగునీటి సమస్య, భూమి సర్వే సమస్యలు, కాలేజ్ విద్య కొరకు సీట్స్ కేటాయింపు కావాలని దరఖాస్తులు సమర్పించారు. వెంటనే స్థానిక ఎంపీడీవో మాట్లాడి... వి.పి.రాజుపేటకు త్రాగునీరు సమస్య పరిష్కరించాలని ఆదేశించారు, అలాగే స్థానిక రెవిన్యూ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి భూసమస్య పరిష్కరించాలని సూచించారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన సమస్యలను తక్షణమే అధికారులతో ఇన్‌ఛార్జ్ పడాల భూదేవి మాట్లాడి పరిష్కారం చేయటం అభినందనీయమని స్థానికులు భూదేవిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ యువత భవిష్యత్తుకు కొత్త దిశను చూపిస్తున్న ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన

**●నగదు పంపిణీ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా ఎంపీ కలిశెట్టి**



విజయనగరం (చైతన్యరథం): దేశ యువత భవిష్యత్తుకు వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కొత్త దిశను చూపిస్తుందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఢిల్లీలో నిర్వహించిన వికసిత్ భారత్ రోజ్గార్ యోజన కార్యక్రమంలో వర్చ్యువల్‌గా విజయనగరం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం వేదికగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి మాట్లాడుతూ... 'ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' దేశ యువత భవిష్యత్తుకు కొత్త దిశను చూపించే చారిత్రాత్మక కార్యక్రమమని, ఈ కార్యక్రమం ద్వారా ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి, సామాజిక భద్రత విస్తరణ మరియు యువతను అధికారిక ఉపాధి రంగంలోకి తీసుకురావడం ఈ పథకం ప్రధాన లక్ష్యమన్నారు. "ఈ పథకం ద్వారా మొదటిసారి ఉద్యోగాల్లో చేరిన యువతకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందించడంతో పాటు, కొత్త ఉద్యోగాలను కల్పించే సంస్థలకు కూడా ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా దేశంలో భారీస్థాయిలో ఉపాధి అవకాశాలు సృష్టించబడనున్నాయని తెలిపారు. ఇప్పటికే లక్షలాది మంది యువత ఈ పథకం ద్వారా లబ్ధి పొందడం ఆనందదాయకమని, వికసిత భారత్ 2047 లక్ష్య సాధనలో యువశక్తి కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రధానమంత్రి దూరదృష్టికి ఈ పథకం నిదర్శనమని, దేశ యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తూ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే సంకల్పానికి ఈ కార్యక్రమం మరింత బలం చేకూరుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రికి, కేంద్ర కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వశాఖకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యం ప్రజల గడపకు ఎమ్మెల్యే

**●"మన వార్డులో -మన ఆదిరెడ్డి" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి వేగవంతమైన పరిష్కారం అందించాలనే లక్ష్యంతో రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చేపట్టిన "మన వార్డులో – మన ఆదిరెడ్డి" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. కార్యక్రమంలో భాగంగా 21, 22, 23 డివిజన్లకు చెందిన కార్యకర్తలతో గురువారం రాత్రి బస చేసిన ఎమ్మెల్యే వాసు, శుక్రవారం ఉదయం కూటమి నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి ఆయా డివిజన్లలో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.

వంకాయల వారి వీధి, కందుకూరి వీరేశలింగం పంతులు స్వగృహం పరిసర ప్రాంతాలు, ప్రధాన వీధులు, కాలనీలు, అంతర్గత రహదారుల్లో కాలినడకన పర్యటించిన ఎమ్మెల్యే వాసు ప్రతి ఇంటి గడపకు వెళ్లి స్థానికులతో మమేకమయ్యారు. తాగునీటి సరఫరా, పాత డ్రైనేజీ వ్యవస్థల కారణంగా ఏర్పడుతున్న ఇబ్బందులు, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు, దెబ్బతిన్న రహదారులు, వీధి దీపాల కొరత, పారిశుద్ధ్య నిర్వహణ, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రజల నుంచి నేరుగా వివరాలు సేకరించారు. 21, 22, 23 డివిజన్లలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువల మరమ్మతులు, సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి పైప్‌లైన్ల అభివృద్ధి, మురుగునీటి పారుదల సమస్యల పరిష్కారం, పార్కులు మరియు ప్రజా సౌకర్యాల అభివృద్ధి వంటి అంశాలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ "ప్రజలే నా బలం... ప్రజాసేవే నా ధ్యేయం. ఎన్నికల సమయంలో మాత్రమే కాదు, ప్రతి రోజూ ప్రజల మధ్య ఉండటం ప్రజాప్రతినిధిగా నా బాధ్యత... సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి వద్దకే వెళ్లి తెలుసుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం... ప్రజలు చెప్పే ప్రతి సమస్యకు పరిష్కారం చూపే వరకు నిరంతరం కృషి చేస్తాం. రాజమహేంద్రవరం నగర అభివృద్ధికి, ప్రతి డివిజన్ పురోగతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని అన్నారు.

# సత్వరమే ప్రజా సమస్యలను పరిష్కరించాలి : కలెక్టర్ ఎస్.రామసుందర్

విజయనగరం (చైతన్యరథం): ప్రజా సమస్యలను పరిష్కరించే బాధ్యతను అధికారులు, ఉద్యోగులు తీసుకోవాలని కలెక్టర్ ఎస్. రామసుందర్ రెడ్డి ఆదేశించారు. 'ఒక నియోజకవర్గం – ఒక నెల నాలుగు సందర్శనలు'లో భాగంగా శుక్రవారం ఉదయం బొబ్బిలి నియోజకవర్గ పర్యటన చేపట్టిన కలెక్టర్.. పురపాలక కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదులను సత్వరమే పరిశీలించి, పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంయుక్త కలెక్టర్ ఎస్. సేధు మాధవన్, ఆర్డీవో రామ్మోహన్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం : కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు



శ్రీకాకుళం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన ఈ రెండేళ్లలో సూపర్ సిక్స్ హామీలు విజయవంతంగా అమలు చేశామన్నారు. మిగిలిన సంక్షేమ కార్యక్రమాలు దశలవారీగా పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. శుక్రవారం శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో 'కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. శ్రీకాకుళం జిల్లాకు మణిహారమైన మూలపేట పోర్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం ప్రగతిపథంలో ముందుకు సాగుతుందని అన్నారు. నేరడి బ్యారేజ్ అంతర్రాష్ట్ర వివాద పరిష్కారానికి కేంద్రంతో చర్చించి గెజిట్ నోటిఫికేషన్ సాధించామని వివరించారు.

# కూటమి ఘన విజయంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకం : ఎమ్మెల్యే దెందులూరు



దెందులూరు (చైతన్యరథం): ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడించారు. శుక్రవారం దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఒప్పంద ఉద్యోగుల సంఘం నాయకులు, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ప్రభుత్వ ఒప్పంద ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "ప్రభుత్వ ఉద్యోగులు, ఒప్పంద ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని... 2014 –19 మధ్యకాలంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఒప్పంద ఉద్యోగుల జీతభత్యాలను గణనీయంగా పెంచి వారి కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. గత ఐదేళ్ల గొడ్డలి పార్టీ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులు ఒప్పంద ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు చేపట్టకపోవడం ఆ ప్రభుత్వాల దుర్మార్గానికి నిదర్శనమని, ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతోనే కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించిందని, ఉద్యోగుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

# ప్రజాశ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే వరుపుల



ప్రత్తిపాడు (చైతన్యరథం): ప్రజా శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. మండలంలోని ఎం.కొత్తూరు గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రహదారి, డ్రైనేజీ, రూ.8 లక్షలతో నిర్మించిన సీసీ రహదారిని ఆమె ప్రారంభించారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఇటీవల మంజూరైన ప్రాథమిక పాఠశాలలో శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, సత్రం ఛైర్మన్ సోమరౌతు చంద్రమౌళి, కూటమి నేతలు మేడిశెట్టి బాబీ, తమరాల సత్యనారాయణ, పైలా పైడి రాజు, కరణం సుబ్రహ్మణ్యం, ఇటమెశెట్టి భాస్కర్ బాబు, లెక్కల రాము తదితరులు పాల్గొన్నారు.

# నిడదవోలులో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



నిడదవోలు (చైతన్యరథం): పేదల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి చెక్కులు ఎంతో దోహదం చేస్తున్నాయని రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు అన్నారు. నిడదవోలు నియోజకవర్గ పరిధిలోని నిడదవోలు పట్టణం, మండలం, ఉండ్రాజవరం, పెరవలి మండలాల్లో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 47 మంది లబ్ధిదారులకు రూ.42.66 లక్షలు విలువైన చెక్కులను శుక్రవారం ఉండ్రాజవరం మండలం వేలివెన్ను గ్రామంలో లబ్ధిదారులకు శేషారావు అందచేశారు. అనంతరం శేషారావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇప్పటివరకు 1,138 మంది లబ్ధిదారులకు రూ.7,10,01,872 విలువైన చెక్కులను అందించామన్నారు.

# వైసీపీ నాయకుడు అమర్నాథ్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలి

**●మహిళా కమిషన్ ఛైర్ పర్సన్‌కు ఫిర్యాదు చేసిన గుంటూరు మహిళలు**

గుంటూరు (చైతన్యరథం): హోంమంత్రి అనితపై మాజీమంత్రి గుడివాడ అమర్ నాథ్ అనుచిత వ్యాఖ్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ తెలుగు మహిళా నాయకులు రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ రాయపాటి శైలజని కలిసి ఫిర్యాదు చేశారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆదేశాల మేరకు శుక్రవారం అమర్నాథ్ వ్యాఖ్యలు మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. మహిళల వ్యక్తిత్వం, రూపురేఖలు, వ్యక్తిగత అంశాలను లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేయడం సమాజానికి తప్పుడు సందేశాలు పంపుతుందని తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యలను ఉపసంహరించుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని రాయపాటి శైలజ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తిరువులూరి పద్మావతి, గుంటూరు మిర్చి యార్డు వైస్ ఛైర్మన్ బిట్రగుంట మల్లిక, గుంటూరు నగర మాజీ డిప్యూటీ మేయర్ షేక్ సజీల, మాజీ కార్పొరేటర్లు పోతురాజు సమత, ముప్పవరపు భారతి, వేముల జ్యోతి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

**● ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్‌కు వినుతల వెల్లువ**




వినుకొండ (చైతన్యరథం): ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ నియోజకవర్గ ప్రజల కోసం వినుకొండ ఎంపీడీవో ఆఫీస్ నందు శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు ప్రజాదర్బార్‌కు హాజరై వారి సమస్యలను చీఫ్ విప్ జీవి ఆంజనేయులుకు విన్నవించుకున్నారు. ప్రతి ఒక్కరి సమస్యను అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపుతానని చీఫ్ విప్ జీవి పేర్కొన్నారు. 43 అర్జీలు వచ్చాయి వినుకొండ మండలంతోపాటు గ్రామాల్లో పింఛన్లు, సైడ్ డ్రైన్స్, సిసి రోడ్స్, భూసమస్యలు, తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వివిధ వర్గాల ప్రజలు విన్నవించారు. ఫిర్యాదులను పరిశీలించిన చీఫ్ విప్ జీవి ఆంజనేయులు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కూటమి పాలనలో ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని వివరించారు. సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజల మన్ననలు పొందిందన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

**● బాపట్లలో రెండేళ్ల విజయోత్సవ సభ... పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు**



బాపట్ల (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండెళ్ళ పాలన పూర్తిచేసుకున్న శుభసందర్భంగా బాపట్ల పట్టణంలోని తూర్పు సత్రంలో 2 ఏళ్ళ నమ్మకం – అభివృద్ధి – సంక్షేమం విజయోత్సవ సభ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బాపట్ల జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా వివిధ శాఖలు సాధించిన అభివృద్ధి సంక్షేమాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించిన అనంతరం ఈ రెండు సంవత్సరాలలో జిల్లాలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు ప్రసంగించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత రెండేళ్ల కూటమి పాలన రాష్ట్ర చరిత్రలోనే ఒక సువర్ణ అధ్యాయం. ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని వందకు వంద శాతం నిలబెట్టుకుంటూ 'అభివృద్ధి – సంక్షేమం' రెండు కళ్లుగా ఈ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. నాడు కూలిపోయిన వ్యవస్థలను బాగు చేస్తూ, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నాం. రాష్ట్ర ముఖ్యమంత్రి, నవ్యాంధ్ర శిల్పి నారా చంద్రబాబునాయుడు అపార అనుభవం, విజనరీ నాయకత్వంలో ఏపీ మళ్లీ బ్రాండ్ ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు నేరుగా అందిస్తూనే, సంపద సృష్టి వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నారు. బాపట్ల జిల్లా ఏర్పాటు తదనంతర అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు చంద్రబాబు ఇస్తున్న సహకారం మరువలేనిది. కూటమి ఏర్పాటులో కీలక పాత్ర పోషించి, రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిబద్ధత అందరికీ ఆదర్శం. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థలకు ఆయన కొత్త ఊపిరి పోశారు. పల్లెల ప్రగతి కోసం, ఉపాధి హామీ పథకం సమర్థవంతమైన అమలు కోసం ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు విప్లవాత్మకమైనవి. నిబంధనల ప్రకారం సుపరిపాలన అందిస్తూ, యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా లోకేష్ ముందుకు సాగుతున్నారు. ఈ రెండేళ్ల కాలంలో బాపట్ల జిల్లాలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలిపారు.

## ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే కాగిత



పెడన (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, అందిన అర్జీలను వెంటనే పరిశీలించారు. అనంతరం ఆయా శాఖల అధికారులతో మాట్లాడి, సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

## సంక్షేమాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే వెనిగండ్ల

గుడివాడ (చైతన్యరథం): గుడివాడ అభివృద్ధి కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నిధులను సమన్వయంతో ముందుకు సాగుతూ సాధించుకోస్తున్నామని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలసౌరి, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని నాయకులు ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గుడివాడ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో 'రాష్ట్రంలో 2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయిలో వినూత్నంగా జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు ప్రజలు, కూటమి శ్రేణులు అభివాదాలు చేస్తూ ఆత్మీయ స్వాగతం పలికారు. సభలో మాట్లాడిన ఆర్డీవో బాలసుబ్రమణ్యం, కమిషనర్ సింహాద్రి మనోహర్ ముందు ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే రాము తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను అధికారులు వివరించారు. సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ వల్లభనేని బాలసౌరి ప్రసంగం అనంతరం, కేంద్ర పరిధిలో ఉన్న పథకాలు ప్రజలకు మరింత అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే విజ్ఞప్తికి స్పందించిన ఎంపీ బాలసౌరి మాట్లాడుతూ... జిల్లాలో 500 కోట్లతో మహిళలు, చిరు వ్యాపారులకు రుణాలు వచ్చేలా అవుట్ రిచ్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని ఈ పథకంతో పాటుగా, ఇతర కేంద్ర పథకాలపై అవగాహన సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు.

ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... ప్రజలకు ఉపయోగపడేలా ఈ సభను వినూత్నంగా నిర్వహిస్తున్నామని, ప్రజలకు జవాబుదారులుగా అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఏం కావాలి, ఏది అవసరమో అది అందిస్తూ కూటమి ప్రభుత్వం సుపరిపాలన చేస్తూ ముందుకు పోతుందన్నారు. గతంలో మాదిరి ట్యాంకుల్లో కాకుండా, కూటమి ప్రభుత్వంలో ఇంటింటికి కుళాయిల ద్వారా త్రాగునీరు అందిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో రెండేళ్లలో నియోజకవర్గంలో పెద్దఎత్తున మార్పులు వచ్చాయన్నారు.

## ఎంతో మందికి ఊరటనిస్తున్న సీఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్యే బోడె ప్రసాద్



పెనమలూరు (చైతన్యరథం): అనారోగ్య బాధల్లో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఎంత ఊరట కలుగుతుందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వ్యాఖ్యానించారు. శుక్రవారం రూ.3.51 లక్షల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. పెనమలూరు నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన సుమారు రూ.3.51 లక్షల విలువైన ఎల్ఓసీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఊరటనిస్తోందన్నారు. ఈ సహాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## రెండేళ్ల కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం : ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**●జగ్గయ్యపేటలో అభివృద్ధి, సంక్షేమం విజయోత్సవ సభ ఘనంగా నిర్వహణ**





జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలోని ఉక్కు కళా వేదికలో శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**భారీ బైక్ ర్యాలీతో విజయోత్సవ సభకు శ్రీకారం**

విజయోత్సవ సభకు ముందు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ నివాసం వద్ద నుండి యువనాయకులు శ్రీరాం ధనుంజయ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందలాది వాహనాలతో ఉత్సాహంగా పాల్గొని పట్టణ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉక్కు కళా వేదికకు చేరుకుని విజయోత్సవ సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చిత్తశుద్ధితో పనిచేస్తూ అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ రాష్ట్రాన్ని పురోగతి దిశగా నడిపిస్తోందని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సామాజిక భద్రతా పింఛన్లను రూ.3,000 నుంచి రూ.4,000కు పెంచడం, దివ్యాంగుల పింఛన్లను రూ.6,000కు పెంచడం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, రైతులకు ఉచిత ఇసుక విధానం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు దిశగా చర్యలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, విద్యా మరియు వైద్య రంగాల బలోపేతం వంటి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని పేర్కొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ నేతకు ఆర్థిక సహాయం

**● సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు**



విజయవాడ (చైతన్యరథం): సెంట్రల్ నియోజకవర్గంలో 23వ. డివిజన్‌కు చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు దాసరి వసంత్‌కుమార్ ఇటీవల గుండె శస్త్రచికిత్స (హార్ట్ సర్జరీ) చేయించుకొని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యి ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా దాసరి వసంత్ కుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న బొండా ఉమా... ఆయన త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు. చికిత్స అనంతరం అవసరమయ్యే మందులు, వైద్య ఖర్చుల నిమిత్తం తన వంతు సహాయంగా రూ.10,000 నగదును అందజేశారు. ఈ సందర్భంగా దాసరి వసంత్ కుమార్ వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, అనారోగ్య సమయంలో తమ యోగక్షేమాలు తెలుసుకుంటూ ఇంటికి వచ్చి పరామర్శించడమే కాకుండా ఆర్థిక సహాయం అందించిన బొండా ఉమామహేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎక్స్ కార్పొరేటర్, టీడీపీ ఎక్స్ ఫ్లోర్ లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి, డివిజన్ అధ్యక్షులు చింత దుర్గారావు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# మూడోసారి గెలుపులోనే మజా తెలిసింది

## విజయోత్సవ సభలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): ఎమ్మెల్యే నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో 850 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. గత పదేళ్లలో చేయలేని అభివృద్ధిని ఈ రెండేళ్లలో చేశానన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో నిర్వహించిన 2 ఏళ్ళ నమ్మకం అభివృద్ధి సంక్షేమం విజయోత్సవ సభలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, జెన్ని రమణయ్య, జనసేన పార్టీ నాయకులు చిట్టమూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి, దుగ్గిశెట్టి సుజయ్ బాబు, నూనె మల్లికార్జున యాదవ్, బీజేపీ నాయకులు మండ్ల ఈశ్వరయ్య, ఎర్రబోలు రాజేష్, విజయ్ కుమార్ పాల్గొన్నారు. జెండా మోసిన కార్యకర్తలను ఎప్పటికి మర్చిపోనని ఎమ్మెల్యే కోటంరెడ్డి పేర్కొన్నారు. జనం మధ్యలో ఉండేవారే తమ దృష్టిలో నాయకుడన్నారు. ఎన్నికల సమయంలో డబ్బు సంచులతో వచ్చే వ్యక్తులకు టిక్కెట్లు ఇచ్చే ప్రశ్నే లేదు. పార్టీకోసం కష్టం చేసిన వారికే టిక్కెట్లు ఇస్తానన్నారు. గత రెండు ఎన్నికల్లో గెలిచినా రాని మజా మూడవసారి వేలకోట్ల కోటేశ్వరుడిమీద గెలిస్తే మజా వచ్చిందని అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి 850 కోట్ల రూపాయల నిధులు తెచ్చాడంటే దానికి కారణం కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనుభవం అని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. ఒకే వేదికపై కూటమి నాయకులందరినీ కలుపుకొని ఒక్కతాటిపైకి తీసుకువచ్చిన ఘనత కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిదన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి అడుగడుగునా సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,యువనేత నారా లోకేష్, ఆయా శాఖల మంత్రులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పై కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గుడివాడ అమర్నాథ్ చిత్రపటానికి కోడిగుడ్లతో కొట్టి తమ నిరసనను వ్యక్తం చేసిన రాజంపేట మహిళలు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

# అనంతలో అంబరాన్నంటిన కూటమి విజయోత్సవ సంబరాలు

అనంతపురం (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి దిగ్విజయంగా రెండేళ్ల పాలన పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం జిల్లాలో 2 ఏళ్ల నమ్మకం.. అభివృద్ధి.. సంక్షేమం పేరుతో అనంతపురం జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి ప్రక్కన కక్కలపల్లి రోడ్డులో ఉన్న నీలం రాజశేఖరరెడ్డి కన్వెన్షన్ సెంటర్ లో ఘనంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురము జిల్లా అధ్యక్షులు పూల నాగరాజుతోపాటు రాష్ట్ర ఆర్థిక ం ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ గారు, ఇంచార్జ్ మంత్రి టీజీ భరత్, జనసేన జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ ం, బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , ఇతరప్రజాప్రతినిధులు అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# కూటమి ప్రభుత్వంలో రెండేళ్ల సుపరిపాలన

## గిద్దలూరులో భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి రెండేళ్లు పూర్తి అయిన సందర్భంగా గిద్దలూరు పట్టణంలో ఘనంగా విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి శ్రీ సీతారామ కళ్యాణ మండపం వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గారు వేలాది మంది పార్టీ కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఉత్సాహంగా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ముందుగా గాంధీజి విగ్రహానికి పూల మాల వేసి బైక్ ర్యాలీ ని ప్రారంభించినారు పట్టణం లోని రహదారులు అన్నీ కార్యకర్తలు, బైక్ ర్యాలీతో రహదారులు కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి,పారదర్శక పాలనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని పురోగతి పథంలో నడిపించిందన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ర్యాలీ సందర్భంగా కార్యకర్తలు పార్టీ జెండాలతో, నినాదాలతో ఉత్సాహంగా పాల్గొని కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించారు. అనంతరం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ద్వారా మహిళలకు పెద్ద పీటవేస్తూ 16 స్వయం సహాయక సంఘాలకు 2 కోట్ల 60 లక్షల రూపాయలు చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు బైక్ ర్యాలీ లో పాల్గొన్నారు.

# శింగరకొండలో బోటింగ్, టూరిజం రెస్టారెంట్!

## ఏపీటీడీసీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ వెల్లడి



ఒంగోలు (చైతన్యరథం): ప్రకాశం జిల్లా అద్దంకి మండలంలోని శింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేసేందుకు ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు ఏపీటీడీసీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ తెలిపారు. శింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్, ట్రస్ట్ బోర్డు సభ్యులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ నూకసాని బాలాజీని కలిసి పలు అభివృద్ధి ప్రతిపాదనలను సమర్పించారు. దేవస్థానం సమీపంలోని సుమారు 600 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భవనాసి చెరువులో బోటింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని, అలాగే టూరిజం కార్పొరేషన్ ఆధ్వర్యంలోని 3 ఎకరాల స్థలంలో ఆధునిక టూరిజం రెస్టారెంట్ మరియు కాఫీ కేఫ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ప్రతిపాదనలను రాష్ట్ర విద్యుత్, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కూడా తన దృష్టికి తీసుకువచ్చినట్లు డాక్టర్ బాలాజీ తెలిపారు. ప్రకాశం జిల్లాలో పర్యాటకాభివృద్ధికి అనువైన ప్రాంతాలను గుర్తిస్తూ బోటింగ్, రెస్టారెంట్లు ఇతర పర్యాటక సదుపాయాల ఏర్పాటుకు అవకాశాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. అందులో భాగంగా శింగరకొండ ను ప్రాధాన్యత కలిగిన ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. వెంటనే స్పందించిన అధికారులు ఈరోజే శింగరకొండ ప్రాంతాన్ని సందర్శించి భవనాసి చెరువు, అందుబాటులో ఉన్న భూమి, పర్యాటక అవకాశాలు మరియు మౌలిక సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో బోటింగ్, టూరిజం రెస్టారెంట్, కాఫీ కేఫ్ వంటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తే శింగరకొండ కు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని డాక్టర్ బాలాజీ పేర్కొన్నారు. శింగరకొండను రాష్ట్ర పర్యాటక రంగంలో ఒక ప్రముఖ గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.

జోన్-5 (నంద్యాల, కర్నూలు, హిందూపురం, అనంతపురం, కడప) చైతన్యరథం

# నిషేధిత జాబితాలో భూములకు మోక్షం

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ నిర్ణయం , పాల్గొన్న ధర్మవరం ఇన్చార్జి శ్రీరామ్**




ముదిగుబ్బ (చైతన్యరథం): మండల కేంద్రంలో 250కుటుంబాలకు గత కొన్నేళ్లుగా ఉన్న సమస్యకు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ చొరవతో పరిష్కారం లభించింది. గుంజేపల్లి పొలంలోని సర్వే నెంబర్ 905-ఏలోని 3ఎకరాలను 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం ఒక నెల-ఒక నియోజకవర్గం- నాలుగు సందర్శనలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,డీఆర్వో కొండయ్య, ధర్మవరం ఆర్డిఓ సువర్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిటాల శ్రీరామ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు అధికారులకు వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిషేధిత జాబితాలో ఉన్న స్థలానికి విముక్తి కల్పిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ముదిగుబ్బ మండల కేంద్రంలో సుమారు 250మంది 3.28 ఎకరాల స్థలంలో గత కొన్నేళ్లుగా నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. అయితే 22-ఏ జాబితాలో ఉండటంతో ఎలాంటి క్రయ విక్రయాలు జరగడం లేదు. దీంతో 250మంది బాధితులు, పరిటాల శ్రీరామ్ సహకారంతో కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఆ 3.28 ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై బాధితులు, పరిటాల శ్రీరామ్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను శీఘ్రగతిన పరిష్కరించడం, రెవెన్యూ శాఖలో పారదర్శకతను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'ఒక నెల- ఒక నియోజకవర్గం- నాలుగు పర్యటనలు' కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలాంటి అర్జీలు పెండింగ్‌లో లేకుండా చూడడం, సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడం, ప్రజల ఫిర్యాదుల పరిష్కార సేవలను వారి ఇంటి వద్దకే చేర్చడం వంటి వాటిని ఈ కార్యక్రమం ద్వారా చేస్తున్నట్టు తెలిపారు. మరోవైపు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజలు పలు సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. వీటి పరిష్కారం కోసం ఎన్ని కార్యక్రమాలు నిర్వహించినా త్వరితగతిన పరిష్కారం లభించడం లేదన్నారు. అందుకే ప్రభుత్వం తాజాగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.

ఇందులో సమస్యపై ప్రజలు పదేపదే అర్జీలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా శాశ్వత పరిష్కారం చూపడం, కోర్టు వివాదాలను తగ్గించడం, ప్రభుత్వ పరిపాలనపై పౌరుల్లో నమ్మకాన్ని పెంచే విధంగా చేస్తోందన్నారు.

అదేవిదంగా ముదిగుబ్బ ప్రజలు నీటి సమస్యను పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకుపోగా అక్కడే వున్న ముదిగుబ్బ ఎంపీడీఓ ఇంజనీర్ కు ముదిగుబ్బలోని నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

# ఘనంగా కూటమి విజయోత్సవ సభ, భారీ ర్యాలీ

**తిరుపతి జిల్లా అధ్యక్షురాలు పనబాక లక్ష్మి తదితరులు**



శ్రీకాళహస్తి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ల ప్రజా పాలన పూర్తి చేసుకున్న శు భసందర్భంలో.. శుక్రవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన 'ఎన్డీఏ కూటమి విజయోత్సవ సభ' అత్యంత వైభవంగా, ఘనంగా ముగిసింది. ఈ మహాసభకు నియోజకవర్గ పరిధిలోని కూటమి శ్రేణులు, వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేశారు. ఈ విజయోత్సవ సభలో తిరుపతి తెలుగుదేశం పార్లమెంట్ అధ్యక్షురాలు, టిటిడి బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి, తుడా చైర్మన్ తిరుపతి పార్లమెంట్ టిడిపి జనరల్ సెక్రటరీ డాలర్స్ దివాకర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు రాష్ట్ర, పార్లమెంట్, జిల్లా నియోజకవర్గ స్థాయి కూటమి ముఖ్య నాయకులు అందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి, ఈ రెండేళ్ల ప్రగతి ప్రస్థానాన్ని కొనియాడారు. మన కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, రాబోయే రోజుల్లో శ్రీకాళహస్తిని ప్రగతి పథంలోకి తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.



### పుట్టపర్తిలో హోరెత్తిన విజయోత్సవ సభ

పుట్టపర్తి సాయి ఆరామంలో ఏర్పాటుచేసిన నియోజవర్గ స్థాయి కూటమి విజయోత్సవ భారీ సభలో పాల్గొన్న పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితోపాటు నియోజవర్గ అబ్జర్వర్ పార్వతమ్మ ,నియోజవర్గ జనసేన ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ , బిజెపి సుదర్శన్ ,యువతేజ నియోజవర్గంలోని అన్ని మండలాల తెదేపా బిజెపి, జనసేన మండలాల కన్వీనర్లు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు









# హిందూపురంలో విజయోత్సవ సభ

హిందూపురం (చైతన్యరథం): పట్టణం లో భారీ ర్యాలీ బహిరంగ సభ దిగ్విజయం చేయడం లో కీలక పాత్ర పోషించిన నాయకులకు, కార్యకర్తలకు అందరికీ పేరు, పేరునా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ధన్యవాదాలు తెలిపారు. హిందూపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ని ఆదరిస్తున్న ప్రజానీకానికి ధన్యవాదములు తెలియచేశారు. వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం, నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తానని, తమ కుటుంబం పట్ల చూపిస్తున్న ప్రేమాభిమానాలు మరువలేనివని వారి ఆధారాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నానన్నారు.



ఆత్మకూరు పట్టణంలోని యంయం ఫంక్షన్ హాల్ నందు జరిగిన శ్రీశైలం నియోజకవర్గం స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్‌లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ సునీల్ షెరాన్, అన్ని విభాగాల జిల్లా స్థాయి అధికారులతో కలిసి పాల్గొన్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి





# ఖతార్‌లో 'ఇండియన్ మ్యాంగో ఫెస్టివల్'

## సూక్ వాకిఫ్‌లోని ఈస్టర్న్ స్క్వేర్‌లో మూడవ ఎడిషన్ ప్రారంభం... భారతీయ మామిడి రకాలను రుచి చూసిన పలు దేశాల రాయబారులు, దౌత్యవేత్తలు

**దోహా:** ఖతార్‌లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూసే కాలానుగుణ కార్యక్రమాల్లో ఒకటైన 'ఇండియన్ మ్యాంగో ఫెస్టివల్' (స్థానికంగా 'హంబా ఎగ్జిబిషన్' అని పిలుస్తారు) మూడవ ఎడిషన్ సూక్ వాకిఫ్‌లోని ఈస్టర్న్ స్క్వేర్ ప్రారంభమైంది. ఇది అత్యుత్తమ భారతీయ మామిడి రకాలు, ఆహార ఉత్పత్తులను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. ఖతార్‌లోని భారత రాయబారి విపుల్ సమక్షంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ ఆఫీస్ ప్రతినిధి అబ్దుల్రెహ్మాన్ మహమ్మద్ అల్ నుఐమి ఈ ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలు దేశాల రాయబారులు, దౌత్యవేత్తలు పాల్గొన్నారు. ఖతార్‌లోని భారత రాయబార కార్యాలయ సహకారంతో ప్రైవేట్ ఇంజనీరింగ్ ఆఫీస్ సెలబ్రేషన్స్ కమిటీ దీనిని నిర్వహిస్తోంది. ఈ నెల 27వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు జరిగే ఈ ప్రదర్శన, సందర్శకులకు ఒక ప్రత్యేకమైన సాంస్కృతిక, వాణిజ్య అనుభవాన్ని అందిస్తుంది. భారతదేశపు అత్యుత్తమ మామిడి పండ్లు, మామిడి ఆధారిత ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శిస్తున్నారు.

రెండవ ఎడిషన్‌కు 1,14,400 మందికి పైగా సందర్శకులు హాజరయ్యారు. మొత్తం 1,30,000 కిలోలకు పైగా మామిడి పండ్లు అమ్మకాలు నమోదయ్యాయి. ఈ సంవత్సరం 35కి పైగా భారతీయ కంపెనీలు పాల్గొంటున్నాయి. ప్రసిద్ధ మామిడి రకాల్లో అల్ఫోన్సో, మల్లిక, కేసర్, లంగ్రా, దశహరితో పాటు అనేక ఇతర రకాలు ఉన్నాయని ఎగ్జిబిషన్ జనరల్ సూపర్‌వైజర్ ఖాలిద్ సైఫ్ అల్ సువైది తెలిపారు.

ఈ సందర్భంగా ఖతార్‌లో భారత రాయబారి హెచ్‌ఈ విపుల్ మాట్లాడుతూ... ఈ మ్యాంగో ఫెస్టివల్ ఇరు దేశాల మధ్య ప్రజా సంబంధాలను బలోపేతం చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. ఖతార్‌లోని ప్రజలు భారతీయ మామిడి పండ్లను ఎంతగానో ఇష్టపడతారని ఆయన పేర్కొన్నారు. భారత్, ఖతార్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం ఏటా 14 బిలియన్ దాలర్లకు పైగా ఉందని తెలిపారు. కారక్ టీ, బిర్యానీ, మామిడి పండ్లు, ఖర్జూరాలు సహా అనేక ఆహార ఉత్పత్తులు భారత్, ఖతార్, గల్ఫ్ ప్రాంతాన్ని కలిపే ఉమ్మడి సాంస్కృతిక వారసత్వంలో భాగంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.






# 24న 'వెటా ఇండియా' ప్రారంభం

**హైదరాబాద్:** మహిళా సాధికారతను ప్రోత్సహించే లక్ష్యంతో 'ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్' (WETA) ఇండియాను ఈ నెల 24న హైదరాబాద్‌లో అధికారికంగా ప్రారంభించనున్నారు. హనుమండ్ల ఝాన్సీరెడ్డి స్థాపించిన ఈ సంస్థ తెలుగు సంస్కృతికి అనుగుణంగా నాయకత్వం, విద్య, సామాజిక సేవ, కుటుంబ విలువల బలోపేతానికి ఒక బలమైన వేదిక కల్పించనుంది. తెలుగు రాష్ట్రాల్లోని మహిళా నాయకులు, పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలను ఒకే వేదికపైకి తీసుకురావాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. కేవలం మహిళలను భాగస్వాములుగానే కాకుండా కుటుంబాలు, సమాజ నిర్మాణంలో వారిని ముఖ్యమైన పాత్రధారులుగా తీర్చిదిద్దడమే ఈ సంస్థ ఉద్దేశం. భవిష్యత్తులో నాయకత్వ కార్యక్రమాలు, నెట్ వర్కింగ్ ఫోరమ్‌లు, సమాజ సేవా కార్యక్రమాల ద్వారా కొత్త తరం మహిళా నాయకులను ప్రోత్సహించేందుకు వెటా ఇండియా ప్రణాళికలు సిద్ధం చేసింది. "ఎంపవరింగ్ ఉమెన్, ఎన్‌రిచింగ్ ఫ్యామిలీస్, ఇన్‌స్పైరింగ్ జనరేషన్స్" అనే నినాదంతో ప్రారంభం కానున్న ఈ ఉద్యమం సామాజిక మార్పు, అభివృద్ధి దిశగా అడుగులు వేయనుంది.

## జూలై 12న తెలుగు కళా సమితి

# వార్షిక పిక్నిక్ వేడుకలు

**న్యూజెర్సీ:** న్యూజెర్సీలోని తెలుగు కళా సమితి (TFAS) ప్రతి సంవత్సరం నిర్వహించే వార్షిక పిక్నిక్ తేదీని ప్రకటించింది. ఈ వేడుక జూలై 12వ తేదీ ఆదివారం ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమం ఎడిసన్ సీనియర్ సిటిజన్ సెంటర్ (2963 వుడ్‌బ్రిడ్జ్ అవెన్యూ, ఎడిసన్, ఎన్జే 08837) వేదికగా ఉదయం పది గంటలకు ప్రారంభమవుతుంది. టీఎఫ్ఏఎస్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (2026–2028) ఆధ్వర్యంలో జరిగే ఈ పిక్నిక్‌లో పాల్గొనడానికి ఆసక్తి గలవారు ముందుగానే తేదీని నోట్ చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. మరిన్ని వివరాలకు www.tfasnj.org వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చని చెప్పారు.

## కాలిఫోర్నియాలో రేపు

# యోగా వేడుకలు

**కాలిఫోర్నియా:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ సాక్రమెంటో' ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తోంది. ఇది ఆదివారం ఉదయం ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతుంది. కాలిఫోర్నియాలోని ఫోల్సమ్, 4578 స్పారో డ్రైవ్‌లో ఉన్న ప్రాస్పెక్టర్ పార్క్ ఈ వేడుకకు వేదికగా నిలవనుంది. ఈ యోగా సెషన్‌ను 'ఇషా సర్టిఫైడ్ హఠా యోగా టీచర్' రవికిరణ్ కట్నం నిర్వహించనున్నారు. అంతే కాకుండా 'హార్ట్‌ఫుల్‌నెస్' ద్వారా ధ్యానం, 'సిరి సోవాక' ద్వారా చిరుధాన్యాల ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాలను ఇందులో భాగంగా ఏర్పాటు చేశారు. ప్రవేశం ఉచితం. పాల్గొనదలచిన వారు యోగా మ్యాట్, నీళ్ల బాటిల్ వెంట తెచ్చుకోవాలని నిర్వాహకులు సూచించారు. మరిన్ని వివరాలకు TAGS అధికారిక వెబ్‌సైట్ www.sactelugu.orgను సందర్శించవచ్చు లేదా sactags@gmail.comకు ఈ-మెయిల్ చేయవచ్చు.

## 26న శాన్‌హోసేలో

# రాక్‌స్టార్ డీఎస్పీ 'లైవ్ ఇన్ కన్సర్ట్'

**కాలిఫోర్నియా:** అమెరికాలోని ప్రవాస తెలుగు ప్రేక్షకులకు సరికొత్త సంగీత విందు అందించేందుకు సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్, రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ (DSP) కాలిఫోర్నియా వస్తున్నారు. ప్రముఖ ప్రవాస సంస్థ బే ఏరియా తెలుగు అసోసియేషన్ (బాటా), బే ఏరియా ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆధ్వర్యంలో "రాక్‌స్టార్ డీఎస్పీ లైవ్ ఇన్ కన్సర్ట్" అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. "బ్యాక్ అగైన్ ఇన్ ది బే!" అనే స్లోగన్‌తో వస్తున్న ఈ మెగా లైవ్ షో ఈ నెల 26వ తేదీ శుక్రవారం సాయంత్రం శాన్‌హోసే సివిక్ సెంటర్లో అత్యంత వైభవంగా జరగనుంది. ఈ భారీ కాన్సర్ట్‌కు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే ముమ్మరంగా సాగుతున్నాయి. టికెట్ల అమ్మకాలు శరవేగంగా జరుగుతున్నాయని, గ్రూప్ డిస్కౌంట్లు కూడా అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు.

ఈ లైవ్-ఇన్ కన్సర్ట్‌లో రాక్‌స్టార్ డీఎస్పీతో పాటు టాలీవుడ్‌కు చెందిన ఎంతోమంది క్రేజీ ప్లేబ్యాక్ సింగర్స్ ఒకే వేదికపై సందడి చేయనున్నారు. వారిలో రీటా, సమీరా భరద్వాజ్, సాగర్, కార్తీక్ మాల్యాల తమ అద్భుతమైన పాటలతో వేదికపై జోష్ నింపనున్నారు.

ఈ వేడుక టికెట్ల కోసం కస్టమర్లు bata.org వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని లేదా 510-421-3535, 650-776-1203 నంబర్ల ద్వారా సమాచారం తెలుసుకోవచ్చని, స్పాన్సర్‌షిప్ కోసం 408-242-5111 నంబరును సంప్రదించవచ్చని బాటా ప్రతినిధులు ఒక ప్రకటనలో వెల్లడించారు.




# సుప్రీం కోర్టులో టీఎన్ ప్రభుత్వానికి ఊరట



తమిళనాడు ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో ఊరట దక్కింది. అసెంబ్లీలో సీఎం విజయ్ బలపరీక్షపై సీబీఐ విచారణ కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. పిటిషన్‌లో పేర్కొన్నవి అస్పష్టమైన ఆరోపణలు మాత్రమేనని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఆరోపణలకు బలం చేకూర్చే ఆధారాలు లేవని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. మే 13న అసెంబ్లీ వేదికగా జరిగిన బలపరీక్షలో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన తన సంఖ్యాబలాన్ని సీఎం విజయ్ నిరూపించుకున్నారు. వీసీకే, సీపీఐ, సీపీఎం, ఐయూఎమ్ఎల్ పార్టీలు టీవీకే అధినేత విజయ్‌కు మద్దతు పలికాయి. 25 మంది అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలు కూడా టీవీకే అధినేత విజయ్‌కు అండగా నిలిచారు. డీఎంకే మాత్రం వాకౌట్ చేసింది. ఈ క్రమంలో సీఎంకు సభలో మద్దతు తెలిపిన ఎమ్మెల్యేల సంఖ్య 120కు చేరింది. మేజిక్ ఫిగర్‌కు అదనంగా ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతును సీఎం సాధించారు. అయితే, బలపరీక్షలో అక్రమాలు జరిగాయని ఈ సందర్భంగా ప్రతిపక్షం ఆరోపించింది. ఈ నేపథ్యంలో బలపరీక్షపై విచారణ కోరుతూ దాఖలైన పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం కొట్టివేసింది. పిటిషన్‌లో పేర్కొన్న ఆరోపణలకు బలం చేకూర్చే ఆధారాలేవీ లేవని సుప్రీం కోర్టు పేర్కొంది. అస్పష్టమైన, నిరాధార ఆరోపణలతో కూడిన పిటిషన్‌ను స్వీకరించలేమని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

# శివసేన బాటలో శరద్ పవార్ పార్టీ



మహారాష్ట్రలో శివసేన (యూబీటీ) చుట్టూ రాజకీయ దుమారం రేగుతుండగా తాజాగా శరద్ పవార్ ఎన్‌సీపీ, ఎస్పీ సైతం ఆ దిశగానే వెళ్తున్నట్టు ఊహాగానాలు వెలువడుతున్నాయి. శరద్ పవార్ వర్గానికి చెందిన పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు తమతో సంప్రదింపులు సాగిస్తున్నట్టు అజిత్ పవార్ నేషనలిస్ట్ పార్టీ బాంబు పేల్చింది. దీంతో ప్రస్తుతం శివసేన ఎదుర్కొంటున్న పరిస్థితినే ఎన్‌సీపీ ఎస్పీ ఎదుర్కొనే అవకాశం ఉందంటూ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శరద్ పవార్ పార్టీకి చెందిన పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు తమ పార్టీతో సంప్రదింపులు జరుపుతున్నట్టు ఎన్‌సీపీ సీనియర్ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా ధర్మారావు ఆత్రం వెల్లడించారు. దీంతో రాబోయే రోజుల్లో మహారాష్ట్రలో కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. అయితే, ఇలాంటి ప్రయత్నాలు జరుగుతున్న విషయాన్ని శరద్ పవార్ వర్గానికి చెందిన ఎంపీలు ఎవరూ ఇంతవరకూ ధ్రువీకరించలేదు. లోక్‌సభలో ఎన్‌సీపీ, ఎస్పీకి 8 మంది ఎంపీలు ఉండగా, రాజ్యసభలో ఒక ఎంపీ ఉన్నారు. పార్లమెంటరీ పార్టీలో చీలక జరగాలన్నా, అనర్హత వేటు నుంచి తప్పించుకోవాలన్నా పార్టీకి చెందిన మూడింట రెండు వంతుల మంది ఎంపీలు జతకట్టవలసి ఉంటుంది. చట్టబద్ధంగా విడిపోవాలంటే లోక్‌సభలో ఆరుగురు ఎంపీలు ఒకేతాటిపైకి రావాల్సి ఉంటుంది. లోక్‌సభలో ప్రస్తుతం ఎన్‌సీ ఎస్పీ ఎంపీలుగా సుప్రియా సూలే, అమోల్ కొల్హే, భజ్‌రంగ్ సోనావనే, నీలేశ్ లంకే, సురేష్ మెహత్రే, అమర్ కలే, భాస్కర్ భాగరె, ధైర్యషీల్ మోహితే పాటిల్ ఉన్నారు.

# దోషులెవరైనా విడిచే ప్రసక్తి లేదు

## విరాళాల చోరీ వివాదంపై యూపీ సీఎం యోగీ స్పందన



అయోధ్య రామాలయంలో విరాళాల చోరీ వివాదంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తొలిసారి స్పందించారు. దోషులు ఎవరైనప్పటికీ విడిచిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. శుక్రవారం అయోధ్య పర్యటనలో ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. రామభక్తుల మనోభావాలను దెబ్బతినే ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా సంయమనం పాటించాలని ప్రజలను కోరారు. ఎవరివద్దనైనా డాక్యుమెంటరీ సాక్ష్యాలు ఉంటే ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక విచారణ బృందానికి సమర్పించాలని కోరారు. ఆయోధ్య టెంపుల్ ట్రస్ట్ చేసిన విజ్ఞప్తితో సిట్ ఏర్పాటు చేశామని, వాస్తవాలను సిట్ వెలుగులోకి తీసుకువస్తుందనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. గౌరవం, సహనం వంటి శ్రీరాముని ఆదర్శాలను భక్తులు అనుసరించాలని, అయోధ్య, రామ జన్మభూమి ఆలయంపై ఎలాంటి దుష్ప్రచారానికి ఒడిగట్టవద్దని విజ్ఞప్తి చేశారు. రామాలయ ఉద్యమాన్ని సమాజ్‌పార్టీ, కాంగ్రెస్ వ్యతిరేకించాయని, గత ప్రభుత్వాలు రామభక్తులు, కరసేవకులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకున్నాయని గుర్తుచేశారు. అయోధ్యపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అవలభిస్తోందని యోగి ఆదిత్యనాథ్ ఆరోపించారు. రామాలయ నిర్మాణాన్ని వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు బూటకపు ఆందోళన చేస్తోందన్నారు. కోర్టులో సైతం రామాలయ ఉద్యమాన్ని ఆ పార్టీ నిస్సిగ్గుగా వ్యతిరేకించిందని చెప్పారు. రాముడే లేడంటూ సుప్రీంకోర్టులో అఫిడవిట్లు సమర్పించిందని అన్నారు. ఇదే పార్టీ ఇప్పుడు రామభక్తులకు అవమానం జరిగిందంటూ అవిశ్రాంతంగా విమర్శలకు దిగుతోందని చెప్పారు. సమాజ్‌వాదీ పార్టీ సైతం రామభక్తులను వంచించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. ఇదే వ్యక్తులు జైశ్రీరామ్ నినాదాలు చేసినందుకు కరసేవకులపై ఎందుకు కాల్పులు జరిపారో, ఎందుకు లాఠీలు ఝులిపించారో చెప్పాలన్నారు. ఇప్పుడు ఇతరులకు సుద్దులు చెబుతున్నారని ఘాటుగా విమర్శించారు.



# నక్సల్ రహిత భారత్ సాధనే లక్ష్యం

## అంతర్గత భద్రతలో కీలక మైలురాయిని చేరిందని హోం శాఖ ప్రకటన

నక్సల్ రహిత భారత్ లక్ష్య సాధనపై కేంద్ర హోం శాఖ ప్రకటన జారీ చేసింది. దేశ అంతర్గత భద్రతలో భాగంగా హోం శాఖ కీలక మైలురాయిని చేరిందని ప్రకటించింది. ఈ మేరకు నక్సలిజం అణచివేతపై నివేదికను విడుదల చేసింది. నక్సల్ రహిత భారత్ లక్ష్య సాధనలో అత్యంత వ్యూహాత్మక అడుగులు వేసినట్లు హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. 'ట్రేస్, టార్గెట్, న్యూట్రలైజ్' సిద్ధాంతంతో మావోయిస్టుల నెట్‌వర్క్‌ను భద్రతా దళాలు పూర్తిగా నిర్వీర్యం చేశాయని పేర్కొంది. ఒకప్పుడు నక్సలైట్లకు కోటలుగా ఉన్న వారి సురక్షిత ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నట్లు హోం శాఖ వెల్లడించింది. నక్సలిజంపై పోరులో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చి అధునాతన లొకేషన్ ట్రాకింగ్ సిస్టమ్‌లను రంగంలోకి దింపినట్లు తెలిపింది. కాల్ లాగ్ విశ్లేషణ, మొబైల్ డేటా అనలిటిక్స్ ద్వారా మావోల కమ్యూనికేషన్ వ్యవస్థను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. సోషల్ మీడియాలో నిరంతర నిఘా ద్వారా వారి డిజిటల్ ప్రచారం, నిధుల సమీకరణ, నియామకాలకు గట్టి బ్రేక్ వేసినట్లు వెల్లడించింది. సాంకేతిక ఇన్‌పుట్‌ల ద్వారా క్షేత్రస్థాయిలో ఉన్న భద్రతా దళాల కార్యాచరణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచినట్లు వివరించింది. కాగా, 'ఆపరేషన్ కగార్' పేరుతో 2026 మార్చి నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు దేశవ్యాప్తంగా వారి కదలికలపై నిఘా పెట్టింది. ఎన్‌కౌంటర్లలో కొంతమంది అగ్రనేతలను భద్రతా దళాలు మట్టుబెట్టగా.. మరికొంతమంది జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. మరోవైపు మావోయిస్టు కార్యకర్తలు, సానుభూతిపరులు కూడా భారీ సంఖ్యలో వివిధ రాష్ట్రాల పోలీసుల ఎదుట లొంగిపోయారు.

# మేకెదాటుపై టీఎన్ వ్యతిరేక తీర్మానం

కర్ణాటక ప్రభుత్వం కావేరీ నదిపై మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. డ్యామ్ నిర్మాణంతో కావేరి డెల్టా రైతులకు తీవ్రనష్టం కలుగుతుందని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తోంది. గత నెలలో తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణాన్ని అడ్డుకోవాలని వినతి పత్రం సమర్పించారు. కావేరి నిర్వాహక మండలిలో సభ్యులుగా ఉన్న రాష్ట్రాల ఆమోదం లేకుండా మేకెదాటు ప్రాజెక్టును చేపట్టడానికి వీలులేదని, ఈ విషయమై కేంద్ర జలశక్తి శాఖకు, కేంద్ర నీటి వనరులకు శాఖకు ఆదేశాలివ్వాలని మోదీని కోరారు.

### అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం..

తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య వివాదానికి దారి తీసిన మేకెదాటు ప్రాజెక్ట్‌పై తమిళనాడు అసెంబ్లీలో కీలక తీర్మానం జరిగింది. మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కర్ణాటక ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్ట్ కావేరి నదీ జలాల వివాదాల ట్రిబ్యునల్ తుది అవార్డుతో పాటు.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పూర్తిగా ఉల్లంఘిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పర్యావరణ, సాంకేతిక అనుమతులు సహా ప్రాజెక్టుకు సంబంధించిన ఎలాంటి అనుమతులూ ఇవ్వొద్దని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి కాంగ్రెస్, వీసీకే, ఇతర పార్టీలు మద్దతు తెలిపాయి.



# తెరుచుకున్న హర్మ్యూజ్ జలసంధి

## చమురు ఎగుమతులకు అరబ్ దేశాల సన్నాహాలు



అమెరికా ఇరాన్ మధ్య కుదిరిన తాజా ఒప్పందంతో అంతర్జాతీయంగా కీలకమైన హర్మ్యూజ్ జలసంధి ఎట్టకేలకు తెరుచుకుంది. దీంతో ముడి చమురు ఎగుమతులను తిరిగి ప్రారంభించేందుకు అరబ్ దేశాలు ముమ్మర సన్నాహాలు మొదలుపెట్టాయి. ఇందులో భాగంగా అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ తన కొనుగోలుదారులకు ఒక కీలక ప్రకటన చేసింది. పర్షియన్ గల్ఫ్‌లోని రేవుల నుంచి ముడి చమురు లోడింగ్‌ను తక్షణమే పునః ప్రారంభించాలని పిలుపునిచ్చింది. పర్షియన్ గల్ఫ్‌లో ఉన్న దాస్, జెర్కు దీవుల్లోని తమ ఓడరేవుల్లో ఏప్రిల్ 27 నుంచి లోడ్ అయి ఉన్న చమురు నిల్వలు సిద్ధంగా ఉన్నాయని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పేర్కొంది. అమెరికా, ఇరాన్ ఒప్పందం నేపథ్యంలో హర్మ్యూజ్ జలసంధి మీదుగా ఎలాంటి ఆటంకాలు లేకుండా రవాణా కొనసాగుతుందని ఆశిస్తున్నట్టు తెలిపింది. కొనుగోలుదారులు తమ సొంత ట్యాంకర్లను సమకూర్చుకోలేకపోతే.. తమ అనుబంధ నౌకల ద్వారా రవాణా సాయం అందిస్తామని కూడా స్పష్టం చేసింది.

కాగా భారత్‌కు చమురు ఎగుమతి చేస్తున్న దేశాల జాబితాలో రష్యాతో పాటు యూఏఈ కూడా ముందువరుసలో ఉంది. మే నెలలో ఈ దేశం నుంచి భారత్ సగటున రోజుకు 6.2 లక్షల బ్యారెళ్ల చమురును కొనుగోలు చేసింది. మరోవైపు... ఇటీవల తలెత్తిన ఉద్రిక్తతల నేపథ్యంలో యూఏఈ ఒపెక్ కూటమి నుంచి వైదొలిగిన సంగతి తెలిసిందే. చమురు ఉత్పత్తిని మరింత పెంచేందుకు యూఏఈ తీసుకున్న ఈ నిర్ణయం భారత్‌కు ఎంతో ప్రయోజనకరంగా మారనుంది. గుజరాత్‌కు చేరిన ఎల్ఎన్‌జీ ట్యాంకర్.. మూడు నెలల నిరీక్షణకు తెర!

గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా గత మూడు నెలలుగా నిలిచిపోయిన 'దిశా' అనే ఎల్ఎన్‌జీ ట్యాంకర్ ఎట్టకేలకు సురక్షితంగా భారత్‌కు చేరుకుంది. దాదాపు 62,370 మెట్రిక్ టన్నుల ద్రవీకృత సహజ వాయువు లోడ్‌తో ఉన్న ఈ భారీ ట్యాంకర్ శుక్రవారం గుజరాత్‌లోని దహేజ్ పోర్టుకు చేరుకుంది.ం

ఖతార్‌లోని రాస్ లఫాన్‌లో ఎల్ఎన్‌జీని నింపుకున్న ఈ నౌక.. ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగా గత మూడు నెలలకు పైగా గల్ఫ్ ప్రాంతంలోనే చిక్కుకుపోయింది. అమెరికా-ఇరాన్ దేశాలు శాంతి ఒప్పందానికి సంబంధించిన ఎంవోయూపై సంతకాలు చేసిన తర్వాత భారత్‌కు చేరుకున్న తొలి వాణిజ్య నౌక ఇదే కావడం విశేషం.



# సంక్షోభంలో ఇజ్రాయెల్ లెబనాన్

## లెబనాన్‌ను తగలెట్టండి : ఇజ్రాయెల్ మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు

## అమెరికా, ఇరాన్ చర్చలు వాయిదా

అమెరికా, ఇరాన్ మధ్య జరగాల్సిన కీలక చర్చలు వాయిదాపడ్డాయి. ఇరు దేశాల మధ్య యుద్ధాన్ని ముగించేలా స్విట్జర్లాండ్ వేదికగా జరగాల్సిన ఈ చర్చలు నిలిచిపోయినట్లు అధికారిక వర్గాలు ప్రకటించాయి. పరస్పర ఒప్పందం కుదిరిన కొద్ది గంటల్లోనే ఇజ్రాయెల్-హెజ్బొల్లా మధ్య పోరాటం తీవ్రరూపం దాల్చడమే దీనికి ప్రధాన కారణం. లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో 16 మంది మృతి చెందారు. ఈ నేపథ్యంలోనే చర్చలకు తాత్కాలికంగా దూరంగా ఉండాలని ఇరాన్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. కాగా ఈ చర్చల కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్విట్జర్లాండ్‌కు వెళ్లాల్సి ఉండగా.. చివరి నిమిషంలో ఆయన తన పర్యటనను వాయిదా వేసుకున్నారు. చర్చలు పునః ప్రారంభం కావాలంటే.. ముందుగా లెబనాన్‌పై దాడులు ముగుస్తాయనే హామీ ఇవ్వాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. ప్రస్తుతం లెబనాన్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తతలను శాంతింపజేయడానికి మధ్యవర్తులు తీవ్రంగా కృషి చేస్తున్నట్టు అధికారులు వెల్లడించారు. అమెరికా-ఇరాన్ మధ్య జరిగిన ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఉల్లంఘిస్తోందని వారు పేర్కొన్నారు. దీంతో హర్మ్యూజ్ జలసంధిలో ఆంక్షల సడలింపు, సముద్ర భద్రత, అణు సంబంధిత అంశాలు, ప్రాంతీయ హామీలపై జరగాల్సిన చర్చలు వాయిదాపడ్డాయి.

### లెబనాన్‌ను తగలబెట్టండి

ఇజ్రాయెల్, హెజ్బొల్లా మధ్య జరిగిన దాడుల్లో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ఆ దేశ జాతీయ భద్రతా శాఖ మంత్రి ఇతామర్ బెన్ గ్విర్ తీవ్రంగా స్పందించారు. లెబనాన్ మొత్తాన్ని తగలబెట్టాలంటూ ఆయన సైన్యానికి పిలుపునివ్వడం సంచలనం రేకెత్తిస్తోంది. తమ సైన్యం, ప్రజలు బలిదానానికి సిద్ధంగా లేరని ప్రపంచానికి స్పష్టం చేయాలనుకుంటున్నట్టు ఆయన తెలిపారు. ఈ సమస్య కేవలం మాటలతో తొలగిపోయేలా లేదని.. ఇప్పుడు నిప్పుతో మాట్లాడాల్సిన సమయం వచ్చిందని ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజాలెల్ స్మోట్రిచ్ కూడా వ్యాఖ్యానించడం గమనార్హం.

# ప్రపంచ విశ్వసనీయ భాగస్వామిగా భారత్ : ప్రధాని మోదీ



పారిస్: ప్రపంచానికి భారత్ ఒక విశ్వసనీయ భాగస్వామిగా ఎదుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు వృద్ధి, ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలు కల్పించే కీలక రంగాల్లో భారత్ భారీగా పెట్టుబడులు పెడుతోందని ఆయన వెల్లడించారు. ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ పారిస్‌లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో భారత సంతతి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. "ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి దేశం ఒక విశ్వసనీయమైన సరఫరా వ్యవస్థను, సుస్థిర భాగస్వామ్యాన్ని కోరుకుంటోంది. ఇందుకోసం దీర్ఘకాలిక భాగస్వామి కోసం ప్రపంచ దేశాలు అన్వేషిస్తున్నాయి. ఇటువంటి తరుణంలో ప్రపంచానికి అత్యంత నమ్మకమైన భాగస్వామిగా భారత్ అవతరిస్తోంది." అన్నారు. పారిస్ నగరం అద్భుతమైన ఆలోచనలకు, ఆవిష్కరణలకు నిలయమని, ఇక్కడి ప్రవాస భారతీయులు ఈ నగరానికి సరికొత్త కాంతులు తెచ్చారని ప్రధాని కొనియాడారు. భారత్ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిబింబమని, ఒక సామాన్య చాయ్‌వాలాను దేశానికి ప్రధానమంత్రిని చేసింది భారత ప్రజాస్వామ్యమేనని గుర్తుచేశారు. గత 12 ఏళ్లుగా దేశానికి సేవ చేయడం ఒక గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని తెలిపారు. ఈ కాలంలో దేశ జీడీపీ, విమానాశ్రయాల సంఖ్య, జాతీయ రహదారుల నిర్మాణం రెట్టింపయ్యాయని స్పష్టం చేశారు. దేశంలో సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయని, గత కొన్నేళ్లలో ఏకంగా 25 కోట్ల మంది పేదరికం కోరల నుంచి బయటపడ్డారని, ప్రజల జీవన ప్రమాణాలు మారుతున్నాయని వివరించారు. ప్రపంచ రూపురేఖలను మార్చే స్థాయికి నేడు భారతదేశం ఎదిగిందని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. భారత్, ఫ్రాన్స్ మధ్య సంబంధాలు ప్రత్యేక అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి చేరుకున్నాయని ప్రధాని మోదీ వెల్లడించారు. ఇందులో భాగంగానే, వచ్చే ఏడాది ఇరుదేశాలు కలిసి ఉమ్మడిగా 'తృష్ణ' అనే అత్యాధునిక ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపనున్నాయి. ఈ ఉపగ్రహం ప్రపంచవ్యాప్తంగా నీటివనరుల నిర్వహణకు, ఆహార భద్రతకు ఎంతో ఉపయోగపడనుందని ప్రధాని మోదీ ఈ సందర్భంగా ప్రకటించారు.

# వుహాన్ ల్యాబ్‌కు... ఫౌసీ నిధులు



చైనాలోని వుహాన్ ల్యాబ్ నుంచి కరోనా వైరస్ లీకైన విషయం తెలిసిందే. అయితే ఆ ల్యాబ్‌కు అమెరికా డాక్టర్ ఆంథోనీ ఫౌసీ నిధులను మళ్లించారని నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ ఆరోపించారు. అమెరికా పన్నుదారుల సొమ్మును అక్రమరీతిలో వుహాన్ ల్యాబ్‌కు ఇచ్చినట్టు ఆమె తెలిపారు. కరోనా వైరస్ లీకేజీ అంశంలో వాస్తవాలను ఫౌసీ దాచిపెట్టారని ఆరోపించారు. అమెరికా జాతీయ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ సంచలన ఆరోపణలు చేశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు బైడెన్‌కు మెడికల్ అడ్వైజర్‌గా ఉన్న డాక్టర్ ఆంథోనీ ఫౌసీ.. చైనాలోని వుహాన్ వైరాలజీ ఇన్‌స్టిట్యూట్‌కు ఫండింగ్ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. కొవిడ్-19 వ్యాప్తికి కారణమైన ఆ ల్యాబ్‌పై సమాచారాన్ని దాచి పెట్టే విధంగా ఫౌసీ ప్రవర్తించారిన ఆమె తెలిపారు.

వుహాన్ ల్యాబ్ గురించి అమెరికా కాంగ్రెస్‌ను కూడా ఫౌసీ తప్పుదోవ పట్టించారని తులసీ గబ్బార్డ్ పేర్కొన్నారు. నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ హోదా నుంచి వైదొలుగుతున్న తులసీ గబ్బార్డ్.. తన ఆఫీసు చివరి రోజున ఈ సంచలన విషయాలను వెల్లడించారు. కరోనా వైరస్ వ్యాప్తికి, చైనాలోని వుహాన్ వైరాలజీ ల్యాబ్‌కు కనెక్షన్ ఉన్నట్లు గతంలో అమెరికా ఆరోపించిన విషయం తెలిసిందే. అయితే తన వద్ద ఉన్న క్లాసిఫైడ్ సమాచారాన్ని బయటపెడుతున్నట్లు తులసీ పేర్కొన్నారు. కొవిడ్ వివాదంలో ఫౌసీ పాత్రను బుట్టదాఖలు చేయాలన్న ఉద్దేశంతో ఈ విషయాన్ని వెల్లడిస్తున్నట్లు ఆమె చెప్పారు. తాను రిలీజ్ చేసిన సమాచారంలో గతంలో వెల్లడి కాని అనేక విషయాలు ఉన్నట్లు ఆమె చెప్పారు. వుహాన్‌లోని కరోనా వైరస్ రీసర్చ్ సంస్థకు ఫౌసీ నిధులు అందించినట్లు ఆమె ఆరోపించారు. కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో.. ఇంటెలిజెన్స్ అధికారులతో కలిసి ఫౌసీ వ్యవహరించిన తీరును ఆమె తన డాక్యుమెంట్‌తో డీక్లాసిఫై చేశారు. అమెరికా


### తులసీ గబ్బార్డ్ సంచలన ఆరోపణ

పన్నుదారులకు చెందిన నిధులను అక్రమ రీతిలో వుహాన్ రీసర్చ్ ల్యాబ్‌కు ఫౌసీ తరలించారని, ఈ విషయాన్ని కప్పిపుచ్చేందుకు ఇంటెలిజెన్స్ కమ్యూనిటీతో రాజకీయంగా వత్తిళ్లు తెచ్చినట్లు తులసీ గబ్బార్డ్ ఆరోపించారు. వుహాన్ ల్యాబ్‌లో కరోనా వైరస్ గురించి ఫౌసీకి తెలుసు అని, కానీ ఆయన అమెరికా ప్రజలను, ఉభయసభలను తప్పుదోవ పట్టించారని ఆమె ఆరోపించారు. గతంలో అమెరికా అంటువ్యాధుల సంస్థ(ఎన్ఐఏఐడీ)కి అధిపతిగా ఫౌసీ బాధ్యతలు నిర్వర్తించారు. వుహాన్ వైరాలజీ ల్యాబ్‌లో గబ్బిలాలకు చెందిన కరోనా వైరస్‌పై పరిశోధన జరుగుతున్న అంశం గురించి తెలుసుకునేందుకే.. ఫౌసీ ప్రజల నిధులను దుర్వినియోగం చేసినట్లు గబ్బార్డ్ తన ప్రకటనలో ఆరోపించారు. కరోనా సమయంలో అధ్యక్షుడు ట్రంప్, ఫౌసీ మధ్య కూడా విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే.

# అతడు మరో నాలుగేళ్ల ఆడతాడు...

### తేల్చి చెప్పిన ఆర్సీబీ సీఈవో రాజేష్ మీనన్

ఐపీఎల్ చరిత్రలో విరాట్ కోహ్లీది, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుది విడదీయరాని బంధం. 2008 లీగ్ ప్రారంభమైనప్పటి నుంచి నేటి వరకు ఒకే ఫ్రాంచైజీ తరపున 19 సీజన్లలో ఆడిన ఏకైక ఆటగాడిగా ఈ బ్యాటింగ్ దిగ్గజం నిలిచాడు. తాను జట్టు మారే ప్రణాళికలు లేవని, తన ఐపీఎల్ కెరీర్‌ను ఆర్సీబీతోనే ముగించాలనుకుంటున్నానని కోహ్లీ పలు సందర్భాల్లో స్పష్టం చేశాడు. ఆర్సీబీ అభిమానులు ఏళ్లుగా ఎదురుచూస్తున్న కలను నిజం చేస్తూ వరుసగా గత రెండు సీజన్లలో ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకోవడం ద్వారా ఆర్సీబీ తమ టైటిల్ కరువును తీర్చుకుంది.




ఈ క్రమంలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఐపీఎల్ భవిష్యత్తుపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సీఈవో రాజేష్ మీనన్ కీలక వ్యాఖ్యలు చేశారు. కోహ్లీ మరో 3 నుంచి 4 ఏళ్ల పాటు ఐపీఎల్లో ఆర్సీబీ తరపునే ఆడతారని ఆయన స్పష్టం చేశారు. రిటైర్మెంట్ తర్వాత కూడా కోహ్లీ ఫ్రాంచైజీతో కొనసాగుతారని పేర్కొన్నారు. 'అతను పూర్తి ఫిట్‌గా ఉన్నాడు. ఆట పట్ల అతనికి ఉండే తపన ఏమాత్రం తగ్గలేదు. ఈ ఐపీఎల్ సీజన్లో అతనిలో కనిపించిన ఉత్సాహం చూస్తుంటే మరికొంత కాలం ఆడేందుకు ఎలాంటి సమస్యా ఉండదు. అనుభవజ్ఞుడైన విరాట్ లాంటి బ్యాటర్ జట్టుకు ఎంతో ఉపయోగకరం' అని రాజేష్ స్పష్టం చేశారు.

## కార్ల్‌సన్‌కు అర్జున్ షాక్

### ఫిడే వరల్డ్ టీమ్ చాంపియన్‌షిప్




హాంకాంగ్: ప్రపంచ నెం.1 ప్లేయర్ మాగ్నస్ కార్ల్‌సన్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇటీవల నార్వే చెస్ చాంపియన్‌షిప్‌లో భారత యువ గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద చేతిలో ఓటమిపాలైన కార్ల్‌సన్‌కు ఈసారి మరో యువ జీఎం ఇరిగేసి అర్జున్ నుంచి దిమ్మతిరిగే షాక్ ఎదురైంది. ప్రతిష్టాత్మక ఫిడే ప్రపంచ ర్యాపిడ్, బ్లిట్జ్ టీమ్ చాంపియన్‌షిప్‌లో భాగంగా జరిగిన ఆరో రౌండ్ పోరులో తెలంగాణకు చెందిన అర్జున్.. కార్ల్‌సన్‌పై చిరస్మరణీయ విజయం సాధించాడు. టీమ్ ఎంజీడీ1 తరపున బరిలోకి దిగిన అర్జున్ 30 ఎత్తుల్లోనే కార్ల్‌సన్‌ను చిత్తుచేశాడు. నల్లపావులతో గేమ్ ఆడిన అర్జున్.. ఈ నార్వే స్టార్ ప్లేయర్‌కు దీటైన పోటీనిస్తూ ముందుకు సాగాడు. టీమ్ ఎంజీడీ1 13 పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతుండగా, డ్రాగన్ చిల్లింగ్ (14) అగ్రస్థానంలో ఉంది.

## హర్షిత్ రాణా రీ ఎంట్రీ

ఆఫ్ఘనిస్తాన్‌తో శనివారం చెన్నైలో జరగబోయే మూడో వన్డే మ్యాచ్‌కు ముందు భారత క్రికెట్ జట్టులో ఒక ఊహించని మార్పు చోటుచేసుకుంది. యువ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణాను భారత జట్టులోకి అదనంగా ఎంపిక చేస్తున్నట్లు బీసీసీఐ అధికారికంగా ప్రకటించింది. ఇప్పటికే మొదటి రెండు వన్డేల్లో ఘన విజయాలు సాధించిన భారత్, మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను 2–0 తేడాతో కైవసం చేసుకుంది. నేడు జరగబోయే చివరి వన్డేలో కూడా గెలిచి క్లీన్ స్వీప్ చేయాలని టీమిండియా పట్టుదలగా ఉంది.




# ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటింగ్ కోచ్!

### ఐపీఎల్‌లోకి యువరాజ్ సింగ్ రీ ఎంట్రీ

భారత క్రికెట్ అభిమానులకు సరికొత్త జోష్ ఇచ్చే వార్త ఇది. టీమిండియా మాజీ స్టార్, ఆల్‌రౌండర్, సిక్సర్ల వీరుడు యువరాజ్ సింగ్ మళ్లీ ఐపీఎల్‌లో సందడి చేయబోతున్నాడు. అయితే ఈసారి ఆయన పరుగుల వరద పారించడానికి ప్లేయర్‌గా కాకుండా ఆటగాళ్లకు దిశానిర్దేశం చేసే కోచ్‌గా కొత్త అవతారంలో బరిలోకి దిగుతున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఐపీఎల్ సీజన్ నుంచి ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటింగ్ కోచ్‌గా యువరాజ్ సింగ్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు ఐపీఎల్ వర్గాల ద్వారా బలమైన సమాచారం అందుతోంది.

**గంగూలీ వ్యూహంతోనే యువీ ఎంట్రీ!**

గత రెండు సీజన్లుగా ఢిల్లీ క్యాపిటల్స్ 'డైరెక్టర్ ఆఫ్ క్రికెట్'గా సేవలందించిన టీమిండియా మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ రాబోయే సీజన్ కోసం జట్టును మరింత బలోపేతం చేసే పనిలో పడ్డారు. జట్టులో సమూల మార్పులు చేయాలని భావిస్తున్న గంగూలీ... యువరాజ్ సింగ్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ సపోర్ట్ స్టాఫ్‌లోకి తీసుకురావాలని మేనేజ్‌మెంట్‌కు గట్టిగా ప్రతిపాదించినట్లు గంగూలీ చేసిన ఈ ప్రతిపాదనకు ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం కూడా సానుకూలంగా స్పందించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. ఢిల్లీ ఫ్రాంచైజీతో కలిసి పనిచేసేందుకు, యువ క్రికెటర్లకు తన అనుభవాన్ని పంచుకునేందుకు యువరాజ్ సింగ్ కూడా ఆసక్తి చూపిస్తున్నట్లు సమాచారం.

**సహాయక సిబ్బందిలో మార్పులు**

కొత్త సీజన్ సమయానికి ఢిల్లీ క్యాపిటల్స్ మేనేజ్‌మెంట్ తమ సహాయక సిబ్బంది బృందంలో పలు కీలక మార్పులు చేసేందుకు ముమ్మరంగా సంప్రదింపులు జరుపుతోంది. యువరాజ్‌సింగ్ వంటి దిగ్గజఆటగాడు మెంటార్ లేదా బ్యాటింగ్ కోచ్‌గా వస్తే జట్టులోని యువ హిట్టర్లకు అదికొండంత అండగా మారుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. దీనిపై త్వరలోనే ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.



# గోల్డెన్ బూట్ రేసు లీడింగ్‌లో మెస్సి, డేవిడ్



ఫిఫా వరల్డ్ కప్ 2026 ఫుల్ స్వింగ్‌లో సాగుతోంది. మేటి ప్లేయర్లు తమ టాలెంట్ ప్రదర్శిస్తున్నారు. ఇక అడిడాస్ గోల్డెన్ బూట్ రేసులో మెస్సి, డేవిడ్ ఉన్నారు. ఈ ఇద్దరూ ఇప్పటికే టోర్నీలో హ్యాట్రిక్ గోల్స్ కొట్టారు. అత్యధిక గోల్స్ కొట్టిన ప్లేయర్‌కు గోల్డెన్ బూట్ అవార్డును ప్రజెంట్ చేసే విషయం తెలిసిందే. అర్జెంటీనా స్టార్ లియోనిల్ మెస్సి గ్రూజ్–జేలో అల్జీరియాతో జరిగిన తొలి మ్యాచ్‌లోనే హ్యాట్రిక్ గోల్స్ చేశాడు. ఆరో వరల్డ్ కప్ ఆడుతున్న మెస్సి.. ఇప్పటికే 16 గోల్స్ చేసి.. ఆల్ టైం లీడింగ్ స్కోరర్ మిరోస్లేవ్ క్లోస్‌తో సమంగా నిలిచాడు.

కోహోస్ట్ మెక్సికో ప్లేయర్ జోనాథన్ డేవిడ్ కూడా హ్యాట్రిక్ గోల్స్ చేశాడు. ఖతార్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను మూడు గోల్స్ తీశాడు. దీంతో మెస్సి, డేవిడ్.. గోల్డెన్ బూట్ రేసులో ముందున్నారు. ప్రస్తుతం ఇంకా గ్రూప్ స్టేజ్ దశలోనే వరల్డ్‌కప్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. మరోవైపు అనేక మంది మేటి ప్లేయర్లు కూడా గోల్డెన్ బూట్ రేసులో ఉన్నారు. కైలియన్ ఎంబాపే, ఎర్లింగ్ హాలాండ్, హ్యారీ కేన్ కూడా ఆ రేసులో ఉన్నారు. ఇప్పటిదాకా ఈ టోర్నీలో 9 మంది ప్లేయర్లు రెండేసి గోల్స్ చేశారు.

ఒకవేళ టోర్నీలో ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది ప్లేయర్లు అత్యధిక స్థాయిలో గోల్స్ చేస్తే... అప్పుడు అసిస్ట్‌ల ఆధారంగా గోల్డెన్ బూట్ విజేతను నిర్ధారిస్తారు. గోల్ స్కోరింగ్ చేసే ప్లేయర్‌కు ఎంత మంది బంతిని అందిస్తారో దాని ఆధారంగా అసిస్ట్‌లను ఫిఫా టెక్నికల్ టీమ్ నిర్ణయిస్తుంది. ఒకవేళ అసిస్ట్‌లు కూడా సమానంగా ఉంటే అప్పుడు టోర్నీలో ఆ ప్లేయర్ ఎన్ని నిమిషాలు ఆడారన్న దాని ఆధారంగా విజేతను ప్రకటిస్తారు.

# మోదీజీ! మీరు జోక్యం చేసుకోండి

### ప్రధానికి మనికా బాత్రా వినతి

న్యూఢిల్లీ: రాబోయే ప్రతిష్టాత్మక ఆసియా క్రీడలు–2026 కోసం భారత టేబుల్ టెన్నిస్ ప్రధాన జట్టులో తనకు చోటు దక్కకపోవడం పై దేశీయ స్టార్‌ప్యాడ్లర్, ఒలింపియన్ మనికా బాత్రా(31) తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జపాన్‌లోని ఐచి–నగోయా వేదికగా సెప్టెంబరు 20 నుండి 28 వరకు ఈ టోర్నమెంటు జరగనుంది. టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించిన 10 మంది సభ్యుల ప్రధాన జట్టులో మనికాకు చోటు దక్కలేదు. ఆమెను కేవలం రిజర్వ్ ప్లేయర్‌గా మాత్రమే ఎంపిక చేశారు. ఈ నిర్ణయంపై స్పందిస్తూ శుక్రవారం ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. జట్టు ఎంపిక ప్రక్రియలో పారదర్శకత లోపించిందని ఆరోపిస్తూ.. ఈ వ్యవహారంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ జోక్యం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. "ఆసియా గేమ్స్ ప్రధాన జట్టు నుండి నన్ను దూరంపెట్టడం తీవ్ర నిరాశకు గురిచేసింది.నన్నుఎందుకు ఎంపిక చేయలేదనే దానికి సంబంధించి ఫెడరేషన్ నుండి నాకు ఎలాంటిస్పష్టమైన సమాచారంరాలేదు." అని మనికా వాపోయింది.గత ఆసియా క్రీడల సెలెక్షన్ సైకిల్‌లో జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్స్ పరిమితులు వెలుపల ఉన్న కొంత మంది ఆటగాళ్లకు ప్రత్యేక మినహాయింపులు ఇచ్చిమరీ జట్టులోకి తీసుకున్నారు. కానీ ఇప్పుడు నావిషయంలో మాత్రంవేరే నిబంధనలను వర్తింపజేస్తున్నారని ప్రశ్నించింది.






## టీజీ20 లీగ్‌కు వేళాయె!

తెలంగాణ క్రికెట్‌కు నూతనోత్సాహం తీసుకురావాలనే సంకల్పంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న టీజీ20 లీగ్ ప్రారంభానికి సర్వం సిద్ధమైంది. ఈ నెల 21వ తేదీ నుంచి ఈ లీగ్ పోటీలు ఎంతో గ్రాండ్‌గా ప్రారంభం కానున్నాయి. టోర్నీలో భాగంగా ఈ నెల 23న జరగబోయే కీలక మ్యాచ్‌లో హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ జట్టు తన తొలి మ్యాచ్‌లో పాలమూరు స్ట్రైకర్స్‌తో తలపడనుంది. ఈ రసవత్తరమైన మ్యాచ్‌కు సంబంధించిన టిక్కెట్లు ఇప్పటికే డిస్ట్రిక్ట్ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి వచ్చాయి.

చైతన్య రథం
# సినిమా
శనివారం 20 జూన్ 2026 X

# ఫోక్ సింగర్ నాగదుర్గకు బంపర్ ఆఫర్

## ఆ టాప్ బ్యానర్‌లో హీరోయిన్‌గా లక్కీ ఛాన్స్!




'కాపోళ్ల ఇంటికాడా', 'పేరుగల్ల పెద్దిరెడ్డి', 'దారి పొంటొొతుండు' వంటి విలక్షణమైన జానపద గీతాలతో, తన అద్భుతమైన నృత్యంతో యూట్యూబ్‌లో మిలియన్ల కొద్దీ వ్యూస్ సొంతం చేసుకున్న ప్రముఖ ఫోక్ సింగర్, డాన్సర్ నాగదుర్గ టాలీవుడ్‌లో బంపర్ ఆఫర్ కొట్టేసింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై తన మార్కు జానపద నృత్యాలతో సెన్సేషన్ సృష్టించిన ఈ తెలంగాణ జానపద కళాకారిణి, ఇప్పుడు ఏకంగా సిల్వర్ స్క్రీన్‌పై హీరోయిన్‌గా అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. ప్రముఖ క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్‌కి చెందిన 'సుకుమార్ రైటింగ్స్', సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్‌కి చెందిన 'బన్నీ వాస్ ప్రొడక్షన్స్' సంయుక్తంగా నిర్మిస్తున్న ఒక క్రేజీ ప్రాజెక్టులో నాగదుర్గకు హీరోయిన్‌గా లక్కీ ఛాన్స్ దక్కింది.

ఈ సినిమాలో హీరోగా వైవిధ్యమైన పాత్రలతో టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రియదర్శి నటించబోతున్నాడు. ఈ సినిమాతో వంశీ రెడ్డి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ఇప్పటికే 'కలివి వనం' అనే ఓ విలక్షణమైన చిత్రంలో నటించిన నాగదుర్గ, ఆ తర్వాత తమిళంలోనూ ఓ క్రేజీ ప్రాజెక్ట్‌లో నటించింది. ఇప్పుడు టాలీవుడ్‌లోని మోస్ట్ సక్సెస్‌ఫుల్ బ్యానర్ల నిర్మాణంలో ప్రియదర్శి సరసన లీడ్ రోల్‌పొంది ఇండస్ట్రీలో హాట్ టాపిగ్గా మారింది. నాగదుర్గ పల్లెటూరి నేపథ్యం, ఆమె సహజ సిద్ధమైన నటన, హావభావాలు ఈ చిత్రానికి ప్రధాన బలం కానున్నాయని తెలుస్తోంది. ఈ కాంబినేషన్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు, టైటిల్,నటీనటుల పూర్తివివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా తెరకెక్కబోతున్నట్టు సమాచారం.



## థమన్ పెద్ద మనసు
## మహేష్‌బాబు ఫ్యాన్స్ పిల్లల చదువుకు అండ

ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్ఎస్ థమన్ మరోసారి తన పెద్ద మనసును చాటుకున్నారు. సూపర్ స్టార్ మహేష్‌బాబుకు తీవ్ర అభిమాని అయిన రాజేష్ అనే వ్యక్తి గత ఏడాది మరణించగా.. ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ నిర్మాత ఎస్‌కేఎన్ గతంలోనే 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించి రూ.2లక్షల ఆర్థిక సాయం అందించారు. ఆ సమయంలోనే థమన్ కూడా స్పందిస్తూ.. ఆ మరణించిన అభిమాని చిన్న పిల్లల చదువుకు సంబంధించిన పూర్తి బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.

**గుర్తుచేసిన నెటిజన్..**
**వెంటనే స్పందించిన థమన్**

ఇటీవల జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తన చిన్నారి అభిమాని నిరంజన్‌ను కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఫొటోలను ట్యాగ్ చేస్తూ నిరంజన్ అనే నెటిజన్, థమన్‌నుద్దేశించి.. "బ్రదర్, గతంలో మీరు రాజేష్ పిల్లల చదువు విషయంలో చేసిన వాగ్దానంపై మీ స్పందన కోసం ఎదురుచూస్తున్నాం. ఇప్పటికే స్కూళ్లు కూడా ప్రారంభమయ్యాయి" అంటూ జూన్ 17న ట్వీట్ చేశారు. దీనిపై థమన్ అత్యంత వేగంగా స్పందించారు. తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ.. రాణీ పిల్లలైన శివరామ్, సారికశ్రీల స్కూల్ ఫీజులను తక్షణం చెల్లించారు. అంతే కాకుండా అందుకు సంబంధించిన ఫీజు రసీదులను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.

**స్కూల్ పూర్తయ్యే వరకు నాదే బాధ్యత!**

"సోదరా, నేను స్కూల్ ఫీజు కట్టేశాను. ఈ విషయాన్ని వారి కుటుంబానికి తెలియజేయండి. ఆ పిల్లల పాఠశాల విద్య పూర్తయ్యేంత వరకు వారి చదువుకయ్యే పూర్తి బాధ్యత నాదే. చిన్నారులు రాణించేలా మనమంతా వారిని ప్రోత్సహిద్దాం" అంటూ థమన్ పేర్కొన్నారు. సమయానికి స్పందించి పిల్లల చదువుకు అండగా నిలిచిన థమన్ ఉదారతపై నెటిజన్లు, మహేష్‌బాబు అభిమానులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

ఇక థమన్ కెరీర్ విషయానికి వస్తే.. ప్రస్తుతం ఆయన చేతినిండా క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. అఖిల్ అక్కినేని 'ఏజెంట్', వెంకటేష్–త్రివిక్రమ్ కాంబినేషన్ మూవీ 'ఆదర్శ కుటుంబం', కొరియన్ కనకరాజ్ చిత్రం, 'ఇట్లు అర్జున', బాలకృష్ణ–గోపీచంద్ మలినేని కాంబినేషన్ సినిమాతో పాటు 'చిరు–బాబీ మూవీ', 'సిగ్మా' వంటి పలు భారీ చిత్రాలకు ఆయన సంగీతాన్ని అందిస్తున్నారు.

# సంధ్య థియేటర్ ఘటన
# అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు



సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హీరో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. సోమవారం వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు ఆ11 నిందితుడిగా చేర్చారు. థియేటర్ యజమాన్యాన్ని 1 నుంచి 10 వరకు నిందితులుగా చేర్చారు. 23 మందిని నిందితులుగా చేర్చి పోలీసులు చార్జ్‌షీట్ వేశారు. సంధ్య థియేటర్ ఘటనలో ఇప్పటివరకు 19 మందికి సమన్లు జారీ అయ్యాయి.

2024 డిసెంబరు 4న సంధ్య థియేటర్‌లో 'పుష్ప2' ప్రీమియర్ సందర్భంగా తొక్కిసలాట చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. అయితే ఈ కేసుకు సంబంధించి అల్లు అర్జున్ లీగల్ టీమ్ స్పందిస్తూ... సోమవారం జరిగే విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావాలని నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ విషయంపై త్వరలోనే మరిన్ని వివరాలు వెల్లడిస్తామని తెలిపింది. ఈ ఘటనకు సంబంధించిన వివిధ వ్యక్తులు, సంస్థల పాత్రలు, బాధ్యతలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సోమవారం జరగనున్న విచారణ ఈ కేసులో కీలక పరిణామంగా మారనుంది.



## కాజల్ అగర్వాల్ బర్త్‌డేకు బాలయ్య గిఫ్ట్

### NBK111లో హీరోయిన్‌గా ఎంట్రీ, ఫస్ట్ లుక్ విడుదల

నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం చీదీఖ111 నుంచి మేకర్స్ బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. హీరోయిన్ కాజల్ అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ చిత్రంలో కాజల్ హీరోయిన్‌గా నటిస్తున్నట్టు అధికారికంగా ప్రకటించారు. దీంతో గత కొన్ని వారాలుగా ఈ ప్రాజెక్ట్‌పై నెలకొన్న ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పడింది. తాజాగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కాజల్ సింపుల్ చీరకట్టులో, కళ్లజోడు ధరించి అత్యంత గంభీరంగా కనిపించింది. కార్యాలయ వాతావరణంలో నిలబడి ఉన్న ఆమె లుక్‌లో సీరియస్‌నెస్, పవర్‌ఫుల్ వైబ్ స్పష్టంగా కనిపిస్తోంది. స్టార్ హీరోయిన్ను ఇలా డీ–గ్లామర్ లుక్‌లో చూపించడంతో పాత్రపై క్యూరియాసిటీ ఒక్కసారిగా పెరిగింది. పోస్టర్‌తో పాటు చిత్ర బృందం కాజల్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ... ఈ సినిమా ఆమె కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొంది.

'భగవంత్ కేసరి' తర్వాత బాలకృష్ణ, కాజల్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రమిది. 'భగవంత్ కేసరి'లో కాజల్ పాత్రకు మంచి పేరొచ్చిన సంగతి తెలిసిందే. అయితే చీదీఖ111లో మాత్రం ఆమె పూర్తిస్థాయి కథానాయికగా, కథను మలుపు తిప్పే కీలక పాత్రలో కనిపించనుందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెప్తున్నాయి. యాక్షన్, ఎమోషన్ మేళవింపుగా భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్ర షూటింగ్ ఇప్పటికే శరవేగంగా జరుగుతోంది.

# 18 నెలలు మౌనం:
## రణ్‌వీర్ సింగ్

బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ 'డాన్ 3' వివాదంపై కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ అంశంపై కనీసం 18 నెలల పాటు ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని, అలాగే ఏ జర్నలిస్టుకూ ఇంటర్వ్యూలు ఇవ్వకూడదని ఆయన నిర్ణయించుకున్నట్టు సమాచారం. తన తదుపరి చిత్రం 'ప్రళయ్' విడుదల అయ్యే వరకు ఈ మౌనం కొనసాగుతుందని సినీ వర్గాలు చెప్తున్నాయి. ఇటీవల ఒక బాలీవుడ్ మీడియా రణ్‌వీర్‌ని కలిసిన అనంతరం మాట్లాడుతూ..మేము రణ్‌వీర్‌ను వ్యక్తిగతంగా కలిశాము.'డాన్–3' వివాదంపై మాట్లాడనని, కనీసం 18నెలల పాటు ఇంటర్వ్యూలు ఇవ్వనని ఆయన స్పష్టం చేశారని తెలిపింది.

రణ్‌వీర్ సింగ్, ఫర్హాన్ అక్తర్ మధ్య 'డాన్ 3' విషయంలో తలెత్తిన విభేదాలు బాలీవుడ్‌లో పెద్ద వివాదంగా మారాయి. క్రియేటివ్ డిఫరెన్సెస్ కారణంగా రణ్‌వీర్ ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి. షూటింగ్ వరుసగా వాయిదాపడటం, ఫైనల్ స్క్రిప్ట్ లాక్ కాకపోవడంతో ఆయన అసంతృప్తి వ్యక్తం చేసినట్టు కూడా టాక్ వినిపించింది. సాధారణ కాస్టింగ్ మార్పులా కనిపించిన ఈ వ్యవహారం కాస్తా చట్టపరమైన వివాదానికి దారి తీసింది. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ రణ్‌వీర్ నుంచి రూ.45 కోట్ల నష్టపరిహారం డిమాండ్ చేయగా, ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్ ఆయనపై నాన్–కోఆపరేషన్ డైరెక్టివ్ జారీ చేసింది. అయితే ప్రస్తుతం ఆ ఆదేశాలను ఉపసంహరించుకున్నారు.



## 5 నిమిషాల 56 సెకన్లు కొత్త ఫుటేజ్‌తో 'పెద్ది'



మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ 'పెద్ది' ప్రపంచ వ్యాప్తంగా 400 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి విజయవంతంగా రన్ అవుతోంది. రెండు వారాలుగా థియేటర్లలో ప్రభంజనం సృష్టిస్తూ పలు రికార్డులను తిరగరాస్తున్న ఈ చిత్రం ఇప్పుడు మూడో వారంలోకి మరింత బలంగా అడుగుపెట్టేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో కొత్త సన్నివేశాలను జోడిస్తున్నట్టు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో ప్రేక్షకులు అదనంగా 5 నిమిషాల 56 సెకన్ల నిడివి గల కొత్త ఫుటేజ్‌ను థియేటర్లలో చూడబోతున్నారు. కొత్త సన్నివేశాలు రిపీట్ ఆడియన్స్ మరింత అలరించనున్నాయి. అంతే కాకుండా రెగ్యులర్ టికెట్ ధరలతో అందుబాటులోకి రానుంది. టికెట్ ధరల తగ్గింపు ఫ్యామిలీ ఆడియన్స్‌ను మరింతగా ఆకర్షించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.